


# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు


## అభివృద్ధిని అడ్డుకుంటే సహించేది లేదు

- బెదిరింపులకు ఎవరూ భయపడరు
- జగన్‌కు మంత్రి సవిత హెచ్చరిక

9





## రౌడీయిజం చేస్తే
# రాష్ట్ర బహిష్కరణే

- రాజకీయ ముసుగులో నేరాలు చేస్తే సహించేది లేదు
- పోస్టర్లపై జంతు రక్తం చల్లి భయభ్రాంతులకు గురిచేస్తారా?
- రాష్ట్రానికి కొత్త క్రైం సంస్కృతులు తెస్తున్నారా?
- రౌడీ మూకలపై సీఎం చంద్రబాబు ఆగ్రహం
- గంజాయి, ఎర్రచందనం స్మగ్లింగ్ అరికట్టిన పోలీసులకు ప్రశంస
- నేర నియంత్రణలో టెక్నాలజీ వాడాలని సూచన
- ఆధ్యాత్మిక క్షేత్రానికి తరలివచ్చే భక్తులకు భరోసాగా పోలీసులు
- తిరుపతిలో నూతన జిల్లా పోలీసు కార్యాలయాన్ని ప్రారంభించిన సీఎం

3

# భారత్.. సూపర్ పవర్

- వేల ఏళ్ల క్రితమే ప్రపంచానికి నాగరికత నేర్పిన దేశం మనది
- సంస్కృతి-విజ్ఞానాలతో పరిఢవిల్లిన చరిత్ర మన సొంతం
- సున్నాను ఆవిష్కరించాం... భవిష్యత్తులో మరెన్నో ఆవిష్కరిస్తాం
- దేశ సంస్కృతి పరిరక్షణలో ఆర్ఎస్ఎస్ చీఫ్ కృషి శ్లాఘనీయం
- తిరుపతి భారతీయ విజ్ఞాన్ సమ్మేళన్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు

2



## సూపర్ మ్యాన్ కాదు...
# హనుమాన్ గురించి చెప్పండి!

చరిత్ర, పురాణ పురుషుల గొప్పదం అర్థమయ్యేలా సీఎం ప్రసంగం

చప్పట్లతో మార్మోగిన భారతీయ విజ్ఞాన్ సమ్మేళన్ ప్రాంగణం

4

# పీపీపీపై వైసీపీది దుష్ప్రచారం

- *ప్రజల్లో అపోహలు సృష్టించేందుకే అడ్డగోలు మాటలు*
- *మెడికల్ కాలేజీల నిర్మాణం పూర్తవుతుందనే కడుపు మంటతోనే విషం చిమ్ముతున్నారు*
- *మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మండిపాటు*
- *ప్రజా వైద్యసేవలను మరింత బలోపేతం చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం*

7

## వైసీపీ హయాం..
# గ్రామాలకు గ్రహణం

- జగన్ ఐదేళ్ల పాలనలో పంచాయతీలు సర్వనాశనం
- నాడు కేంద్ర నిధులు దారి మళ్లించి, నేడు పిచ్చి ప్రేలాపనలు
- సర్పంచ్‌లను ఉత్సవ విగ్రహాలుగా మార్చిన విషయం గుర్తులేదా
- ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ ధ్వజం

7

# ఆర్టీసీ ఉద్యోగులకు తీపికబురు

- మెడికల్ అన్‌ఫిట్ అయిన వారికి ప్రత్యామ్నాయ ఉద్యోగాలు
- రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలు
- సీఎం చంద్రబాబుకు రవాణామంత్రి మండిపల్లి కృతజ్ఞతలు

8

# వెలిగొండకు తొలి ప్రాధాన్యం

- 2026 నాటికి నీరందించడమే లక్ష్యం
- జలవనరుల శాఖ మంత్రి రామానాయుడు వెల్లడి
- అధికారులు, నిర్మాణసంస్థ ప్రతినిధులతో వీడియో కాన్ఫరెన్స్

9

# తిరుమలపై నిత్యం వైసీపీ కుట్రలు

- పవిత్రతను దెబ్బతీసేలా విష ప్రచారం
- జగన్ హయాంలో తిరుమలలో యథేచ్ఛగా దోపిడీ
- అధికారం కోల్పోయాక బురదజల్లే పన్నాగాలు
- టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేమూరి ఆనంద్ సూర్య ఆగ్రహం

6

# పీపీపీ అంటే ప్రైవేటీకరణ కాదు

- కేంద్ర లేఖలో స్పష్టమైన హామీ
- పీపీపీ విధానం భేష్ అంటూ కేంద్రం లేఖ..
- రాష్ట్ర విధానాన్ని బలపరుస్తూ కేంద్రం నిర్ణయం..
- వయబిలిటీ గ్యాప్ ఫండింగ్ (వీజీఎఫ్) విధానానికి కేంద్రం ఓకే
- రూరల్ ప్రాంతాల్లో వైద్య సేవల విస్తరణకు పీపీపీ కీలకం

4

# భారత్.. సూపర్ పవర్

- వేల ఏళ్ల క్రితమే ప్రపంచానికి నాగరికత నేర్పిన దేశం మనది
- సంస్కృతి-విజ్ఞానాలతో పరిఢవిల్లిన చరిత్ర మన సొంతం
- సున్నాను ఆవిష్కరించాం... భవిష్యత్తులో మరెన్నో ఆవిష్కరిస్తాం
- దేశ సంస్కృతి పరిరక్షణలో ఆర్ఎస్ఎస్ చీఫ్ కృషి శ్లాఘనీయం
- తిరుపతి భారతీయ విజ్ఞాన్ సమ్మేళన్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు









తిరుపతి (చైతన్య రథం): భారతదేశం త్వరలోనే సూపర్ పవర్ కావడం ఖాయమని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉద్ఘాటించారు. శుక్రవారం తిరుపతి నిర్వహించిన భారతీయ విజ్ఞాన్ సమ్మేళన్ ప్రారంభ సదస్సుకు సీఎం చంద్రబాబు హాజరయ్యారు. సభా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన స్టాళ్లను ఆరెస్సెస్ చీఫ్ మోహన్ భగవత్‌తో కలిసి సందర్శించారు. స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందించిన వివిధ యుద్ధ పరికరాల నమూనాలను ఆసక్తిగా తిలకించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి సభను ప్రారంభించారు. సభలో చంద్రబాబు మాట్లాడుతూ... "సంస్కృతి, సంప్రదాయాలను నిలబెడుతూ.. దేశాభివృద్ధికి ఆరెస్సెస్ చీఫ్ మోహన్ భగవత్ చేస్తున్న కృషి శ్లాఘనీయం. మన దేశం, భారతీయత గురించి చర్చించుకోవడానికి భారతీయ విజ్ఞాన్ సమ్మేళన్ మంచి వేదిక. ప్రాచీన కాలంలోనే భారతదేశం విజ్ఞానాన్ని సముపార్జించిన దేశంగా పరిఢవిల్లింది. ఎన్నో వేల సంవత్సరాల క్రితమే అర్బన్ ప్లానింగ్ అంటే ఏమిటో హరప్పా నాగరికత ద్వారా చాటి చెప్పాం. 2900 ఏళ్ల క్రితమే యోగాభ్యాసం చేశాం. ఇప్పుడు 150 దేశాలు యోగాను పాటిస్తున్నాయి. యోగా పాటిస్తే మానసిక ప్రశాంతత లభిస్తుంది. ప్రధాని మోదీ నేతృత్వంలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని రికార్డుస్థాయిలో నిర్వహించాం. 2600 ఏళ్ల క్రితమే భారత దేశం ఆయుర్వేదం ద్వారా వైద్యసేవలు అందించింది. పూర్వకాలంలోనే ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన తక్షశిల విశ్వ విద్యాలయం నిర్మించుకున్న దేశం మనది. 1600 ఏళ్ల క్రితమే నలంద యూనివర్శిటీ ద్వారా ఆధునిక విద్యను అందించిన ఘనత మనది. జీరోను భారతీయులే కనుగొన్నారు. మెదడుకు పదునుపెట్టే చదరంగ క్రీడను కనిపెట్టిన ఘనతా మన భారతీయులదే. వివిధ కీలక రంగాల్లో నైపుణ్యం సాధించిన నిపుణులు మన భారతదేశం సొంతం. ఆస్ట్రానమీలో ఆర్యభట్ట, గణితంలో భాస్కరాచార్య, వైద్యంలో చరక, ధన్వంతరి, ఆర్థిక శాస్త్రంలో కౌటిల్యుడువంటి గొప్ప వారున్నారు. వీళ్లందరూ మనకు స్ఫూర్తిని కలిగించేలా చరిత్ర సృష్టించారు" అని ముఖ్యమంత్రి చంద్రబాబు ఉద్ఘాటించారు.



## 2 వేల ఏళ్ల క్రితమే అగ్రదేశంగా భారత్


"మన భారతీయ విజ్ఞానాన్ని ప్రపంచానికి చాటి చెప్పేందుకు... మరింత విస్తృత పరిచేందుకు భారతీయ విజ్ఞాన్ సమ్మేళన్ అద్భుతంగా కృషి చేస్తోంది. దక్షిణ భారత దేశంలో ఏడవ భారతీయ విజ్ఞాన్ సమ్మేళనాన్ని తిరుపతిలో నిర్వహించడం ఆనందంగా ఉంది. పవిత్ర ప్రాంతమైన తిరుపతిలో కార్యక్రమాన్ని చేపట్టారు... వేంకటేశ్వర స్వామి ఆశీస్సులుంటాయి. అమెరికా, ఇటలీ, ఫ్రాన్స్, ఇంగ్లండ్, స్పెయిన్, జర్మనీ, రష్యా, జపాన్‌వంటి దేశాల్లో 2 వేలఏళ్ల క్రితం భారత దేశానికంటే ఎంతో వెనుకబడి ఉన్నాయి. 2 వేల ఏళ్ల క్రితం ప్రపంచంలోనే భారతదేశం 40 శాతం జీడీపీని కలిగి ఉండేది. నాలెడ్జ్ ఎకానమీలో భారత్ ఎప్పుడూ సూపర్ పవర్‌గానే ఉండేది. కానీ విదేశీ పాలన, స్వాతంత్రం వచ్చాక మనం చేసుకున్న కొన్ని పాలసీలవల్ల దేశం ఇబ్బందిపడింది. 1991లో ఆర్థిక సంస్కరణలు వచ్చాయి. ఐటీ రెవల్యూషన్ అందిపుచుకున్నాం. వివిధ దేశాల్లోని ప్రముఖ సంస్థలకు భారతీయులే ప్రాతినిధ్యం వహిస్తున్నారు. 2047నాటికి భారత దేశం ప్రపంచంలో నెంబర్-1 స్థానంలో నిలుస్తుంది. ప్రతి జంట ముగ్గురు పిల్లలు కనాలని మోహన్ భగవత్ చెబుతున్నారు. నేనూ అదే చెబుతున్నా. ఇప్పుడు మన జనాభానే ఆస్తిగా మారారు. కొన్ని దేశాలు వయోభారం సమస్యతో ఇబ్బంది పడుతున్నాయి. మనకు ఆ ఇబ్బంది లేదు. తిరుగులేని యువశక్తితో కూడిన దేశం మనది. ఈ సంపదే మన దేశాన్ని అగ్రభాగంలో నిలుపుతుంది. భారతదేశం నెంబర్-1 స్థానంలోకి వెళ్లనున్న సందర్భంలోనే పేద-ధనిక మధ్య అంతరాలు తగ్గే వ్యవస్థను రూపొందించుకోవాల్సిన అవసరం ఉంది. గంగా-కావేరీ నదుల అనుసంధానం జరగాలి. అప్పుడు నీటి భద్రత కలుగుతుంది. సైన్స్, టెక్నాలజీ రంగాల్లో భారత దేశం ఛాంపియన్. దేశాభివృద్ధికి వాజ్‌పేయి పునాదులు వేశారు. ఇప్పుడు ప్రధాని నరేంద్రమోదీ అద్భుతంగా అభివృద్ధి చేస్తున్నారు. వినూత్న ఆలోచనలు చేయాలి. కొత్త ఆవిష్కరణలు చేపట్టాలి. భారతదేశం భవిష్యత్తులో సూపర్ పవర్‌గా మారబోతోంది. ఇదే సమయంలో దేశాన్ని ప్రపంచ దేశాల ముందు ప్రత్యేకంగా నిలబట్టేది మన విలువలు, సంప్రదాయాలే. ఆ దిశగా మోహన్ భగవత్ కృషి చేస్తున్నారు. విలువలు, నైతికతవంటి అంశాలను పెంపొందించేందుకు మోహన్ భగవత్ గ్రౌండ్ ప్రిపేర్ చేస్తున్నారు. భారతదేశంలో అద్భుతమైన కుటుంబ వ్యవస్థ ఉంది. అందరికీ భద్రత కల్పించేలా మన కుటుంబ వ్యవస్థ ఉంటుంది. మన పురాణాల గురించి పిల్లలకు సోదాహరణంగా వివరించాలి. మన పురాణ పురుషుల గొప్పదనాన్ని యువతకు తెలియచెప్పాలి" అని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు.





## ఏపీ అభివృద్ధి చెందేలా ప్రణాళికలు

"ఏపీలో టెక్నాలజీ సహా వివిధ రంగాల్లో అభివృద్ధి ప్రణాళికలు చేపడుతున్నాం. క్వాంటం, ఏఐ వంటి వాటితో పాటు గ్రీన్ ఎనర్జీ రంగంలో ఏపీని అభివృద్ధి చేస్తున్నాం. త్వరలోనే ఏపీ నుంచి క్వాంటం కంప్యూటర్ ఆపరేట్ చేయబోతున్నాం. టెలికాం సంస్కరణలతో కనెక్టివిటీ పెరిగింది. స్పేస్ సిటీ, డ్రోన్ సిటీ, ఎయిరో స్పేస్ సిటీ, ఎలక్ట్రానిక్ సిటీ, మెడ్ టెక్ పార్క్ వంటి వాటిని ఏర్పాటు చేస్తున్నాం. గూగుల్ పెద్దఎత్తున పెట్టుబడులు విశాఖలో పెట్టబోతోంది. అలాగే ఇంకా చాలా కంపెనీలు ఏపీకి రాబోతున్నాయి. ప్రాంతాలవారీగా ఏయే రంగాల్లో అభివృద్ధి చేయవచ్చో ప్రణాళికలు వేసుకుని రూపొందించాం" అని సీఎం వెల్లడించారు. ఈ సందర్భంగా ఇండియాస్ నాలెడ్జ్ సిస్టమ్స్ పుస్తకాన్ని సీఎం ఆవిష్కరించారు. కార్యక్రమంలో కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్, రాష్ట్ర రెవిన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్, ప్రొఫెసర్ భారత్, డాక్టర్ సతీష్‌రెడ్డి, సంస్కృత విద్యాపీఠం కులపతి జీవీఎస్‌ఆర్కే శాస్త్ర తదితరులు పాల్గొన్నారు.








# రౌడీయిజం చేస్తే రాష్ట్ర బహిష్కరణే

- రాజకీయ ముసుగులో నేరాలు చేస్తే సహించేది లేదు
- పోస్టర్లపై జంతు రక్తం చల్లి భయభ్రాంతులకు గురిచేస్తారా?
- రాష్ట్రానికి కొత్త క్రైం సంస్కృతులు తెస్తున్నారా?
- రౌడీ మూకలపై సీఎం చంద్రబాబు ఆగ్రహం
- గంజాయి, ఎర్రచందనం స్మగ్లింగ్ అరికట్టిన పోలీసులకు ప్రశంస
- నేర నియంత్రణలో టెక్నాలజీ వాడాలని సూచన
- ఆధ్యాత్మిక క్షేత్రానికి తరలివచ్చే భక్తులకు భరోసాగా పోలీసులు
- తిరుపతిలో నూతన జిల్లా పోలీసు కార్యాలయాన్ని ప్రారంభించిన సీఎం



తిరుపతి (చైతన్య రథం): ప్రపంచ ప్రఖ్యాత పుణ్యక్షేత్రం, కలియుగ వైకుంఠమైన తిరుమల పవిత్రతను కాపాడుతూ, భక్తులకు పూర్తి రక్షణ కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. దేశ విదేశాల నుంచి వచ్చే భక్తులకు భద్రతా భావం కల్పించే బాధ్యత పోలీసులదేనని సీఎం అన్నారు. తిరుపతిలో అత్యాధునిక సౌకర్యాలతో నిర్మించిన నూతన జిల్లా పోలీసు కార్యాలయాన్ని హోంమంత్రి అనితతో కలిసి ముఖ్యమంత్రి ప్రారంభించారు. అనంతరం అక్కడే ఉన్న విజిటర్స్ పుస్తకంలో సీఎం తన అభిప్రాయాలను, సూచనలను రాశారు. అంతకుముందు సీఎం పోలీసు దళం నుంచి గౌరవ వందనం స్వీకరించారు. టెక్నాలజీని వాడుకుని నేర నియంత్రణ చేయాలని, డ్రోన్ల ద్వారా పెట్రోలింగ్ నిర్వహించి విజువల్ ఆధారాలను సేకరించాలని సూచించారు. నేరస్తుల కంటే పోలీసులు ఎక్కువ ఆలోచించగలగాలని.. వారెన్ని డ్రామాలు ఆడినా టెక్నాలజీ సాయంతో పట్టుకోవాలని స్పష్టం చేశారు. నేరస్తుల కంటే పోలీసులు తెలివిగా వ్యవహరించాలని సీఎం అన్నారు. ఈ విషయంలో విజిబుల్ పోలీసింగ్ ఇన్విజిబుల్ పోలీస్ అనే విధానాన్ని అనుసరించాలని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. కలియుగ వైకుంఠమైన శ్రీవేంకటేశ్వరస్వామి నెలకున్న ఈ ప్రాంత పవిత్రతను కాపాడేలా పోలీసులు చర్యలు చేపట్టాలని సీఎం ఆదేశించారు. వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని పోలీసు వ్యవస్థ అత్యంత అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. భక్తులకు ఎక్కడా చిన్న అసౌకర్యం కలగకుండా, ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా జాగ్రత్త వహించాలని సూచించారు.

## రౌడీయిజంపై ఉక్కుపాదం

రాష్ట్రంలో శాంతిభద్రతల విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. రాజకీయం ముసుగులో ఉండి రౌడీయిజం చేస్తామంటే కుదరదని... సెటిల్‌మెంట్లు, బెదిరింపులకు పాల్పడితే కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. రౌడీయిజం చేసే వారిని రాష్ట్ర బహిష్కరణ చేస్తామని హెచ్చరించారు. అక్రమాలకు పాల్పడితే సొంత పార్టీ వారైనా సరే జైలుకు పంపిన చరిత్ర తమదని సీఎం వ్యాఖ్యానించారు. గత ప్రభుత్వం హయాంలో శాంతిభద్రతలు పూర్తిగా భ్రష్టు పట్టాయని, తిరుమల పవిత్రతను దెబ్బతీశారని విమర్శించారు. రోడ్లు బ్లాక్ చేయటం, రప్పా రప్పా లాడించటం ఏమిటో ఎవరికీ అర్థం కావటం లేదన్నారు. బంగారు పాళ్యంలో మామిడి కాయలు తొక్కించారని.. గుంటూరులో ఓ వ్యక్తిని కాన్వాయ్ కింద తొక్కించి పొదల్లో పారేసి పోయారని అన్నారు. ఆ తర్వాత అంబులెన్సులో తీసుకెళ్లి చంపేశారని వారి బంధువులతో చెప్పించారని సీఎం వ్యాఖ్యానించారు. ఈ తరహా ఘటనల్లో సీసీ కెమెరాలు, డ్రోన్ల ద్వారా ఆధారాలు పెట్టుకోవాలన్నారు.

రోడ్లు బ్లాక్ చేయడం, కత్తులతో జంతు బలులు ఇచ్చి పోస్టర్లపై రక్తం చల్లి సమాజాన్ని భయభ్రాంతులకు గురిచేసే సంస్కృతిని ఉపేక్షించబోమని హెచ్చరించారు. సోషల్ మీడియాలో వ్యక్తిత్వ హననానికి పాల్పడుతూ, అసభ్య పోస్టులు పెట్టే వారిపై ప్రభుత్వం నిఘా ఉంచిందని సీఎం తెలిపారు.

ఎన్డీఏ భాగస్వామ్య పక్షాల్లో ఎవరూ ఇలాంటి చర్యలకు పాల్పడటం లేదని, కేవలం రాజకీయ లబ్ధి కోసం ప్రభుత్వంపై కొందరు బురద చల్లే ప్రయత్నం చేస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. తిరుపతిలో గంజాయి, డ్రగ్స్ నియంత్రణకు కృషి చేస్తున్న పోలీసులను సీఎం అభినందించారు. ఎర్ర చందనం స్మగ్లింగ్ అరికట్టడంలోనూ, పీడీ యాక్టుల అమలులోనూ పోలీసులు చూపుతున్న చొరవను ఆయన కొనియాడారు. కార్యక్రమానికి జిల్లా ఇంఛార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్, డీజీపీ హరీష్ కుమార్ గుప్త సహా ఇతర సీనియర్ అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరయ్యారు.







చైతన్యరథం

# సూపర్ మ్యాన్ కాదు...
# హనుమాన్ గురించి చెప్పండి!





- **చరిత్ర, పురాణ పురుషుల గొప్పదం అర్థమయ్యేలా సీఎం ప్రసంగం**
- **చప్పట్లతో మార్మోగిన భారతీయ విజ్ఞాన్ సమ్మేళన్ ప్రాంగణం**

తిరుపతి (చైతన్య రథం): భారతీయ విజ్ఞాన్ సమ్మేళన్ సదస్సులో సీఎం చంద్రబాబు ప్రసంగం అందర్నీ ఆకట్టుకుంది. పురాణాలు.. పురాణ పురుషుల గొప్పదనం గురించి చక్కగా వివరించారు. భారతదేశం గొప్పదనాన్ని నేటి తరానికి అర్థమయ్యేలా చెప్పిన చంద్రబాబు ప్రసంగానికి సభికుల నుంచి చక్కటి స్పందన వచ్చింది. భారతీయ విజ్ఞానాన్ని ప్రపంచానికి చాటి చెప్పేలా... మన దేశ సంస్కృతి, సంప్రదాయాలను మరింతగా పరిఢవిల్లింప చేసేలా కృషి చేస్తున్న భారతీయ విజ్ఞాన్ సమ్మేళన్ 7వ సదస్సు తిరుపతిలో ప్రారంభమైంది. ఇలాంటి సదస్సులో సీఎం చంద్రబాబు చేసిన ప్రసంగం అందరిలోనూ ఆలోచనను రేకెత్తించింది.

### సంస్కృతిని చాటిచెప్పేవి పురాణాలే

భారతీయ విజ్ఞాన్ సమ్మేళన్ సదస్సు ప్రారంభం సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ... "స్పైడర్ మ్యాన్, బ్యాట్ మ్యాన్ వంటివి కాకుండా... మన పురాణాల గురించి పిల్లలకు చెప్పాలి. హాలీవుడ్ సూపర్ హీరోలకంటే మన పురాణ పురుషులు గొప్ప వారు. వారి చరిత్రను వివరించాలి. సూపర్‌మ్యాన్ కంటే మన హనుమంతుడు బలవంతుడు... ఆ విషయాన్ని యువతకు, చిన్నారులకు చెప్పాలి. బ్యాట్ మ్యాన్, ఐరన్‌మ్యాన్ కంటే మన అర్జునుడు గొప్ప యోధుడు.మన కృష్ణుని మహిమలు, శివుడి మహత్యం గురించి యువతకు బోధించాలి. రాముడిని మించిన పురుషోత్తముడు ప్రపంచంలో ఎవ్వరూలేరు. రామ రాజ్యం గురించి వివరించాలి. అవతార్ సినిమాకంటే మన భారత, రామాయణాలు గొప్పవి. భగవంతుని అవతారాల గురించి పిల్లలకు వివరించి చెప్పాల్సిన బాధ్యత మనపై ఉంది. బకాసురుడు, కంసమామ లాంటి రాక్షసుల గురించీ చెప్పాలి. ఎవరు మంచి వాళ్లో... ఎవరు చెడ్డవాళ్లో చెప్పగలిగితే మంచికి, చెడుకి వ్యత్యాసాలు పిల్లలకు తెలుస్తాయి. ప్రజలు పురాణాల గురించి మరిచిపోయే సమయంలో ఎన్టీఆర్ ఎన్నో పురాణ గాథలతో కూడిన సినిమాలు చేశారు. విలువలను చెబుతూ సినిమాల ద్వారా చైతన్యం తెచ్చిన మహా నాయకుడు ఎన్టీఆర్. పురాణాలకు, మన సంస్కృతికి అంతటి గొప్పదనం ఉంది.వీటిని పిల్లలకు వివరించి చెప్పినప్పుడే యువత, చిన్నారుల్లో మనోవికాసం కలుగుతుంది. మన దేశ ఔన్నత్యం గురించి తెలుస్తుంది. ఆ దిశగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలి" అని సీఎం చంద్రబాబు భావోద్వేగ ప్రసంగం చేయడం.. సభికులను






***తిరుపతిలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి స్వాగతం పలుకుతున్న ఎమ్మెల్యేలు, కూటమి నేతలు, జిల్లా అధికారులు.***

# పీపీపీ అంటే ప్రైవేటీకరణ కాదు

- **కేంద్ర లేఖలో స్పష్టమైన హామీ**
- **పీపీపీ విధానం భేష్ అంటూ కేంద్రం లేఖ..**
- **రాష్ట్ర విధానాన్ని బలపరుస్తూ కేంద్రం నిర్ణయం..**
- **వయబిలిటీ గ్యాప్ ఫండింగ్ (వీజీఎఫ్) విధానానికి కేంద్రం ఓకే**
- **రూరల్ ప్రాంతాల్లో వైద్య సేవల విస్తరణకు పీపీపీ కీలకం**

ఆంధ్రప్రదేశ్‌లో ఆరోగ్య రంగం ఎప్పుడూ ప్రజల జీవితాలతో నేరుగా ముడిపడి ఉంటుంది. గత కొనేళ్లుగా వైద్య విద్య, ప్రజారోగ్య మౌలిక సదుపాయాల్లో ఎదురైన సవాళ్లు ఇప్పుడు కొత్త దిశను సంతరించుకుంటున్నాయి. తాజాగా కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డా రాష్ట్ర వైద్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్‌కు రాసిన లేఖ ద్వారా పీపీపీ (పబ్లిక్-ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్) మోడల్‌లో ఆరోగ్య ప్రాజెక్టులకు భారీ సహకారం అందించేందుకు కేంద్రం సిద్ధమైంది. ఇది కేవలం ఆర్థిక సహాయం మాత్రమే కాదు, రాష్ట్ర ఆరోగ్య వ్యవస్థను బలోపేతం చేసే దీర్ఘకాలిక వ్యూహాత్మక నిర్ణయం.

### కూటమి ప్రభుత్వం - కేంద్ర సమన్వయంలో విజయం

కేంద్రం లేఖలో ప్రధానంగా – మూలధన వ్యయంలో 30నుంచి 40శాతం (పైలట్ ప్రాజెక్టులకు 80 వరకు), నిర్వహణ ఖర్చుల్లో మొదటి ఐదేళ్లకు 50 వరకు (సాధారణంగా 25చొప్పున) గ్రాంట్‌గా అందిస్తారు. వయబిలిటీ గ్యాప్ ఫండింగ్ (వీజీఎఫ్) పథకం కింద దేశవ్యాప్తంగా రూ.2 వేల కోట్ల విలువైన ఆరోగ్య ప్రాజెక్టులకు ఆమోదం లభించడం ఈ విధానం బలాన్ని చాటుతోంది. ఇది రాష్ట్రానికి ఆర్థిక స్థిరత్వాన్ని, ప్రాజెక్టులకు వేగాన్ని కల్పిస్తుంది. ప్రస్తుతం రాష్ట్రంలో 10కొత్త మెడికల్ కాలేజీలను పీపీపీ మోడల్‌లో అభివృద్ధి చేసేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. ఇది కేవలం భవనాల నిర్మాణం మాత్రమే కాదు -వైద్య విద్య విస్తరణ, స్థానికంగా వైద్య నిపుణుల తయారీ, గ్రామీణ, వెనుకబడిన ప్రాంతాల్లో అనుబంధ ఆసుపత్రుల ద్వారా నాణ్యమైన చికిత్స అందుబాటులోకి తెచ్చే సమగ్ర ప్రయత్నం. కేంద్రం ప్రత్యేక పీపీపీ సెల్ ఏర్పాటు చేసి, రాష్ట్రాలు కూడా అలాంటి సెల్‌లు ఏర్పాటు చేసుకోవాలని సూచించడంవల్ల ప్రాజెక్టుల రూపకల్పన, అమలు, పర్యవేక్షణలో పారదర్శకత మొదలైనవి వేగవంతమవుతాయి.

### పీపీపీ విమర్శలకు సమాధానం - సహకారమే లక్ష్యం

పీపీపీ అంటే ప్రైవేటీకరణ అని వైసీపీ చేస్తోన్న విమర్శలకు కేంద్ర ప్రభుత్వం లేఖ ద్వారా చెక్ పెట్టింది. పీపీపీ అంటే ప్రభుత్వ పర్యవేక్షణలో ప్రయివేట్‌రంగ సామర్థ్యాన్ని వినియోగించుకోవడమేనని క్లారిటీ ఇచ్చింది. పీపీపీ విధానంలో ప్రభుత్వ కోటాలో సీట్లు, రిజర్వేషన్లు, ఫీజు నియంత్రణ, 70పడకలు ప్రభుత్వ ఆరోగ్య పథకాలకు కేటాయింపువంటి హామీలున్నాయి. ఉత్తరప్రదేశ్, ఒడిశా, ఝార్ఖండ్‌వంటి రాష్ట్రాల్లో ఇదే మోడల్ విజయవంతంగా అమలవుతోంది. సేవల నాణ్యత పెరగడం, ఆధునిక సాంకేతికత అందుబాటు, ప్రభుత్వ ఆసుపత్రులపై ఒత్తిడి తగ్గడం వంటి ప్రయోజనాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. కేంద్ర నిర్ణయం రాజకీయ ఘర్షణలకు అతీతంగా, ప్రజల ఆరోగ్యానికి సంబంధించినది. కేంద్ర-రాష్ట్ర సహకారంతో సాధ్యమయ్యే అభివృద్ధి మార్గాన్ని కూటమి ప్రభుత్వం విజయవంతంగా చూపిస్తోంది.

### పీపీపీపై వైసీపీ ద్వంద్వ వైఖరి...

పీపీపీ విధానంపై వైసీపీ చేస్తున్న ఆరోపణలు పూర్తిగా ద్వంద్వ వైఖరిని తేటతెల్లం చేస్తున్నాయి. పీపీపీ విధానంలో మెడికల్ కాలేజీల నిర్మాణానికి జాతీయస్థాయిలో స్పష్టమైన విధానం ఉందని కేంద్రం ప్రకటించింది. ఇదే విధానానికి ఒకప్పుడు వైసీపీ ఎంపీ గురుమూర్తి సైతం సంతకం చేశారు. అప్పట్లో సరైనదనిపించిన విధానం, ఇప్పుడు అభివృద్ధి జరిగే దశకు రాగానే తప్పనిపిస్తుందా? అంతేకాక జగన్‌రెడ్డి ప్రెస్‌మీట్ పెట్టి మరీ బహిరంగంగా "మెడికల్ కాలేజీలకు పీపీపీ విధానంలో పెట్టుబడి పెడితే వారిని చంపేస్తాం" అంటూ బెదిరించడం ఏ రాజకీయ నైతికతకు నిదర్శనం? ఒకవైపు పేదలకు కార్పొరేట్ స్థాయిలో వైద్యం అందించాలనే ఉద్దేశంతో కూటమి కృషి చేస్తుంటే.. జగన్ ఎందుకు అడ్డుపడుతున్నాడు? తన దృష్టిలో పరిపాలన అంటే పేదల అభివృద్ధిని అడ్డుకోవడమా? పెట్టుబడిదారులను భయపెట్టడమా? అధికారులను బెదిరించడమా? ఈ ప్రశ్నలకు జగన్‌రెడ్డి సమాధానం చెప్పాల్సిన అవసరముంది. పీపీపీపై కాదు, ముందుగా తన పార్టీశ్రేణుల హింసాత్మక బెదిరింపులపై ఆయన స్పష్టమైన వైఖరి ప్రకటించాల్సిన సమయం ఆసన్నమైంది. అభివృద్ధి కావాలా? విధ్వంసమా? అన్నది ఇప్పుడు ప్రజలే తేల్చే స్థితికి వైసీపీ రాజకీయాలు దిగజారాయి. ఏదైమైనప్పటికీ కేంద్రంనుంచి వచ్చిన ఈ లేఖ కేవలం పరిపాలనా నిర్ణయానికే పరిమితం కాకుండా, దేశవ్యాప్తంగా పీపీపీ విధానంపై నమ్మకాన్ని మరింత పెంచింది. ఇది ఏపీ ప్రజలకు, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లోని పేదలకు శుభపరిణామం!

**- శాంతి జలసూత్రం,**
**అనలిస్ట్, టీడీపీ నాలెడ్జ్ సెంటర్**

### నమ్మినవారి కోసం నిలబడాలన్న లోకేషన్న మాటలే స్ఫూర్తినిచ్చాయి...!

### చంద్రబాబు సారధ్యంలో విధ్వంసం నుంచి వికాసానికి...!

# అభివృద్ధివైపు వేగంగా అడుగులు!



బండారు శ్రావణిశ్రీ
శింగనమల ఎమ్మెల్యే



(చైతన్యరథం ప్రతినిధి - అమరావతి)

ఎన్ని కష్టాలెదురైనా మనల్ని నమ్ముకున్న ప్రజలు, కార్యకర్తల కోసం వారి వెన్నంటి నిలవాలన్న యువనేత లోకేషన్న మాటలు నాకు స్ఫూర్తినిచ్చాయి. ఆయన అండదండలే నన్ను రాజకీయాల్లో ముందుండి నడిపిస్తున్నాయని అంటున్నారు శింగనమల యువ శాసన సభ్యురాలు బండారు శ్రావణిశ్రీ. 2014లో అనివార్య పరిస్థితుల్లో కొత్తగా ఏర్పడిన విభజిత ఆంధ్రప్రదేశ్‌ను ప్రపంచపటంలో నిలబెట్టేందుకు చంద్రబాబు గారు పడుతున్న శ్రమ నన్ను రాజకీయాలవైపు ఆకర్షించింది. 2019లో శింగనమల నుంచి నాకు తొలిసారి పోటీచేసే అవకాశం ఇచ్చారు. వివిధ కారణాల వల్ల ఆ ఎన్నికల్లో నేను ఓటమి పాలయ్యాను. ఆ ఓటమి నన్ను మరింత బలంగా తయారుచేసింది. అయిదేళ్లపాటు కార్యకర్తలకు అండగా ఉంటూ వైసీపీ నేతల అరాచకాలను నిలదీశా. ఎన్నిసార్లు బెదిరింపులు, దాడులకు పాల్పడినా వెనక్కి తగ్గకుండా ప్రజల పక్షాన నిలబడి పోరాడాం. దాంతో 2024లో పార్టీ నాపై నమ్మకం ఉంచి శింగనమల నుంచి మరోసారి అవకాశమిచ్చింది. కార్యకర్తల కష్టం, ప్రజల ఆశీస్సులతో 8వేల పైచిలుకు మెజారిటీతో గెలుపొందా. ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే నియోజకవర్గ సమస్యలపై పూర్తిస్థాయిలో దృష్టి పెట్టాను. దశాబ్దాలుగా పరిష్కారం కాని సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తూ వస్తున్నాను. నాకు దక్కిన ఈ అవకాశాన్ని అధికారంగా గాక బాధ్యతగా భావించి ప్రజలకు సేవలందిస్తున్నానని అంటున్న శింగనమల ఎమ్మెల్యే బంగారు శ్రావణి శ్రీ అంతరంగం ఆమె మాటల్లోనే...!

### వారసత్వంగా సామాజిక సేవా కార్యక్రమాలు

నేను అనంతపురం జిల్లా శింగనమల సమీపంలోనే పుట్టి పెరిగాను. నా మూలాలు, నా ఆలోచనలు అన్నీ ఈ నేలతోనే ముడిపడి ఉన్నాయి. సికింద్రాబాద్‌లోని సెయింట్ ఆన్స్ పాఠశాలలో 10వతరగతి పూర్తి చేశాను. అనంతరం శ్రీ చైతన్య కళాశాలలో ఇంటర్ చదివాను. సెయింట్ ఫ్రాన్సిస్ కళాశాలలో జర్నలిజం, మాస్ కమ్యూనికేషన్స్‌లో డిగ్రీ, పీజీ చేశాను. విద్యార్థి దశ నుంచే సామాజికసేవపై ఆసక్తి కలిగిన నేను చదువు పూర్తయ్యాక హైదరాబాద్, బెంగళూరులో పలు ఎన్జీఓలతో కలిసి పని చేశాను. పిజికల్లీ చాలెంజ్డ్ చిల్డ్రెన్, చైల్డ్ సైకాలజీ అంశాలపై థీసిస్ చేయడం వల్ల ప్రజాసమస్యలను లోతుగా అధ్యయనం చేసే అవకాశం లభించింది. మా తాత నారాయణస్వామిగారు హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో పనిచేస్తూ తన సంపాదనలో కొంతభాగం నియోజకవర్గంలో సేవా కార్యక్రమాలకు వెచ్చించేవారు. స్వర్గీయ పరిటాల రవి గారి సహకారంతో ఆయన ఎస్సీల అభ్యున్నతికి కృషి చేశారు. తెలుగుదేశం ప్రారంభం నుంచి పార్టీలో ఉంటూ సేవలందించారు. 2006లో తాతగారు మరణించిన తర్వాత ఆయన ఆశయాలను బతికించేందుకు నారాయణస్వామి ఛారిటబుల్ ట్రస్ట్‌ను ఏర్పాటు నా తల్లిదండ్రులు సేవా కార్యక్రమాలను కొనసాగించారు. మా నియోజకవర్గంలో దశాబ్దాలుగా నీటిసమస్య ఉంది. ముఖ్యంగా తాగునీరు, సాగునీటి కొరత ప్రజలను తీవ్రంగా ఇబ్బంది పెట్టేది. ట్రస్ట్ ద్వారా నీటి సమస్య ఉన్న ప్రాంతాల్లో బోర్లు వేయించడం, వాటర్ ట్యాంకులు, వాటర్ ప్లాంట్లు ఏర్పాటు చేసి ప్రజలకు నీరు అందించాం.



### రాజకీయాల్లో ఎన్నో సవాళ్లు ఎదుర్కొన్నా!

రాయలసీమ అంటే ఒకప్పుడు ఫ్యాక్షనిజం, భయం, పేదరికం. అలాంటి పరిస్థితుల్లో మహిళలు రాజకీయాల్లోకి రావడం చాలా కష్టం. అందునా అనంతపురం జిల్లాలో అత్యంత వెనుకబడిన మా ప్రాంతంలో మహిళలు రాజకీయాల్లోకి రావడం అంత ఈజీకాదు. అలాంటి గడ్డు పరిస్థితులను అధిగమించి బయటకు రావడానికి ఎన్నో సవాళ్లను ఎదుర్కొన్నాను. ఒక మహిళ కింద మేం పని చేయాలా? అనే పరిస్థితి నుంచి శ్రావణి మా అమ్మాయి అనుకునేలా కార్యకర్తలు, ప్రజల మనసులను గెలుచుకున్నాను. నన్ను అర్థం చేసుకొని పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు నా వెంట నిలబడ్డారు. నారా లోకేష్‌గారు నాలోన ధైర్యాన్ని నింపారు. రాజకీయాల్లో చంద్రబాబు-లోకేష్ గార్ల పోరాటమే నాకు ప్రేరణ. మా నాన్నగారు ఐటి ఉద్యోగం చేస్తూ 2013 స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గెలుపుకు కృషి చేశారు. ఆయన పనితీరును గుర్తించిన చంద్రబాబు నాయుడుగారు 2014లో ఎమ్మెల్యే టికెట్ ఆఫర్ చేశారు. అయితే కొన్ని సాంకేతిక కారణాల వల్ల పోటీచేయలేదు. కానీ పార్టీ నిర్ణయానికి కట్టుబడి యామినిబాల విజయానికి చురుగ్గా పనిచేశారు. మా తల్లి లీలావతి సేవా కార్యక్రమాలు కొనసాగిస్తూ... రాజకీయాల్లోకి వస్తే మరెందరికో సేవ చేయవచ్చని సలహా ఇచ్చారు. దాంతో 2017లో శింగనమలకి వచ్చి పార్టీ సామాన్య కార్యకర్తగా పనిచేయడం మొదలుపెట్టి, ఈరోజు ఎమ్మెల్యేస్థాయికి చేరుకున్నాను.

## లీడర్ వాయిస్

### లోకేషన్న ప్రజలకు ధైర్యాన్నిచ్చారు...!

జగన్మోహన్‌రెడ్డి అరాచకపాలన రాష్ట్రప్రజలను భయభ్రాంతులకు గురిచేసింది. రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీ వర్గాల ధన, మాన, ప్రాణాలకు రక్షణ లేకుండా పోయింది. మిగిలిన ప్రాంతాలతో పోలిస్తే రాయలసీమలో మరింత తీవ్రంగా అణచివేత చర్యలు సాగాయి. ప్రభుత్వ అరాచకాలను ప్రశ్నించిన వారిపై తప్పుడు కేసులు, నిర్బంధాలతో ఉక్కుపాదం మోపారు. అలాంటి భయానక పరిస్థితుల్లో లోకేషన్న యువగళం పాదయాత్ర ప్రజలకు ధైర్యాన్నిచ్చింది. ప్రజలు లక్షలాదిగా పాదయాత్రకు సంఘీభావంగా తరలివచ్చి తమ సమస్యలు చెప్పుకున్నారు. రాయలసీమలో గతంలో ఎవరూ చేయనివిధంగా 124రోజులపాటు 44 నియోజకవర్గాలమీదుగా 1587 కి.మీ.ల మేర సుదీర్ఘంగా పాదయాత్ర ద్వారా లోకేషన్న క్షేత్రస్థాయిలో ప్రజల కష్టాలను నేరుగా తెలుసుకున్నారు. కడప వేదికగా మిషన్ రాయలసీమ పేరుతో ఇచ్చిన ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు ప్రణాళికాబద్ధంగా కృషిచేస్తున్నారు.

### చంద్రబాబు అనుభవంతో వేగంగా అభివృద్ధి

గత పాలకుల విధ్వంసం నుంచి చంద్రబాబుగారి సారధ్యంలో వికాసం వైపు అడుగులు పడుతున్నాయి. కూటమి ప్రభుత్వం వచ్చాక ప్రజలు పూర్తి సంతృప్తిగా ఉన్నారు. వైసిపి అరాచక పాలనలో చీకటి రోజులను పోల్చుకుంటూ ఎంతో స్వేచ్ఛగా, ఆనందంగా జీవనం సాగిస్తున్నారు. సూపర్-6 పథకాల అమలుతో ప్రజలజీవన ప్రమాణాలు పెరిగాయి. చంద్రబాబు గారు తనకున్న అపార పాలనానుభవంతో లోటు బడ్జెట్ ఉన్నప్పటికీ అభివృద్ధి, సంక్షేమాలను జోడెడ్ల బండిలా ముందుకు నడిపిస్తున్నారు. లోకేషన్న యువగళం పాదయాత్రలో ఇచ్చిన హామీమేరకు యువతకు ఉపాధిఅవకాశాలపై దృష్టిసారించారు. ఎల్ జి ఎలక్ట్రానిక్స్, రెన్యూ ఎనర్జీ ఎన్నోకంపెనీలను సీమకు రప్పించారు. కియా లాంటి దిగ్గజ కంపెనీలు సీమకు రాబోతున్నాయి. జాబ్ మేళాలు నిర్వహణ ద్వారా యువతకు ఉద్యోగాలు కల్పిస్తున్నాం. నియోజక వర్గానికో ఎంఎస్ఎంఈ పార్కును ఏర్పాటుకు ఇప్పటికే చర్యలు మొదలయ్యాయి. రెన్యూవబుల్ రంగంలో అనంతపురం దూసుకు పోతుంది. గత ప్రభుత్వం పేద ప్రజలకు పింఛన్ కూడా ఇవ్వకపోగా ఉన్న పింఛన్‌లను తొలగించింది. నేడు పారదర్శకంగా అర్హులైన ప్రతి అవ్వా, తాతకు రూ.4 వేల పింఛన్‌ను అందిస్తున్నాం. చంద్రబాబు, పవన్ కళ్యాణ్, లోకేషన్నకు ప్రజల సంపూర్ణ మద్దతు ఉంది. ప్రజల ఆశీర్వచనంతోనే రాష్ట్రం వేగవంతంగా అభివృద్ధిదిశగా పయనిస్తోంది.

### ప్రతిఎకరాకు సాగునీరే నా లక్ష్యం!

శింగనమల వ్యవసాయ ఆధారిత నియోజకవర్గం. పెనకచర్ల డ్యాం ఉన్నప్పటికీ చివరి ఆయకట్టుకు నీరు అందేది కాదు. ఈ సమస్యపై దృష్టి సారించి డ్యాం నిర్వహణ, మరమ్మతులకు రూ.5.50 కోట్లను మంజూరు చేయించాను. ప్రతి ఎకరాకు నీరు అందించడమే నా లక్ష్యం. తాగునీటి సమస్యను అధిగమించేందుకు ఇంటింటికి నీటి కనెక్షన్లు ఇప్పించాను. మంత్రి లోకేష్ గారి సహకారంతో పాఠశాలలు, ఎస్సీ హాస్టళ్లలో మౌలిక సదుపాయాలు కల్పించాం. శింగనమల లోకలైజేషన్‌పై కూడా పని జరుగుతోంది. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు నా ప్రధాన ఎన్నికల హామీ. ఇప్పటికే గ్రౌండ్ వర్క్ జరుగుతోంది. 18 గ్రామాలకు నీరు అందించే బైపాస్ కెనాల్ పనులు వేగవంతం చేస్తున్నాం. అంబేద్కర్ భవనాలు, పరిశ్రమల పార్కులు, అరటి క్లస్టర్ ఏర్పాటు ద్వారా ఉపాధి అవకాశాలు పెంచాలనేది నా లక్ష్యం. దీనిపై ఢిల్లీకి ప్రతిపాదనలు పంపించాను. నా కుటుంబానికి దూరంగా ఉంటూ, శింగనమల నియోజకవర్గమే నా కుటుంబంగా భావించి సేవచేస్తున్నా. గ్రామాలు, పట్టణాలు అభివృద్ధి, ప్రతి ఎకరాకు నీరు, యువతకు బంగారు భవిష్యత్.. ఇవే నా అజెండా. శింగనమల వెనుకబాటును తుడిచేసి అభివృద్ధికి చిరునామాగా మార్చడమే నా జీవిత లక్ష్యం. అందుకోసం శక్తివంచన లేకుండా పని చేస్తున్నాను. ప్రజల మద్దతుతో నా లక్ష్యాన్ని సాధించి తీరుతా.





# పీపీపీపై వైసీపీది దుష్ప్రచారం

- ప్రజల్లో అపోహలు సృష్టించేందుకే అడ్డగోలు మాటలు
- మెడికల్ కాలేజీల నిర్మాణం పూర్తవుతుందనే కడుపు మంటతోనే విషం చిమ్ముతున్నారు
- మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మండిపాటు
- ప్రజా వైద్యసేవలను మరింత బలోపేతం చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం

రాయచోటి (చైతన్యరథం): మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ పేరుతో వైసీపీ నేతలు చేస్తున్న పనికిమాలిన ఆరోపణలు, అబద్ధ ప్రచారాన్ని ప్రజలు నమ్మే పరిస్థితి లేదని రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి స్పష్టం చేశారు. అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి క్యాంపు



కార్యాలయంలో శుక్రవారం మంత్రి మండిపల్లి మాట్లాడుతూ... వాస్తవాలను మరుగుపరిచి ప్రజల్లో భయం, అపోహలు కలిగించడానికి వైసీపీ నేతలు కావాలనే అడ్డగోలుగా మాట్లాడుతున్నారని తీవ్రంగా విమర్శించారు.

**పీపీపీ సక్సెస్ మోడల్**

పీపీపీ మోడల్ అనేది దేశాభివృద్ధికి దిశా నిర్దేశం చేసిన విధానం. దీనికి బీజం వేసింది మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి. అప్పటి నుంచి ఈ విధానం దేశవ్యాప్తంగా విజయవంతంగా అమలవుతూ వస్తోంది. అదే విధానాన్ని ప్రజా ప్రయోజనాల దృష్ట్యా ఆరోగ్య రంగంలో వినియోగించాలని సీఎం చంద్రబాబు నాయుడు నేడు ముందడుగు వేస్తే, దాన్ని కూడా రాజకీయ ప్రయోజనాల కోసం వక్రీకరించడం వైసీపీ నీచబుద్ధికి నిదర్శనమని మంత్రి మండిపల్లి మండిపడ్డారు.

ప్రజా వైద్యసేవలను మరింత బలోపేతం చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం. కానీ వైసీపీ నేతలు మాత్రం అబద్ధాలే ప్రచారం చేస్తూ ప్రజల మనసుల్లో భయం నింపే ప్రయత్నం చేస్తున్నారు. జగన్ పాలనలో ఆరోగ్య రంగం కుంచించుకుపోయింది. వైసీపీవి అన్నీ రాజకీయ నాటకాలేనని మంత్రి దుయ్యబట్టారు. ప్రజలకు మేలు చేసే ప్రతి సంస్కరణను వైసీపీ అడ్డుకోవాలని చూస్తోంది. కానీ ఈ రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలను ప్రజలు స్వాగతిస్తున్నారని మంత్రి మండిపల్లి స్పష్టం చేశారు.

**కోటి సంతకాల పేరుతో డ్రామాలు**

గత వైసీపీ ప్రభుత్వ బకాయిలను కూటమి ప్రభుత్వం రూ. 2,221 కోట్లు చెల్లించింది. జగన్ హయాంలో 17 మెడికల్ కాలేజీలను పునాదుల్లోనే వదిలేశారు. వాటి సంగతేమిటని మంత్రి ప్రశ్నించారు. రూ.8,550 కోట్ల అంచనాలో మెడికల్ కాలేజీల నిర్మాణం కోసం జగన్ ప్రభుత్వం ఖర్చు చేసింది కేవలం రూ.1,550 కోట్లేనని, మిగతా డబ్బు ఎక్కడికి పోయిందో చెప్పాలన్నారు. పులివెందుల కాలేజీపై ఉన్న ప్రేమ ఇతర కాలేజీలపై ఎందుకు లేదు. కరోనా సమయంలో ఒక్క మాస్క్ అడిగినందుకు డాక్టర్ సుధాకర్‌కు జగన్ ప్రభుత్వం చేసిన అన్యాయాన్ని రాష్ట్రమంతా చూసింది. స్వార్థ ప్రయోజనాల కోసం ఎంతకైనా తెగించేది వైసీపీ నేతలే. కోటి సంతకాల పేరుతో వైసీపీ నాయకులతో ఆడించిన నాటకం మొత్తం ప్రజలను మోసం చేయడానికేనని మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ హయాంలో పునాదుల్లో ఆగిన మెడికల్ కాలేజీలు నేడు నిర్మాణ దశలోకి రావడం చూసి ఓర్వలేని కడుపుమంటతోనే వైసీపీ నేతలు ఇలా విష ప్రచారం చేస్తున్నారు. పీపీపీ విధానం వల్ల అదనంగా 110 మెడికల్ సీట్లు వస్తున్నాయి. అబద్ధాలు చెప్పి ప్రజలను మోసం చేసే ప్రయత్నాలు, ప్రచారాలు ఇకనైనా మానుకోవాలని మంత్రి మండిపల్లి హెచ్చరించారు.



## రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకుంటున్న విలన్ జగన్

*- మంత్రి నిమ్మల రామానాయుడు ధ్వజం*

పాలకొల్లు (చైతన్యరథం): కూటమి ప్రభుత్వంలో రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమాన్ని అడ్డుకుంటున్న విలన్ జగన్ అని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు విమర్శించారు. సినిమాల్లో విలన్ మాదిరిగానే త్వరలో జగన్ కథ ముగుస్తుందన్నారు. శుక్రవారం పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లులో వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో కోటి యాభై లక్షలతో సుందరీకరణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ జగన్‌కు రాష్ట్ర ప్రజలు ప్రతిపక్ష హోదా కూడా లేకుండా తీర్పునిచ్చినా, ఆయనలో మాత్రం ఇంకా మార్పు రాలేదన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఆయనకు తోడుగా పవన్ కళ్యాణ్, వీరికి అండగా ప్రధాని మోదీ, సారథ్యంలో రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం పరుగులు పెడుతుంటే ఓర్వలేని వైసీపీ విషం చిమ్ముతోందన్నారు. గత టీడీపీ ప్రభుత్వంలో కోట్లాది రూపాయలతో చేపట్టిన అభివృద్ధి పనులు, జగన్ పాలనలో విధ్వంసానికి గురయ్యాయన్నారు. నాడు జగన్ మోసాలు చేస్తే, కూటమి ప్రభుత్వం గెలిచిన 18 నెలల్లోనే సూపర్ సిక్స్ హామీలను అమలు చేసిందన్నారు. జగన్ విధ్వంసం చేసిన వ్యవస్థలను నేడు సీఎం చంద్రబాబు గాడిలో పెడుతూ, అభివృద్ధి, సంక్షేమం దిశగా పాలన చేస్తున్నారన్నారు. నాడు ప్రజా వేదిక విధ్వంసంతో మొదలైన జగన్ పాలన, దౌర్జన్యాలు, కేసులు, లూఠీలు, దోపిడీలు, గంజాయి, కల్తీ లిక్కర్‌తో సాగిందన్నారు. పారిశ్రామికవేత్తలు, పరిశ్రమలు రాష్ట్రానికి రావాలంటేనే భయపడేలా జగన్ పాలన చేశాడన్నారు. నేడు సీఎం చంద్రబాబుపై నమ్మకంతో పరిశ్రమలు, పారిశ్రామిక వేత్తలు రాష్ట్రానికి వస్తుంటే, జగన్ మాత్రం రాష్ట్రంలో పెట్టుబడులు పెడితే విధ్వంసం సృష్టిస్తామంటూ వారిని బెదిరిస్తున్నాడని మంత్రి నిమ్మల రామానాయుడు ధ్వజమెత్తారు.

# తిరుమలపై నిత్యం వైసీపీ కుట్రలు

- పవిత్రతను దెబ్బతీసేలా విష ప్రచారం
- జగన్ హయాంలో తిరుమలలో యథేచ్ఛగా దోపిడీ
- అధికారం కోల్పోయాక బురదజల్లే పన్నాగాలు
- టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేమూరి ఆనంద్ సూర్య ఆగ్రహం

అమరావతి (చైతన్యరథం): నిత్యం తిరుమలపై కుట్రలు చేస్తూ వైసీపీ రాజకీయ పబ్బం గడుపుకుంటోందని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేమూరి ఆనంద్ సూర్య మండిపడ్డారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ...తిరుమలలోనూ, రాష్ట్రవ్యాప్తంగా ఇతర ఆలయాలలోనూ అనూహ్య రద్దీని సైతం కూటమి ప్రభుత్వం సమర్థవంతంగా నిర్వహిస్తోందని, దీన్ని తట్టుకోలేని వైసీపీ మూకా సాక్షి పత్రిక ద్వారా తొక్కిసలాటలు, ప్రభుత్వ నిర్లక్ష్యం అని తప్పుడు ప్రచారాలు చేస్తోందని దుయ్యబట్టారు. స్వయంగా ఎస్పీ తిరుమలలో పర్యటించి ఎలాంటి తొక్కిసలాట జరగలేదని స్పష్టం చేశారని గుర్తుచేస్తూ, నిత్యం ఏదో అపచారం జరిగిపోతున్నట్లు విషప్రచారం చేస్తూ తిరుమల పవిత్రతను దెబ్బతీసే దుష్ట కుట్రలకు వైసీపీ నేతలు పాల్పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని ఆలయాలపై వ్యాప్తి చేస్తున్న ఈ తప్పుడు ప్రచారం.. ఆధ్యాత్మిక పర్యాటక రంగాన్ని



నాశనం చేయడానికి వైసీపీ ప్రారంభించిన దుష్ట సంప్రదాయమని మండిపడ్డారు. వైసీపీ అధికారంలో ఉన్న ఐదేళ్లలో ఆలయాలకు రక్షణ కరువైందని, ఇప్పుడు అధికారం కోల్పోయినా నిత్యం కొత్త కొత్త కుట్రలతో ఆలయాలపై విషం చిమ్ముతూనే ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధాన ఆలయాలను లక్ష్యంగా చేసుకొని జరగని సంఘటనలను జరిగినట్లు అబద్ధాలు సృష్టించి సోషల్ మీడియాలో విషప్రచారం చేస్తున్నారని, ఇది కేవలం ఆలయాలపై దాడి కాదు... కోట్లాది భక్తుల విశ్వాసాలపై ఘోర దాడి అని తీవ్రంగా దుయ్యబట్టారు.

**నిత్యం తిరుమలపై నిరంతర కుట్రలు**

ఒకటా రెండా... తిరుమల కొండపై వైసీపీ మూక చేసిన దారుణాలు, దోపిడీలు, దౌర్జన్యాలు అనేకం అని గుర్తుచేశారు. గోశాలలో ఆవులు చనిపోతున్నాయని అబద్ధాలు కట్టి విషం చిమ్మారు. నిత్యాన్నదాన కార్యక్రమం సరిగా లేదంటూ వదంతులు పుట్టించారు. తిరుమల దర్శన కంపార్ట్‌మెంట్‌లో వైసీపీ పేటీఎం బ్యాచ్‌తో డ్రామా ఆడించి వీడియో తీసి సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. కూటమి ప్రభుత్వం వచ్చాక వేద విద్యార్థులకు రూ.3000 భృతి ఇచ్చి సహకరిస్తున్నందుకు కూడా తప్పుడు విమర్శలు చేశారు. విలేకరులు సరదాగా మహాద్వారం గేటుకు తాళం వేసినట్లు ఫొటో దిగితే దాన్ని కూడా తప్పుడు ప్రచారానికి ఉపయోగించారు. టీటీడీ చైర్మన్ క్రిస్టియన్ అంటూ విషప్రచారం చేశారు. భక్తులు పరుగులు తీయటంతో తొక్కిసలాట జరిగిందని.. గందరగోళం సృష్టించే ప్రకటనల వల్లే ఇలా జరిగిందంటూ అని ఫేక్ వీడియోతో దుష్ప్రచారం చేశారు. వైసీపీ హయాంలో ముంతాజ్ హోటల్‌కు ఇచ్చిన అనుమతులు రద్దు చేసిన కూటమి ప్రభుత్వంపై విషంకక్కారు. డ్రామా ఆర్టిస్టులను పెట్టి కొండపై మద్యం తాగుతున్నారని విషం చిమ్మారు. ఇలాంటి నీచమైన కుట్రలతో నిత్యం దిగజారిపోతున్నారని ఆనంద్ సూర్య తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

**వైసీపీ హయాంలో యథేచ్ఛగా దోపిడీ**

చరిత్రలో మహ్మదీయుల దాడుల సమయంలో హిందూ ఆలయాలు, ధర్మం, సంప్రదాయాలు తీవ్రంగా నష్టపోయాయని, ఆలయ భూములు కోల్పోయాయని గుర్తుచేస్తూ... అటువంటి ఘటనలు జగన్ రెడ్డి పాలనలో మరోసారి పునరావృతమయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. దొంగలు రాజ్యమేలితే ఎన్ని అనర్థాలు జరుగుతాయో, దేవుడిని కూడా దోచుకుంటారో జగన్ హయాం ఒక ఉదాహరణ అని మండిపడ్డారు. దేవుడిపై నమ్మకం లేని నాస్తికుడైన భూమన కరుణాకర్ రెడ్డిని టీటీడీ చైర్మన్‌గా నియమించి ఆధ్యాత్మిక క్షేత్రాన్ని అస్తవ్యస్తం చేశారని దుయ్యబట్టారు. వైసీపీ హయాంలో అన్యమతస్థుల నియామకాలు, బస్సు టికెట్లపై అన్యమత ప్రచారం, కొండపై అన్యమత గుర్తులు, టీటీడీ వెబ్‌సైట్‌లో అన్యమత బోధనలు జరిగాయని గుర్తుచేస్తూ... భక్తులకు అశ్లీల వెబ్ లింకులు పంపడం, దర్శనం, వసతి, అద్దె, టోల్ గేట్, ప్రసాదాల ధరలు భారీగా పెంచి సామాన్య భక్తుడికి వెంకన్న దర్శనం అందకుండా చేశారని తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. లక్షలాది లడ్డూలను కరపత్రాల్లా పంచి ఓట్ల కోసం దుర్వినియోగం చేశారు. సామాజిక న్యాయం పేరుతో ఒకే సామాజిక వర్గానికి అధిక పదవులు కట్టబెట్టారు. అన్నదానంలో నాణ్యత లేని బియ్యం, కల్తీ పదార్థాలు వాడారు. స్వామి నిధులను తిరుపతి మున్సిపాలిటీ పేరుతో దారి మళ్లించి కోట్లు దోచుకున్నారు. వీఐపీ బ్రేక్, సేవా టిక్కెట్ల అమ్మకాలు, దర్శన టిక్కెట్లు, ప్రసాదాల్లో బ్లాక్ మార్కెట్ నడిపి కోట్లు దండుకున్నారు. శారదా పీఠానికి నిబంధనలు తుంగలో తొక్కి అక్రమంగా భూమి కేటాయింపులు చేసి, అనధికార నిర్మాణాలకు అనుమతులు ఇచ్చారు. టీటీడీ ఫిక్స్‌డ్ డిపాజిట్ రూ.5 వేల కోట్లు దారి మళ్లించే ప్రయత్నం చేశారు. కల్తీ నెయ్యి, పరకామణి దోపిడీ, తలనీలాల స్కాం, శాలువాల దోపిడీ, గోపురం బంగారం మాయం చేసి ఐదేళ్ల తిరుమల ప్రతిష్టను దిగజార్చారని ఆనంద్ సూర్య తీవ్రంగా మండిపడ్డారు.

# 3వ ప్రపంచ తెలుగు మహాసభలకు ముఖ్య అతిథిగా హాజరుకావాలి



- స్పీకర్ అయ్యన్నపాత్రుడుకి నిర్వాహకుల ఆహ్వానం
- ఆహ్వాన పత్రికను అందజేసిన ఆంధ్ర సారస్వత పరిషత్తు అధ్యక్షుడు గజల్ శ్రీనివాస్
- జనవరి 3, 4, 5 తేదీల్లో గుంటూరు వేదికగా తెలుగు పండుగ

నర్సీపట్నం (చైతన్యరథం): ఆంధ్ర సారస్వత పరిషత్తు ఆధ్వర్యంలో 2026లో అత్యంత ప్రతిష్టాత్మకంగా జరగనున్న 3వ ప్రపంచ తెలుగు మహాసభలకు ముఖ్య అతిథిగా హాజరుకావాలని ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడుని పరిషత్తు అధ్యక్షుడు డాక్టర్ గజల్ శ్రీనివాస్ శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించారు. అనకాపల్లి జిల్లా నర్సీపట్నంలోని స్పీకర్ నివాసంలో జరిగిన ఈ భేటీలో మహాసభల విశేషాలను స్పీకర్‌కి గజల్ శ్రీనివాస్ వివరించారు. "తెలుగు వారి అనురాగ సంగమం" అనే నినాదంతో, 2026 జనవరి 3, 4, 5 తేదీలలో గుంటూరులోని శ్రీసత్యసాయి స్పిరిచ్యువల్ సిటీ (సాయి బొమ్మిడాల నగర్) వేదికగా ఈ మహాసభలు జరుగుతాయని తెలిపారు. ఈ మహాసభల ప్రధాన వేదికకు "దివ్యశ్రీ నందమూరి తారక రామారావు వేదిక"గా నామకరణం చేశామని, అలాగే శ్రీనాథ కవి, జాషువా, ఘంటసాల వంటి మహనీయుల పేర్లతో ప్రత్యేక వేదికలు ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. మూడు రోజుల పాటు అవధానాలు, సంగీత విభావరి, సాహిత్య సదస్సులు, జానపద కళలు, నాటక ప్రదర్శనలతో తెలుగు భాషా వైభవాన్ని చాటేలా భారీ ఏర్పాట్లు చేస్తున్నట్లు గజల్ శ్రీనివాస్ వివరించారు.

ఈ ఆహ్వానంపై స్పీకర్ అయ్యన్నపాత్రుడు హర్షం వ్యక్తం చేశారు. ఎన్టీ రామారావు పేరుతో ఈ మహా వేదికను నిర్వహిస్తుండడం తెలుగుజాతికే గర్వకారణమని అభినందించారు. మూడు రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమంలో తాను తప్పకుండా పాల్గొంటానని నిర్వాహకులకు హామీ ఇచ్చారు.

స్పీకర్‌ని కలిసిన వారిలో పరిషత్తు వైస్ ప్రెసిడెంట్ మేడికొండ శ్రీనివాస్ చౌదరి, సలహాదారు అడ్డాల వాసు ఉన్నారు. నర్సీపట్నం నియోజకవర్గ జనసేన ఇంచార్జ్ సూర్యచంద్ర, ఇతర టీడీపీ నాయకులు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంలో ప్రజారోగ్యానికి పెద్దపీట

- కార్పొరేట్ స్థాయిలో ప్రభుత్వాసుపత్రిలో సేవలు
- మంత్రి నిమ్మల రామానాయుడు స్పష్టీకరణ
- పాలకొల్లు ప్రభుత్వాసుపత్రిలో రూ.1.50 కోట్లతో సుందరీకరణ పనులకు శంకుస్థాపన

పాలకొల్లు (చైతన్యరథం): రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ప్రజారోగ్యానికి పెద్దపీట వేస్తోందని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు స్పష్టం చేశారు. శుక్రవారం పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లులోని వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో కోటి యాభై లక్షలతో సుందరీకరణ పనులకు, కూటమి నాయకులతో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు. పాలకొల్లు నియోజకవర్గంతో పాటు నర్సాపురం, ఆచంట, రాజోలు, తదితర నియోజకవర్గాలకు చెందిన 15 లక్షల మంది వరకు వైద్య సేవలు అందించే దిశగా పాలకొల్లు ప్రభుత్వ ఆసుపత్రిని తీర్చిదిద్దుతున్నట్లు చెప్పారు. గత టీడీపీ ప్రభుత్వంలో 50 పడకల ప్రభుత్వాసుపత్రిని వంద పడకల స్థాయికి పెంచి నూతన భవనానికి 12.60 కోట్లు నిధులు మంజూరయి టెండర్లు, అగ్రిమెంటు జరిగిందన్నారు. దురదృష్టవశాత్తు తరువాత వైసీపీ ప్రభుత్వ అధికారంలోకి రావడంతో 15 నెలలో పూర్తి కావలసిన ఆసుపత్రి భవన నిర్మాణ పనులు ఐదేళ్లలో కూడా పూర్తి కాలేదన్నారు. జరిగిన పనుల్లోనూ నాణ్యతా ప్రమాణాలు పాటించలేదని, ప్రారంభం జరగకముందే వర్షపు నీరు లీకేజీ, పెచ్చులూడిపోవడం వంటివి జరిగాయన్నారు. కూటమి ప్రభుత్వం



అధికారంలోకి రాగానే ఆసుపత్రి భవనాన్ని కార్పొరేట్ స్థాయిలో నిర్మాణం జరిగేలా ప్రత్యేక దృష్టి సారించడంతోపాటు పేద మధ్యతరగతి వర్గాలకు కార్పొరేటు నాణ్యతతో వైద్యం అందేలా తీర్చిదిద్దుతున్నట్లు మంత్రి రామానాయుడు తెలిపారు. అందులో భాగంగానే సుందరీకరణ పనులకు డెవలప్మెంట్ అథారిటీ నుంచి కోటి 50 లక్షల రూపాయలు మంజూరయ్యాయన్నారు. పాలకొల్లు నియోజకవర్గంలో కోట్లాది రూపాయలతో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు, సంక్షేమ కార్యక్రమాలు జరుగుతుంటే వైసీపీ శ్రేణులు సోషల్ మీడియాలో అబద్ధాలను ప్రచారం చేస్తున్నారని, దీనిని ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. గత టీడీపీ ప్రభుత్వంలో వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రికి శంకుస్థాపన జరిగితే తామే శంకుస్థాపన చేశామని అసత్య ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. శంకుస్థాపన శిలాఫలకం చూస్తే వాస్తవాలు తెలుస్తాయని మంత్రి రామానాయుడు తెలిపారు. ఆసుపత్రి ప్రాంగణంలో మరో 22 కోట్లతో వేరొక భవన నిర్మాణానికి ప్రతిపాదనలను ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లినట్లు చెప్పారు. అభివృద్ధి, సంక్షేమం చేయాలనే తపన, ఆలోచనతో ప్రజలకు సేవ చేసే విధంగా పనిచేస్తున్నట్లు తెలిపారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో పాలకొల్లు నియోజకవర్గం అభివృద్ధి కి నోచుకోలేదన్నారు. పట్టణంలో మరో ఐదు కోట్ల రూపాయలతో పలు ప్రాంతాల్లో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని మంత్రి రామానాయుడు వెల్లడించారు. పాలకొల్లులో జరిగే అభివృద్ధిని అడ్డుకోవాలని చూస్తే రాబోయే ఎన్నికల్లో వైసీపీకి 10 శాతం ఓట్లు కూడా పడవని, డిపాజిట్లు గల్లంతవుతాయని మంత్రి రామానాయుడు స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్, కూటమి నాయకులు పెచ్చెట్టి బాబు, గండేటి వెంకటేశ్వరరావు, కర్నేన గౌరు నాయుడు, ఉన్నమట్ల కబర్ది, ఎర్రంశెట్టి పద్మారావు, బోణం చినబాబు, మామిడిశెట్టి పెద్దిరాజు, గొట్టుముక్కల సూర్యనారాయణ రాజు, తుల రామలింగేశ్వరరావు, బోనం నాని, పొట్నూరి శ్రీనివాస్, గాది వెంకన్న, చిన్నిమిల్లి గణపతి రావు, కలగట సురేష్, కొల్లికొండ ప్రసాద్, ధనాన్ని సూర్యప్రకాష్, శిడగం సురేంద్ర, బిట్ట లక్ష్మీనారాయణ, అల్లూరి సత్యనారాయణ రాజు, నూలి సత్యనారాయణ, ఆరిమిల్లి చిన్ని, బిర్దుకోట శేఖర్, ఉన్నమట్ల ప్రేమ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.


# వైసీపీ హయాం.. గ్రామీణాభివృద్ధికి గ్రహణం

- జగన్ ఐదేళ్ల పాలనలో పంచాయతీలు సర్వనాశనం
- నాడు కేంద్ర నిధులు దారి మళ్లించి, నేడు పిచ్చి ప్రేలాపనలు
- సర్పంచ్‌లను ఉత్సవ విగ్రహాలుగా మార్చిన విషయం గుర్తులేదా
- ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ ధ్వజం

అమరావతి (చైతన్యరథం): ఐదేళ్ల పాలనలో గ్రామాలను భ్రష్టుపట్టించిన వైసీపీ నేతలు నేడు సిగ్గు లేకుండా నీతులు మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందని ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ మండిపడ్డారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఐదేళ్ల జగన్ రెడ్డి పాలనలో గ్రామాలను శ్మశానాలుగా మార్చి, పంచాయతీ వ్యవస్థను కుప్పకూల్చేసి.. నేడు మళ్లీ నీతులు చెబుతుంటే ప్రజలు నవ్వుకుంటున్నారన్నారు. రాజ్యాంగబద్ధంగా 1973–74 అధికరణల ద్వారా పంచాయతీలకు అప్పగించిన అధికారాలను కూడా కాలరాసి, పూజ్య బాపూజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసిన ఘనత జగన్ రెడ్డిదే. రాజ్యాంగబద్ధంగా గ్రామాల అభివృద్ధికి వచ్చిన నిధులను సైతం దారి మళ్లించిన మొట్టమొదటి ముఖ్యమంత్రిగా ఆయన చరిత్రలో నిలిచారు. ఎందుకు చేశావు, ఎలా చేశావు అని ప్రశ్నించే అవకాశం కూడా లేకుండా, ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన సర్పంచులు, వార్డు సభ్యుల హక్కుల్ని పూర్తిగా నిర్వీర్యం చేసి, వారి అధికారాలకు విఘాతం కల్పించి, గంగలో కలిపేసిన వ్యక్తి జగన్ రెడ్డి. ఇప్పుడు పంచాయతీల గురించి మాట్లాడటం అంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉంది. గ్రామీణ వికాసంలో రాష్ట్రాన్ని పదేళ్లు వెనక్కి నెట్టిన పాపం జగన్ రెడ్డిది కాదా అని ఆలపాటి సూటిగా ప్రశ్నించారు.

## గ్రామాలను పాడుబెట్టిన జగన్

గ్రామాల అభివృద్ధి కోసం కేంద్రం ఇచ్చిన రూ.13,000 కోట్ల నిధులను దొంగచాటుగా దారి మళ్లించిన ఘనత జగన్‌రెడ్డిది. సర్పంచ్‌లను ఉత్సవ విగ్రహాలుగా మార్చి, వారి 'చెక్ పవర్' లాక్కుని, వాలంటీర్ల పేరుతో సమాంతర రాజ్యాంగాన్ని నడిపించారు. వైసీపీ పాలనలో.. ఉపాధి హామీలో దొంగ మస్టర్లు వేసి వేల కోట్లు బొక్కేసి, జల్ జీవన్ మిషన్ ద్వారా ఇంటింటికీ రావాల్సిన తాగునీటి పథకంలో రూ.4,128 కోట్ల అవినీతికి పాల్పడింది వాస్తవం కాదా? గ్రామాల్లో కనీసం రోడ్డుపై గుంతలు పూడ్చడానికి పైసా కూడా ఇవ్వకుండా, ఊర్లను అధ్వాన్నంగా మార్చిన జగన్.. ఈ రోజు గ్రామాల గురించి మాట్లాడుతుంటే సిగ్గు అనిపించడం లేదా అని ఆలపాటి దుయ్యబట్టారు.



జగన్ పాలనలో ఆంధ్రప్రదేశ్ రైతు ఆత్మహత్యల్లో దేశంలోనే 3వ స్థానంలో, కౌలు రైతుల ఆత్మహత్యల్లో 2వ స్థానంలో నిలిచింది. ధాన్యం కొనుగోళ్లలో రైతులను ముప్పతిప్పలు పెట్టారు. పసుపు, మిర్చి, ఉద్యాన పంటలకు గిట్టుబాటు ధర లేక రైతులు రోడ్లెక్కితే పట్టించుకోలేదు. పైగా ఆయన తాతల ఆస్తిలాగా భూమి పాసు పుస్తకాలపై జగన్ ఫోటోలు వేయించుకుని 'భూ బకాసురుడిలా' ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ తెచ్చి రైతుల గుండెల్లో రైళ్లు పరిగెత్తించారు. అందుకే ప్రజలు విసిగిపోయి నిన్న 11 సీట్లకు పరిమితం చేసి పక్కన పడుకోబెట్టారని ఆలపాటి ధ్వజమెత్తారు.

## కూటమి పాలనలో 'పల్లె పండుగ'

మేము అధికారంలోకి వచ్చిన నెల రోజుల్లోనే రైతులకు జగన్ పెట్టిన రూ.1,674 కోట్ల బకాయిలను తీర్చి, పంచాయతీలకు ఊపిరి పోశాం. రూ.7,232 కోట్ల ధాన్యం కొని, 24 గంటల్లోనే రైతుల ఖాతాల్లో డబ్బులు వేస్తున్నాం. రూ.4,500 కోట్లతో 'పల్లె పండుగ' పేరుతో 4 వేల కిమీ మేర సీసీ రోడ్లు, 13 వేల నీటి తొట్టెలు, 20 వేల పంట కుంటలు నిర్మించి గ్రామాల రూపురేఖలు మారుస్తున్నాం. 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.1,987 కోట్లు విడుదల చేసి గ్రామ స్వరాజ్యాన్ని మళ్లీ నిలబెడుతున్నాం. చరిత్ర మర్చిపోయి కూటమి ప్రభుత్వంపై ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే చూస్తూ ఊరుకోం. ప్రజల విశ్వాసంతో గెలిచిన ప్రభుత్వం ఇది. జగన్‌లాగా నిధులు దారి మళ్లించే అలవాటు మాకు లేదు. కేంద్రం ఇచ్చిన ప్రతి పైసాను పారదర్శకంగా పల్లెల కోసమే ఖర్చు చేస్తున్నాం. జల్ జీవన్ మిషన్ ద్వారా ప్రతి ఇంటికీ కుళాయి కనెక్షన్ ఇస్తుంటే చూసి ఓర్వలేక బురద జల్లుతున్నారు. నిజంగా జగన్‌కు ప్రజాస్వామ్యం మీద గౌరవం ఉంటే.. గతంలో చేసిన తప్పులకు క్షమాపణ చెప్పి మౌనంగా ఉండాలి. అంతే తప్ప అబద్ధపు ప్రచారాలు చేస్తే ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని ఆలపాటి హెచ్చరించారు.

చైతన్యరథం

# బీసీ విద్యార్థుల స్కాలర్ షిప్పులకు
# రూ.90.50 కోట్లు మంజూరు

అమరావతి (చైతన్యరథం): వివిధ ప్రభుత్వ, ప్రైవేటు, ఎయిడెడ్ విద్యా సంస్థల్లో చదువుతున్న బీసీ విద్యార్థులకు కూటమి ప్రభుత్వం తీపి కబురు అందించింది. 2025-26 విద్యా సంవత్సరంలో భాగంగా పీఎం యశ్వసి పథకం కింద రెండో విడతగా కళాశాల, పాఠశాల ఓబీసీ, ఈబీసీ, డీఎన్టీ విద్యార్థులకు స్కాలర్ షిప్పుల నిమిత్తం రూ.90.50 కోట్లను ప్రభుత్వం మంజూరు చేసిందని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత, జౌళి శాఖల మంత్రి ఎస్.సవిత తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. 2025-26 విద్యా సంవత్సరానికి గానూ రెండో విడతగా రూ.69.40 కోట్లను పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్‌ల కోసం కూటమి ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. ఈ నిధులు కళాశాలలు, విశ్వవిద్యాలయాల్లో చదువుతున్న బీసీ, ఈబీసీ, డీఎన్‌టీ విద్యార్థులకు ఉపకరిస్తాయన్నారు. ప్రీ మెట్రిక్ స్కాలర్‌షిప్‌లకు గానూ రెండో విడతగా రూ. 21.10 కోట్లను విడుదల చేసిందన్నారు. పాఠశాల స్థాయిలో చదువుతున్న అర్హులైన బీసీ, ఈబీసీ, డీఎన్‌టీ విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు అందించనున్నామన్నారు. రెండు ఉత్తర్వుల ద్వారా రూ.90.50 కోట్లను వెనుకబడిన తరగతుల విద్యార్థుల విద్యాభివృద్ధికి ప్రభుత్వం కేటాయించిందన్నారు. బీసీ బిడ్డల విద్యకు సీఎం చంద్రబాబునాయుడు అధిక ప్రాధాన్యమిస్తున్నారన్నారు. ఆర్థిక ఇబ్బందులతో బీసీ విద్యార్థులు విద్యకు దూరం కాకూడదన్నదే ఆయన లక్ష్యమన్నారు. ఇందులో భాగంగా పోస్ట్ మెట్రిక్



స్కాలర్‌షిప్‌లు, ప్రీ మెట్రిక్ స్కాలర్‌షిప్‌లు మంజూరు చేశారన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో భాగంగా తల్లికి వందనం పథకం నిధులు అన్ని వర్గాలతో పాటు బీసీ విద్యార్థుల తల్లుల ఖాతాల్లో జమ చేశామన్నారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యామిత్ర కిట్లు పంపిణీ చేశామన్నారు. మధ్యాహ్న భోజన పథకంలో భాగంగా సన్నబియ్యంతో నాణ్యమైన భోజనం అందిస్తున్నామన్నారు. ఇంటర్ విద్యార్థులకు కూడా మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేస్తున్నామన్నారు. బీసీ హాస్టళ్లు, గురుకులాల అభివృద్ధికి పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేస్తున్నామన్నారు. బీసీ గురుకులాల్లో స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ సెంటర్లు ఏర్పాటు చేసి, ఐఐటీ, నీట్ పోటీ పరీక్షలకు ఉచిత కోచింగ్ అందజేస్తున్నామన్నారు. బీసీ విద్యార్థులకు ఉన్నత విద్యావకాశాలు కల్పించాలన్నదే సీఎం చంద్రబాబునాయుడు లక్ష్యమని మంత్రి సవిత తెలిపారు.



## యాలూరులో ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ

**- పాల్గొన్న మంత్రులు బీసీ జనార్దన్ రెడ్డి, ఫరూక్**

నంద్యాల (చైతన్యరథం): నంద్యాల నియోజకవర్గం గోస్పాడు మండలం యాలూరులో శుక్రవారం టీడీపీ వ్యవస్థాపకుడు స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ ఘనంగా జరిగింది. సహచర మంత్రి ఎన్ఎండి ఫరూక్‌తో కలిసి జిల్లాకు చెందిన రోడ్లు, భవనాలశాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మంత్రులతో పాటు మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి, స్థానిక తెలుగుదేశం పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు. అంతకు ముందు మంత్రులు, నేతలకు పూల వర్షం కురిపిస్తూ స్థానిక కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు.

## ఆర్టీసీ ఉద్యోగులకు తీపికబురు

- **మెడికల్ అన్‌ఫిట్ అయిన వారికి ప్రత్యామ్నాయ ఉద్యోగాలు**
- **రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలు**
- **సీఎం చంద్రబాబుకు రవాణామంత్రి మండిపల్లి కృతజ్ఞతలు**

అమరావతి (చైతన్యరథం): ప్రజా రవాణా శాఖ (ఏపీ పీటీడీ) ఉద్యోగులకు భారీ ఊరట కలిగించేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని రవాణాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తెలిపారు. ఉద్యోగులు నష్టపోకుండా చూడటం కూటమి ప్రభుత్వ బాధ్యత అన్నారు. ఏపీఎస్ ఆర్టీసీ నుండి ఏపీ పీటీడీలో విలీనం అయిన ఉద్యోగుల్లో మెడికల్ అన్‌ఫిట్ అయిన వారికి తీపి కబురు చెబుతూ వారికి ప్రత్యామ్నాయ ఉద్యోగాలు ఇవ్వాలని సీఎం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. వైద్య కారణాలతో విధులకు అనర్హులైన వారికి న్యాయం చేసే దిశగా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై మంత్రి హర్షం వ్యక్తం చేశారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారంపై చొరవ చూపిన సీఎం చంద్రబాబుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రభుత్వంలో ఆర్టీసీ విలీనం అయిన నాటినుంచి దీనిని వర్తింపజేయనున్నారు. దీంతో 2020 జనవరి 1 అనంతరం అన్‌ఫిట్ అయిన ఆర్టీసీ ఉద్యోగులకు లబ్ధి చేకూరనుంది. వికలాంగుల హక్కుల చట్టం-2016 ప్రకారం, వైద్య కారణాలతో అన్‌ఫిట్ అయిన ఆర్టీసీ ఉద్యోగులకు ప్రభుత్వం ప్రత్యామ్నాయ ఉద్యోగాలు కల్పించనున్నట్లు మంత్రి మండిపల్లి వెల్లడించారు. అర్హులైన ఉద్యోగులకు ప్రాధాన్యతా క్రమంలో నియామకాలు చేపట్టేందుకు జిల్లా కలెక్టర్ల సహకారంతో చర్యలు తీసుకుంటామన్నారు. వికలాంగుల జాబితాలో లేని ఉద్యోగులకు మానిటరీ కాంపెన్సేషన్ కొనసాగిస్తామన్నారు. ఉద్యోగుల జీవన భద్రత, కుటుంబాల సంక్షేమం కూటమి ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.




## కడలి పుత్రులకు అండగా నిలిచింది టీడీపీ ప్రభుత్వమే

**- మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి స్పష్టం**
**- మత్స్యకారులకు వలలు పంపిణీ**
**- త్వరలో బోట్లు, ఇంజిన్లు, 40% సబ్సిడీతో ఆటోలు కూడా అందిస్తాం**
**- రాష్ట్రంలో మత్స్య సంపద పెంపునకు, మత్స్యకారుల సంక్షేమానికి కృషి**



తూర్పు నాయుడుపాలెం (చైతన్యరథం): రాష్ట్రంలో మత్స్య సంపద పెంపునకు, మత్స్యకారుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్ర సాంఘిక సంక్షమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి స్పష్టం చేశారు. శుక్రవారం ప్రకాశం జిల్లా తూర్పునాయుడుపాలెంలోని స్వగృహంలో ప్రధానమంత్రి మత్స్య యోజన పథకం కింద మత్స్యకారులకు వలలను మంత్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి డా.స్వామి మాట్లాడుతూ, మత్స్యకారుల సంక్షేమానికి తమ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. మత్స్య సంపద పెంపునకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఏడుగురు సంప్రదాయ మత్స్యకారులకు ఒక్కొక్క యూనిట్ రూ. 2లక్షల 43 వేల రూపాయల విలువైన వలలను అందించామన్నారు. త్వరలోనే మత్స్యకారులకు బోట్లు, ఇంజన్లు కూడా అందజేయనున్నట్టు తెలిపారు. మత్స్యకారులకు వేట నిషేధ భృతి రూ.4,500 నుంచి రూ. 20 వేలకు పెంచిన ఘనత సీఎం చంద్రబాబు నాయుడుదేనని తెలిపారు.

మత్స్యకారులకు 50 సంవత్సరాలకు పింఛన్ అందిస్తున్నామన్నారు. మత్స్యకారులు ఆదాయాన్ని పెంపొందించుకోవడానికి ఎన్నో పథకాలను అమలు చేస్తున్నామన్నారు. సీ ఫీడ్ ద్వారా మత్స్యకారులు ఆదాయం పొందాలన్నారు. 40శాతం రాయితీపై త్వరలో మత్స్యకారులకు ఆటోలు అందచేస్తామని మంత్రి డా.స్వామి తెలిపారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం

**- ప్రజాదర్బార్‌లో వినతులు స్వీకరించిన మంత్రి సుభాష్**



రామచంద్రపురం (చైతన్యరథం): ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించి ప్రజల విజ్ఞప్తులు, ఫిర్యాదుల పరిష్కారానికి కృషి చేస్తామని రాష్ట్ర కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. శుక్రవారం డా. బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురంలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహించి ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించే లక్ష్యంతో ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటూ పని చేస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ప్రతి వారం గ్రీవెన్స్ డే కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల నుంచి వినతులు స్వీకరించేందుకు ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నామన్నారు. వచ్చిన ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి, నమోదు చేసి, దాని పరిష్కారం కోసం చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అమలాపురం పార్లమెంటు కమిటీ కార్యదర్శి సిర్రా సురేష్, అధికార ప్రతినిధి వనుం వీరబ్రహ్మం, కూటమి పార్టీ శ్రేణులు, అర్జీదారులు, తదితరులు పాల్గొన్నారు.

### కిడ్నీ వ్యాధి బాధితునికి రూ.10 వేలు సహాయం

కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్న వ్యక్తికి రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ రూ.10 వేలు ఆర్థిక సహాయం అందించారు. కాజులూరు మండలం ఉప్పుమిల్లి గ్రామానికి చెందిన కమ్మసత్తి ప్రసాద్ గత కొంతకాలంగా కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్నారు. ప్రసాద్ ఆర్థిక పరిస్థితిని స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న మంత్రి సుభాష్ శుక్రవారం రూ.10 వేలు చెక్కు అందజేశారు. మెరుగైన వైద్య సేవల కోసం కాకినాడ ఆసుపత్రికి పంపించారు. ఆర్థిక సహాయంతో పాటు, ఆసుపత్రికి పంపించి వైద్య సేవలు అందేలా సహకరించిన మంత్రి సుభాష్‌కు ప్రసాద్ కుటుంబ సభ్యులు, కూటమి పార్టీ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.

# అభివృద్ధిని అడ్డుకుంటే సహించేది లేదు

- జగన్‌కు మంత్రి సవిత హెచ్చరిక
- పీపీపీ మోడల్‌లో వైద్య కళాశాలల నిర్మాణానికి కేంద్రం మద్దతు
- ప్రధాని మోదీని, కేంద్రమంత్రి అమిత్ షాను అరెస్టు చేస్తామని జగన్ చెప్పగలడా
- జగన్ బెదిరింపులకు ఎవరూ భయపడరు
- 2029 నాటికి పేదల సొంతింటి కల నిజం చేస్తాం
- గ్రామాల్లో 3 సెంట్లు, పట్టణాల్లో 2 సెంట్లు కేటాయింపు



పెనుకొండ (చైతన్యరథం): పీపీపీ మోడల్‌లో మెడికల్ కళశాలల నిర్మాణానికి ముందుకొచ్చే కాంట్రాక్టర్లను జైలుకు పంపిస్తామని బెదిరింపులకు పాల్పడుతున్న జగన్ రెడ్డి.. అదే బెస్ట్ మోడల్ అని సమర్థించిన ప్రధాన మంత్రి నరేంద్రమోదీని, కేంద్రమంత్రి అమిత్ షాను కూడా జైలుకు పంపిస్తామని ప్రకటించగలరా అని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత, జౌళి శాఖల మంత్రి ఎస్.సవిత సవాల్ విసిరారు. అకృత్యాలు, దౌర్జన్యాలు, బెదరింపులతో రాష్ట్రాభివృద్ధిని అడ్డుకోవడానికి చూస్తే సహించేది లేదని జగన్‌ను, వైసీపీ నేతలను మంత్రి హెచ్చరించారు. శ్రీసత్యసాయి జిల్లా పెనుకొండ తహసీల్దార్ కార్యాలయంలో నియోజకవర్గంలోని పెనుకొండ, రొద్దం, సోమందేపల్లి మండలాలకు చెందిన 607 మంది లబ్ధిదారులకు ఇంటి నివేశ స్థల ధ్రువీకరణ పత్రాలను మంత్రి సవిత శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె విలేకరులతో మాట్లాడారు. కూడు, గూడు, గుడ్డ నినాదంతో అన్న ఎన్టీఆర్ టీడీపీని ఏర్పాటు చేశారన్నారు. ఆయన స్ఫూర్తితో పాలన సాగిస్తున్న సీఎం చంద్రబాబునాయుడు 2029 నాటికి రాష్ట్రంలో పేదలందరికీ సొంతింటి కలను నెరవేర్చాలనే సంకల్పంతో పాలన సాగిస్తున్నారన్నారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నా సంక్షేమ పథకాలు అమలు చేయడంతో పాటు అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నామన్నారు. సూపర్ సిక్స్ పథకాలు విజయవంతంగా అమలు చేశామన్నారు. రాజధాని అమరావతి, పోలవరం ప్రాజెక్టు పనులు ముమ్మరంగా సాగుతున్నాయన్నారు. గ్రామాల్లో జాతీయ ఉపాధి హామీ పథకం కింద సీసీ రోడ్లు, కాలువలు నిర్మిస్తున్నామన్నారు.

**దిక్కుతోచక బెదిరింపులు**

సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని, సంక్షేమాన్ని చూసి జగన్ ఓర్వలేకపోతున్నాడని మంత్రి సవిత విమర్శించారు. ప్రజలు సైతం చంద్రబాబు పాలనకు జై కొడుతుండడంతో దిక్కుతోచక జగన్, వైసీపీ నాయకులు రప్పా...రప్పా... అంటూ బెదిరింపులకు పాల్పడుతున్నారన్నారు. మెడికల్ కాలేజీలను పీపీపీ మోడల్‌లో నిర్మించి, పేదలకు వైద్య విద్య, ఉచిత కార్పొరేట్ వైద్యం త్వరగా అందుబాటులోకి తీసుకురావాలని సీఎం చంద్రబాబు ఆశిస్తుంటే జగన్ అడ్డుకుంటున్నారన్నారు. పీపీపీ మోడల్‌లో వైద్య కళాశాలలు నిర్మించే కాంట్రాక్టర్లను జైలు పంపిస్తామని బెదిరిస్తున్నారని మండిపడ్డారు. వైద్య కళాశాలలను పీపీపీ మోడల్‌లో నిర్మించడానికి కేంద్ర ప్రభుత్వం మద్దతిచ్చిందని గుర్తుచేశారు. వైసీపీ నాయకుల, జగన్ బెదిరింపులకు రాష్ట్రంలో భయపడే వారెవరూ లేరని మంత్రి సవిత స్పష్టం చేశారు

**ఆ ఇళ్లు బాత్‌రూమ్‌లకు ఎక్కువ బెడ్‌రూమ్ లకు తక్కువ**

2014-19 మధ్య కాలంలో రాష్ట్రంలో పేదల సొంతింటి నిర్మాణానికి అప్పటి టీడీపీ ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేసిందని మంత్రి సవిత గుర్తు చేశారు. తరవాత అధికారంలోకి వచ్చిన జగన్ పేదల సొంతింటి కలను నిర్వీర్యం చేశారన్నారు. సెంటు స్థలంలో బాత్ రూమ్‌కు ఎక్కువ బెడ్ రూమ్ కు అన్నట్లుగా తక్కువ ఇళ్లను నిర్మించారన్నారు. ఆ ఐదేళ్లలో జరిగిన ఇళ్ల నిర్మాణాలకు బిల్లులు కూడా చెల్లించలేదన్నారు. 2024లో అధికారంలోకి వచ్చిన తమ ప్రభుత్వం జగన్ అర్థాంతరంగా నిలిపేసిన ఇళ్లను నిధులిచ్చి, గృహ ప్రవేశాలు చేయించిందన్నారు. జగనన్న ఇళ్ల పేరుతో భారీ దోపిడికి పాల్పడ్డారని మంత్రి సవిత విమర్శించారు.

**అర్హులందరికీ సొంతిళ్లు**

అంతకుముందు పెనుకొండ తహసీల్దార్ కార్యాలయంలో పెనుకొండ, రొద్దం, సోమందేపల్లి మండలాలకు చెందిన 607 మంది లబ్ధిదారులకు పొజిషన్ సర్టిఫికెట్లను మంత్రి సవిత పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, అర్హులైన పేదలందరి సొంతింటి కల నెరవేర్చుతామన్నారు. పట్టణాల్లో రెండు సెంట్లు, గ్రామాల్లో మూడు సెంట్లు పేదల ఇంటి కోసం కేటాయిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సగర కార్పొరేషన్ చైర్మన్ వెంకట రమణ, వివిధ కార్పొరేషన్ల డైరెక్టర్లు, ఆర్డీవో ఆనందరావు, మూడు మండలాల తహసీల్దార్లు, ఇతర అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వెలిగొండకు తొలి ప్రాధాన్యం

- 2026 నాటికి నీరందించడమే లక్ష్యం
- జలవనరుల శాఖ మంత్రి రామానాయుడు వెల్లడి
- అధికారులు, నిర్మాణసంస్థ ప్రతినిధులతో వీడియో కాన్ఫరెన్స్



అమరావతి (చైతన్యరథం): ప్రతిష్టాత్మక వెలిగొండ ప్రాజెక్టును పూర్తి చేసి 2026 నాటికి నీరు అందించడమే లక్ష్యమని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు వెల్లడించారు. ప్రకాశం జిల్లాలోని వెలిగొండ ప్రాజెక్ట్ పనుల పురోగతిపై ప్రాజెక్ట్ అధికారులు, నిర్మాణ ఏజెన్సీల ప్రతినిధులతో మంత్రి శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి.. 2026 జూన్ నాటికి లైనింగ్ పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. సీజన్ మొదలయ్యే నాటికి పనులన్నీ పూర్తవ్వాలన్నారు. 2026 జూన్ నాటికి టన్నెల్-2లో మిగిలిన లైనింగ్ పూర్తి చేసేందుకు అనుగుణంగా ప్రణాళికాబద్ధంగా పనులు చేయాలని ఆదేశించారు. టన్నెల్-2లో 7 కి.మీ లైనింగ్ పనులు చేయాల్సి ఉండగా, ఇప్పటికే 3.2 కి.మీ లైనింగ్ పనులు పూర్తయ్యాయని, మిగిలిన 3.6 కి.మీ లైనింగ్ పనులు 2026 జూన్ నాటికి పూర్తి చేసేలా లక్ష్యాన్ని నిర్దేశించారు. మొంథా తుఫాన్ కారణంగా టన్నెల్స్‌లోకి నీరు చేరడంతో నవంబర్ నెలలో లైనింగ్ పనులు నెమ్మదించాయన్నారు. నీరు తోడిన అనంతరం పనులు మొదలుపెట్టాక డిసెంబర్ నెలలో నిర్దేశించిన 456 మీటర్ల లక్ష్యానికి గానూ, ఇప్పటి వరకు 432 మీటర్ల లైనింగ్ పనులు పూర్తి చేశామని తెలిపారు. ప్రస్తుతం నాలుగు గ్యాంట్రీ క్రేన్‌లతో టన్నెల్-2 లైనింగ్ పనులు జరుగుతుండగా, వెంటనే మరో గ్యాంట్రీ క్రేన్ కూడా అందుబాటులోకి తీసుకురావాలన్నారు. తద్వారా లైనింగ్ పనులు నిర్దేశించుకున్న లక్ష్యానికి పూర్తయ్యేలా ఏర్పాట్లు చేయాలని ఏజెన్సీ ప్రతినిధులకు సూచించారు. టన్నెల్-2లో చిక్కుకొన్న టన్నెల్ బోరింగ్ మెషిన్ (టీబీఎం) తొలగించడానికి ఏర్పాటు చేసిన టెక్నికల్ కమిటీ నివేదికను ప్రభుత్వానికి అందజేసిందన్నారు. ఆ నివేదిక ప్రకారం, టన్నెల్-2 లో ఉన్న టీబీఎంను తొలగించడానికి చర్యలు తీసుకుంటామన్నారు. ఫీడర్ కెనాల్ లైనింగ్, రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులు వెంటనే మొదలుపెట్టి, సీజన్ ముగిసేలోగా పూర్తి చేయాలని అధికారులకు, నిర్మాణ ఏజెన్సీకి ఆదేశాలు జారీ చేశారు. ఈ సీజన్ లోనే వెలిగొండకు నీళ్ళు విడుదల చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచించారని, ఆయన ఆదేశాల మేరకు 2026 నాటికి వెలిగొండ పూర్తిచేయడమే లక్ష్యంగా నిరంతరం పర్యవేక్షణ చేస్తానని స్పష్టం చేశారు. ఈ సమీక్షలో జలవనరుల శాఖ సలహాదారు వెంకటేశ్వరరావు, ఈఎన్సీ నరసింహామూర్తి, ప్రాజెక్టు సీఈ శ్యాంప్రసాద్, ఎస్ఈ అబూతలేం, ఈఈలు, ఏజెన్సీ ప్రతినిధులు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ప్రజారోగ్యానికి ప్రథమ ప్రాధాన్యం

- ప్రభుత్వాసుపత్రుల్లో కార్పొరేట్ స్థాయి వైద్యసేవలు
- మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ఉద్ఘాటన
- నంద్యాల నియోజకవర్గంలో ప్రభుత్వాసుపత్రి ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి



నంద్యాల (చైతన్యరథం): సీఎం చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ప్రజారోగ్యానికి తొలి ప్రాధాన్యత ఇస్తోందని రోడ్లు, భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖల మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి తెలిపారు. నంద్యాల నియోజకవర్గం గోస్పాడు మండలం యాలూరులో నాబార్డ్ నిధులు రూ.5.33 కోట్లతో నిర్మించిన ప్రభుత్వాసుపత్రి ప్రారంభోత్సవంలో మంత్రి జనార్దన్ రెడ్డి పాల్గొన్నారు. సహచర మంత్రి ఎన్ఎండి ఫరూక్‌తో కలిసి నూతనంగా నిర్మించిన కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ ఒక్క నంద్యాల జిల్లాలోనే రూ.150 - 160 కోట్లతో హెల్త్ క్లినిక్‌లకు టెండర్లు పిలిచామన్నారు. ప్రభుత్వాసుపత్రుల్లో అందిస్తున్న వైద్య సదుపాయాలను ప్రజలందరూ వినియోగించుకోవాలన్నారు.

ప్రైవేట్ ఆస్పత్రుల్లో మెరుగైన వైద్యం అందుతుందనే భ్రమల్లో ప్రజలు ఉన్నారు. అందుకు దీటుగా ప్రభుత్వాసుపత్రుల్లో నేడు అత్యాధునిక వైద్య పరికరాలు, మెరుగైన మౌలిక సదుపాయాలు, నిపుణులైన డాక్టర్లతో వైద్యం అందిస్తున్నాం. గత పాలకులు కేవలం ఆస్పత్రులకు శంకుస్థాపనలు చేసి.. నిర్మించేశామని గొప్పలు చెప్పుకుంటున్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడంలో గత వైసీపీ ప్రభుత్వం విఫలమైంది. యాలూరులో హాస్పిటల్ నిర్మాణానికి స్థలం ఇచ్చిన దాతలకు.. గ్రామస్థుల తరపున అభినందనలు. వారివల్లే ఈ ఆసుపత్రి నిర్మాణం సాధ్యమైంది. చుట్టుపక్కల గ్రామాలకు కేంద్రంగా ఉన్న యాలూరులో 30 పడకల ఆసుపత్రి నిర్మించడం స్థానికులకు ఎంతో ఉపయోగకరం. ఏదైనా ప్రాణాపాయస్థితి, అనారోగ్యం కారణంగా వైద్య సదుపాయం కోసం గతంలో నంద్యాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఉండేది. నేడు కూటమి ప్రభుత్వంలో యాలూరులో 30 పడకల ప్రభుత్వాసుపత్రి ప్రారంభోత్సవంలో పాల్గొనడం సంతోషకరం. నిరుపేదల ఆరోగ్యం పట్ల కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోంది. నిరుపేదలు వెళ్లే ప్రభుత్వ ఆసుపత్రుల్లో అన్ని రకాల మౌలిక సదుపాయాల కల్పన, మెరుగైన వైద్య సదుపాయాలపై దృష్టి పెట్టాం. ప్రజల ఆరోగ్యానికి కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోంది. ప్రజలు ఆహార నియమాలతో పాటు, ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలని మంత్రి జనార్దన్ రెడ్డి హితవు పలికారు. ఈ కార్యక్రమంలో నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి, జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియా, మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు మంత్రులు, నేతలకు హాస్పిటల్ వైద్యులు, సిబ్బంది, కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు ఘనస్వాగతం పలికారు.

## ప్రభుత్వాసుపత్రుల్లో కార్పొరేట్ స్థాయి వైద్యం

- పేదల ఆరోగ్యంపై సీఎం చంద్రబాబు ప్రత్యేక శ్రద్ధ
- మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి



తూర్పు నాయుడుపాలెం (చైతన్యరథం): ప్రభుత్వ ఆసుపత్రుల్లో పేదలకు కార్పొరేట్ స్థాయి వైద్యం అందించేలా కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టిందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి తెలిపారు. శుక్రవారం ప్రకాశం జిల్లా టంగుటూరు మండలం తూర్పునాయుడుపాలెంలోని క్యాంప్ కార్యాలయంలో జిల్లా వైద్య శాఖ అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఒంగోలు రిమ్స్‌లో నీటి సరఫరా, ఎలక్ట్రిక్ మరమ్మత్తు పనులను మంత్రి అడిగి తెలుసుకున్నారు. కొండపి ప్రభుత్వాసుపత్రిలో డయాలసిస్ యూనిట్, ఐపీ బ్లాక్, మెయిన్ గేట్ నిర్మాణ పనులపైనా మంత్రి చర్చించారు. వీలైనంత త్వరగా పనులు పూర్తి చేయాలన్నారు. సింగరాయకొండలో నిర్మించనున్న ఆయుష్ భవనాలకు మంత్రి స్థలాన్ని ఎంపిక చేశారు. నిర్మాణ పనులు వెంటనే ప్రారంభించి త్వరగా వీటిని ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను మంత్రి డా. స్వామి ఆదేశించారు.

## మార్చి 1 నాటికి కలెక్టరేట్ భవనం సిద్ధం కావాలి

● రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఆదేశం



శ్రీకాకుళం (చైతన్యరథం): మార్చి 1వ తేదీ నాటికి నూతన సమీకృత కలెక్టరేట్ నిర్మాణాన్ని పూర్తిచేసి, ప్రారంభానికి సిద్ధం చేయాలని మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఆదేశించారు. కలెక్టరేట్ ప్రాంగణంలో నిర్మిస్తున్న సమీకృత కలెక్టరేట్ భవన నిర్మాణ పనులను ఆయన మంత్రి శుక్రవారం స్వయంగా పరిశీలించారు. పనుల పురోగతిని క్షుణ్ణంగా పరిశీలించిన ఆయన, నాణ్యత ప్రమాణాల విషయంలో ఏమాత్రం రాజీ పడకూడదని స్పష్టం చేశారు. వచ్చే ఏడాది మార్చి ఒకటో తేదీలోగా భవనాన్ని పూర్తిస్థాయిలో సిద్ధం చేయాలని అధికారులను, గుత్తేదారులను మంత్రి ఆదేశించారు. నిర్ణీత గడువులోగా పనులు పూర్తి చేసి భవనాన్ని అందుబాటులోకి తీసుకురావాలని ఈ సందర్భంగా ఆయన దిశానిర్దేశం చేశారు. నిర్మాణ స్థితిగతులపై జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్‌తో మంత్రి అచ్చెన్నాయుడు సమీక్ష నిర్వహించారు. విభాగాల వారీగా జరుగుతున్న పనుల వివరాలను కలెక్టర్‌ను అడిగి తెలుసుకున్నారు. భవనానికి అనుబంధంగా ఉండాల్సిన రహదారులు, ఇతర మౌలిక సదుపాయాల పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని మంత్రి సూచించారు. పనుల పర్యవేక్షణ కోసం రోడ్లు- భవనాల శాఖ నుంచి ఒక కార్యనిర్వాహక ఇంజనీర్ (డీఈ) స్థాయి అధికారిని ప్రత్యేకంగా నియమించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జేసీ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, జిల్లాలోని పలు శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## గిరిజన సంప్రదాయ సంబరాల్లో “కందికొత్తలు” పాల్గొన్న ప్రభుత్వ విప్



కురుపాం (చైతన్యరథం): మన్యం జిల్లా, కురుపాం నియోజకవర్గం, గుమ్మలక్ష్మీపురం మండలం తాడికొండ గ్రామంలో శుక్రవారం నాడు అంగరంగ వైభవంగా నిర్వహించిన గిరిజనుల సంప్రదాయ పండుగ కందికొత్తలు వేడుకల్లో ప్రభుత్వ విప్ కురుపాం శాసనసభ్యురాలు తోయక జగదీశ్వరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముందుగా ఇరిడి గ్రామ సమీపంలో వెలసిన కోరికలు తీర్చే కల్యవల్లి శ్రీ శ్రీ శ్రీ కప్పరమ్మ తల్లిని కుటుంబ సమేతంగా దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం తాడికొండ గ్రామంలో జరుగుతున్న కందికొత్తలు పండుగ సంబరాల్లో పాల్గొన్నారు. ఈ పండుగకు తాడికొండతో పాటు చుట్టుపక్కల గ్రామాల నుంచి పెద్ద ఎత్తున ప్రజలు తరలివచ్చి సంబరాల్లో పాల్గొన్నారు. గిరిజన సంప్రదాయానికి ప్రతీకగా నిలిచిన కందికొత్తలు పండుగను ప్రతి ఏట డిసెంబర్ చివరి వారంలో నిర్వహించడం ఆనవాయితీ. కొండ పోడులో సాగుచేసిన కందులు, జొన్నలు, రాగులు, కొర్రలు, వరి వంటి కొత్త పంటలను ముందుగా గిరిజన దేవతలైన గొడ్డలమ్మ, సతరమ్మలకు నైవేద్యంగా సమర్పించిన అనంతరం మాత్రమే వాటిని ఆహారంగా స్వీకరించే సంప్రదాయం ఈ పండుగకు ప్రత్యేకత. పండుగ పూర్తయ్యే వరకు కొత్త పంటను ఆహారంగా తీసుకోరు. గిరిజన సాంప్రదాయాలు, సాంస్కృతి పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని ఎమ్మెల్యే ఈ సందర్భంగా అన్నారు. కందికొత్తలు సందర్భంగా ఎమ్మెల్యే మహిళలతో కలిసి సంప్రదాయ దింసా నృత్యం చేస్తూ సంబరాల్లో పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతర కృషి




పెందుర్తి (చైతన్యరథం): ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్, మాజీ ఎమ్మెల్యే గండి బాబ్జీ వ్యాఖ్యానించారు. శుక్రవారం పరవాడ టీడీపీ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్‌లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి పెద్దఎత్తున అర్జీలు స్వీకరించారు. అర్జీలపై పూర్తిస్థాయిలో సమీక్షించిన ఆయన... సత్వరం పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

తాము స్వీకరించిన అర్జీలలో ఎక్కువ శాతం రెవెన్యూకు సంబంధించిన సమస్యలే ఉన్నాయని, గత ప్రభుత్వం ప్రజల భూములను దోచుకునేందుకు రెవెన్యూ సమస్యలను సృష్టించిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రెవెన్యూ సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తుందన్నారు. ప్రజా సమస్యలను పరిష్కరిస్తామని గండి బాబ్జీ తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నియోజకవర్గంపై ప్రత్యేక దృష్టి సారించండి : ఎమ్మెల్యే శిరీషాదేవి

రంపచోడవరం (చైతన్యరథం): టెండర్ వర్కులపై ప్రత్యేక దృష్టి పెట్టి మా నియోజకవర్గానికి మేలు చేయాలని రాష్ట్ర పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావును రంపచోడవరం ఎమ్మెల్యే, రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్ పర్సన్ మిరియాల శిరీషాదేవి కోరారు. విశాఖపట్నం ఆయన కార్యాలయంలో శుక్రవారం ఆమె మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమె నియోజకవర్గంలోని పలు సమస్యలపై వివరించారు. ప్రాముఖ్యంగా టెండర్ పనుల వలన నియోజకవర్గంలో చాలా ఇబ్బందిగా ఉందన్నారు. పార్టీని నమ్ముకుని ఉన్నవారికి బలోపేతం చేసే విధంగా మా నియోజకవర్గంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు. రంపచోడవరం నియోజకవర్గానికి ఒకసారి రావాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రపార్టీ దృష్టిలో పెడతానని పేర్కొన్నారు. ఇక్కడ నెలకొన్న సమస్యలను సాధ్యమైనంత త్వరగా పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు మఠం విజయ్ భాస్కర్ తదితరులు ఉన్నారు.



## మైనార్టీ వర్గాల అభ్యున్నతే కూటమి ప్రభుత్వ లక్ష్యం



విశాఖపట్నం (చైతన్యరథం): మైనార్టీ వర్గాల అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్‌గా టీడీపీ నిలుస్తుందని మాజీ శాసనమండలి సభ్యులు దువ్వారపు రామారావు వ్యాఖ్యానించారు. గత గురువారం విశాఖపట్నంలో విశాఖ పార్లమెంట్ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి జాన్ జయరాజు ఆధ్వర్యంలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కేక్ కట్ చేసి క్రైస్తవులకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం విశాఖ పార్లమెంట్ ఉత్తర నియోజకవర్గం 45 వ వార్డు వాసుదేవ్ నగర్ చర్చ్‌లో ఘనంగా నిర్వహించిన క్రిస్మస్ వేడుకలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర శెట్టిబలిజ వెల్ఫేర్ మరియు డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ అనసూరి మధుసూదనరావు మాట్లాడుతూ... తెలుగుదేశం పార్టీ పాలనలోనే అన్ని మతాలకు సమాన గౌరవం, మైనారిటీ వర్గాలకు భద్రత, సంక్షేమం లభిస్తుందనే విషయం ప్రజలకు స్పష్టంగా కనిపిస్తోందన్నారు. క్రిస్మస్ పండుగ ద్వారా ప్రేమ, త్యాగం, మానవత్వం అనే విలువలు సమాజంలో బలపడతాయని, యేసుక్రీస్తు బోధనలు నేటి రాజకీయ, సామాజిక జీవితానికి మార్గదర్శకమని పేర్కొన్నారు. ఉత్తర నియోజకవర్గంలో అన్ని వర్గాల ప్రజల అభివృద్ధే తమ లక్ష్యమని, మైనారిటీ వర్గాల సంక్షేమానికి తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ ముందుంటుందని స్పష్టం చేశారు. మతాల మధ్య చిచ్చు పెట్టే రాజకీయాలకు తాము పూర్తిగా వ్యతిరేకమని, ప్రజల మధ్య ఐక్యతే తమ రాజకీయ దృక్పథమని గట్టి స్వరంతో ప్రకటించారు. రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నాయకత్వంలో తెలుగుదేశం పార్టీ తీసుకుంటున్న నిర్ణయాలకు ప్రజల మద్దతు మరింత పెరుగుతోందని, ప్రతి వర్గానికీ న్యాయం చేయడమే పార్టీ లక్ష్యమని తెలిపారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వ ప్రాధాన్యత



నరసన్నపేట (చైతన్యరథం): ప్రజల సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వ ప్రాధాన్యతనిస్తుందని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి వ్యాఖ్యానించారు. శుక్రవారం పోలాకి మండలం, కత్తిరివానిపేట క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి ప్రజా దర్బార్ నిర్వహించి, ప్రజల నుండి వినతులను స్వీకరించారు. నియోజకవర్గ నలుమూలల నుండి వచ్చిన ప్రజలు తమ వ్యక్తిగత సమస్యలను, గ్రామాల సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రజల వినతులను సావధానంగా విని, వాటిని తక్షణమే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఫోన్లో ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల ముంగిటకే పాలనను తీసుకువెళ్లి, ప్రతి ఒక్కరికీ న్యాయం చేయడమే మా కూటమి ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్లు, ఎంపీటీసీ సభ్యులు,ఇతర ప్రజాప్రతినిధులు మరియు కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజాదర్బార్ : ఎమ్మెల్యే జీఎంఆర్



పాతపట్నం (చైతన్యరథం): నియోజకవర్గం కేంద్ర కార్యాలయంలో ప్రజా సమస్యలపై పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు శనివారం నాడు ప్రజల నుండి ప్రజా సమస్యలు తెలుసుకునేందుకు “ప్రజా దర్బార్ “ నిర్వహించారు. పాతపట్నం నియోజకవర్గం రాజకీయ చరిత్రలో లేని విధంగా ఎమ్మెల్యే ఎంజీఆర్ ఈ కార్యక్రమం నిర్వహించడం పట్ల అన్ని వర్గాల ప్రజలు పార్టీలకు అతీతంగా పార్టీ రహితంగా “ప్రజా దర్బార్” నిర్వహించడం పట్ల ప్రజల నుండి హర్షాద్వి రేఖలు వచ్చాయి. గత ప్రభుత్వ పాలనలో ప్రజా సమస్యలు గాలికి విడిచిపెట్టడంతో ప్రజా సమస్యలు ఎక్కడ వేసిన గొంగలి అక్కడే ఉన్న చందంగా ఉన్నాయి. ఈ తరుణంలో ప్రజా సమస్యలు తెలుసుకునేందుకు ప్రయత్నించిన ఎమ్మెల్యే ఎంజీఆర్ కృషి పట్ల పలువురు అభినందించారు. ముఖ్యంగా కార్యాలయంలో “ప్రజా దర్బార్”కు వచ్చిన ఫిర్యాదులలో భూ వివాదాలు రెవెన్యూలతో పాటు రహదారుల సమస్యలు, విద్యుత్ కోతలు, తాగునీటి సమస్యలు, ప్రధాన సమస్యలే ఎమ్మెల్యే దృష్టికి వచ్చాయి. దీనితోపాటు రేషన్ కార్డులు కావాలని పింఛనులు కావాలని, ఇల్లు స్థలాలు కావాలని, గృహ నిర్మాణాలు చేపట్టాలని, వృద్ధులు వికలాంగులు, వితంతువులు.. వ్యక్తిగత ఫిర్యాదులు కూడా వచ్చాయి. గత పాలనలో పాలకులు పాలనపై దృష్టి సాధించక సమస్యలు కుప్పలు తెప్పలుగా పేరుకుపోవడంతో ప్రభుత్వం మారడంతో స్వచ్ఛందంగా ప్రజలు ముందుకు వచ్చి అనేక సమస్యలు సామాజిక సాంఘిక సమస్యలపై స్పందించి ఫిర్యాదులు ఇవ్వడం జరిగింది.ఆయా శాఖలకు సంబంధించిన అధికారులు “ప్రజా దర్బార్”కు హాజరై ఆయా వినతులు, అందుకోవడంతో నాటి జన్మభూమి కార్యక్రమాలు. మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం వ్యవస్థాపకులు స్వర్గీయ ఎన్టీఆర్, మొట్టమొదటిసారిగా, ప్రజల వద్దకు పాలన జ్ఞాపకము వస్తుందని. ప్రజాదర్బార్”లో ఆయా రెవిన్యూ, విద్యుత్ శాఖ, ఆరోగ్యశాఖ, ఐటీడీఏ, ఐసిడిఎస్, మండల పరిషత్తు, పంచాయితీరాజ్, ఆర్డబ్ల్యూఎస్, పలు శాఖల అధికారులు, అనధికారులు పాల్గొన్నారు.

# రెవెన్యూ సమస్యల పరిష్కారానికి కృషి : ఎమ్మెల్యే ముప్పిడి



కొవ్వూరు (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ప్రజా దర్బార్ (గ్రీవెన్స్) నిర్వహించిన కొవ్వూరు నియోజకవర్గం శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజలు పలు సమస్యలతో 10 వినతి పత్రాలను అందించారు. పింఛన్లు కొరకు, రెవిన్యూ సమస్యలుపై ఇచ్చిన వారి సమస్యల తక్షణ పరిష్కారం దిశగా సంబంధిత అధికారులకు ఫోన్ చేసిన ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో టుమెన్ కమిటీ సభ్యులు జొన్నలగడ్డ సుబ్బరాయ చౌదరి, కంఠమణి రామకృష్ణ, మద్దిపట్ల శివరామ కృష్ణ, సూరపని చిన్ని, వేమగిరి వెంకట్రావు,

# ఇచ్చిన హామీలను అమలు చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదే



కాకినాడ (చైతన్యరథం): ఇచ్చిన హామీలను అమలు చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనని కాకినాడ రూరల్ నియోజకవర్గ కో ఆర్డినేటర్ కటకంశెట్టి వెంకట ప్రభాకర్ వ్యాఖ్యానించారు. ప్రజా సమ్యల పరిష్కారమే లక్ష్యంగా ఏర్పాటు చేసిన ప్రజా దర్బార్ నిర్వహించడం జరిగిందని అధిక భాగం రెవెన్యూ సమస్యలు వచ్చాయని వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. శుక్రవారం కరప మండలం పెనుగుదురు గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో నియోజకవర్గం కో ఆర్డినేటర్ కటకంశెట్టి వెంకట ప్రభాకర్ (బాబి) ఆధ్వర్యంలో, రూరల్ ఎమ్మెల్యే పంతం వెంకటేశ్వరరావు (నానాజీ) ముఖ్య అతిథులుగా ప్రజా దర్బార్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ప్రజల కష్టసుఖాలను నేరుగా వినేందుకు ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమం జనం మధ్య మంచి స్పందన తెచ్చుకుంది. 156 అర్జీలు వచ్చాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పంతం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వం ఎప్పుడూ ప్రజల సంక్షేమానికే పెద్దపీట వేస్తుందని, ప్రజల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలనే ఉద్దేశంతోనే ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. "ప్రజల దగ్గరికి ప్రభుత్వం రావాలని అదే మా నినాదం" అని స్పష్టం చేశారు. కో-కో ఆర్డినేటర్ కటకంశెట్టి వెంకట ప్రభాకర్ (బాబి) మాట్లాడుతూ ప్రజా దర్బార్‌లో ప్రజల నుంచి అనేక సమస్యలు వచ్చాయని తెలిపారు.

# జగన్ పాపాల ఫలితమే ప్రజల్ని పీడిస్తున్న భూ సమస్యలు : ప్రత్తిపాటి

- ఏడాదిన్నరైనా రెవెన్యూ సమస్యలు పరిష్కారం కావడం లేదంటే.. జగన్ ఏస్థాయిలో చిక్కులు పెట్టాడో అర్థం చేసుకోవచ్చు



చిలకలూరిపేట (చైతన్యరథం): జగన్ పాపాల పాలన ఫలితమే ప్రజల్ని పట్టి పీడిస్తున్న రెవెన్యూ, ఇతర భూ సమస్యలని, వాటి పరిష్కారంపై ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి పెట్టారని, ప్రజాసమస్యల పరిష్కార వేదిక (ప్రజాదర్బార్)లో భూ వివాదాలకు సంబంధించి ప్రత్యేక సెల్ ఏర్పాటుచేయాలని సూచించారని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లా రావు తెలిపారు. శుక్రవారం ఆయన స్థానిక క్యాంపు కార్యాలయంలో ప్రజాదర్బార్ నిర్వహించి, ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి, మీడియాతో మాట్లాడారు.

**ప్రజల ఆస్తుల జోలికి పోయినందుకే జగన్ ఇంటికిపోయాడు..**

సర్వేనంబర్లు, రికార్డుల తారుమారుతో ప్రజలకు చెందిన తాతముత్తాతల కాలం నాటి ఆస్తుల జోలికి పోయినందుకే జగన్ ఇంటికి పోయాడన్నారు. ప్రభుత్వ ఆస్తుల్ని దిగమింగింది కాక.. ప్రజల ఆస్తుల్ని కాజేసే ప్రయత్నంలో, జగన్ రాష్ట్రంలోని భూముల హద్దులు, సర్వేరాళ్లు, పాస్ పుస్తకాల మార్పులతో తప్పులమీద తప్పులు చేయించాడన్నారు. ఒకసారి ఒకరిపేరుపై నమోదైన ఆస్తిని తిరిగి మార్చాలంటే చాలా జటిలమని, ఏడాదిన్నర అయినా జగన్ సృష్టించిన సమస్యలు పరిష్కారం కాలేదంటే, రెవెన్యూ వివాదాల తీవ్రతను అర్థం చేసుకోవచ్చన్నారు. రెవెన్యూ సంబంధిత సమస్యల పరిష్కారంపై జిల్లా కలెక్టర్ కూడా బాధ్యతాయుతంగా పరిష్కరించే దిశగా యంత్రాంగానికి మార్గనిర్దేశం చేస్తున్నట్టు ప్రత్తిపాటి చెప్పారు.

**టిడ్కో సముదాయంలోనే రేషన్, పింఛన్ల పంపిణీ.. వైద్యసేవలు**

టిడ్కో గృహ సముదాయంలోని 4,512 ఇళ్లల్లో 3వేలకు పైగా కుటుంబాలు నివాసముంటున్నాయని, గతంలో ఎలక్ట్రానిక్ విధానంలో గృహాల కేటాయింపు జరిగినందున, ఎక్కువ మంది పైన ఉండటానికి ఇప్పుడు విముఖత చూపుతున్నారని ప్రత్తిపాటి పేర్కొన్నారు.

**డ్వాక్రా, మెప్మా సంఘాల సొమ్ము కాజేసిన వారు తిరిగి చెల్లించాల్సిందే**

స్వయం సహాయక సంఘాల్లోని (డ్వాక్రా, మెప్మా సంఘాలు) సభ్యులకే తెలియకుండా జగన్ ప్రభుత్వంలో జరిగిన మోసాల్ని ఉపేక్షించేది లేదని, అక్రమంగా డబ్బు కాజేసిన ప్రతి ఒక్కరినుంచి సొమ్ము రికవరీ చేయిస్తామని ప్రత్తిపాటి స్పష్టంచేశారు. సమస్య తీవ్రతను కలెక్టర్ ఇప్పటికే ముఖ్యమంత్రికి తెలియచేశారని, మహిళలకు తెలియకుండా డబ్బు కాజేసినవారు, తప్పు గ్రహించి సొమ్ము తిరిగి చెల్లించడం వారికే మంచిదని ప్రత్తిపాటి హెచ్చరించారు.

**అవినీతి మంత్రి రియల్ దందా.. ప్రజల్ని రోడ్లపాలు చేసింది**

గత ప్రభుత్వంలో ప్రాతినిధ్యం వహించిన అవినీతి మంత్రి, ఆమె బంధువులు, అనుచరులు భూములపై గీతలు గీసి, లేఅవుట్ల పేరుతో ప్రజల్ని నిలువునా వంచించారని ప్రత్తిపాటి తెలిపారు.

# ఫుడ్ ఫెస్టివల్‌ను సందర్శించిన ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు



మధురవాడ (చైతన్యరథం): మధురవాడ శిల్పారామంలో ఏర్పాటు చేసిన ఫుడ్ ఫెస్టివల్‌ను భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు గురువారం సందర్శించారు. వివిధ స్టాల్స్ దగ్గర ఆగి ఆయా స్పెషల్స్ వివరాలు తెలుసుకున్నారు. ఫుడ్ స్టాల్స్ నిర్వాహకుల కోరిక మేరకు పదార్థాలను రుచి చూశారు. ఫుడ్ ఫెస్టివల్ కు వచ్చేవారికి నాణ్యమైన పదార్థాలను అందించాలని సూచించారు.

**ప్రజలకు రాజ్యాంగం కల్పించిన హక్కులను పరిరక్షించడం**
**తెలుగుదేశం పార్టీ పవిత్ర కర్తవ్యం**

# అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలి : ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్

- రాజమహేంద్రవరం 11వ డివిజన్‌లో అభివృద్ధి పనులు పర్యవేక్షణ



రాజమహేంద్రవరం (చైతన్యరథం): అభివృద్ధి పనుల్లో ఖచ్చితంగా నాణ్యత ప్రమాణాలు పాటించాలని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ నగర పాలక సంస్థ అధికారులు, కాంట్రాక్టర్లకు సూచించారు. స్థానిక 11వ డివిజన్‌లోని వీరేశలింగం పార్కు వద్ద చేపట్టిన సీసీ రోడ్డు పున నిర్మాణం పనులను నాయకులతో కలిసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధే ప్రధాన ధ్యేయంగా తాము పని చేయడం జరుగుతోందన్నారు. అధికారంలోకి వచ్చిన మొదటి రోజు నుంచే నగరంలోని సమస్యలపై దృష్టి పెట్టి ఒక్కొక్కటిగా పరిష్కరిస్తూ వస్తున్నామన్నారు. గత పాలకులు వారి పాలనలో ఐదేళ్ల పాటు మిగిల్చిన ప్రజా సమస్యలను ఇప్పుడు తాము పరిష్కరించడం జరుగుతోందన్నారు. నగరం ఇంతటి అధ్వాన్నంగా మారేందుకు గత పాలకుల నిర్లక్ష్యం ధోరణే కారణమన్నారు. ప్రజలు నివసించే ప్రాంతాలను పక్కన పెట్టేసి డివైడర్లు వేసి వాటికి రాళ్లు అంటించి ప్రధాన రహదారులను ఇరుకుగా చేసి వదిలేశారన్నారు. వారి అనాలోచిత పనులు కారణంగా ప్రజలు, ఆయా మార్గాల్లో రాకపోకలు సాగించే ప్రయాణికులు ప్రస్తుతం ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి అధికారంలోకి వచ్చిన మొదటి రోజు నుంచే శివారు ప్రాంతాలు, ప్రధాన రోడ్లకు అనుకుని ఉండే నివాస ప్రాంతాలకు వెళ్లే రోడ్లపై దృష్టి పెట్టి అభివృద్ధి చేయడం జరుగుతోందన్నారు. అవసరమైన ప్రతి చోట సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం శరవేగంగా జరుగుతున్నాయన్నారు. కూటమి అధికారంలోకి వచ్చిన ఈ 18 నెలల్లోనే రాజమహేంద్రవరం సిటీ నియోజకవర్గంలో సుమారు రూ. 290 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందన్నారు. 2027 పుష్కరాలను పురస్కరించుకుని నగరంలోని వివిధ దేవాలయాలు, ధార్మిక సంస్థల అభివృద్ధికి సుమారు రూ. 10 కోట్లు మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు విడుదల చేయడం శుభపరిణామమన్నారు. డివిజన్ ఇన్‌ఛార్జ్ కంటిపూడి రాజేంద్రప్రసాద్ పర్యవేక్షణలో జరిగిన ఈ పర్యటనలో గౌతమి జీవకారుణ్య సంఘం ఛైర్మన్ వర్రే శ్రీనివాసరావు, నాయకులు గొంగాడ సురేష్, కడలి రామకృష్ణ, రేగేటి సూరిబాబు, అట్టాడ రవి, సాయితేజ తదితరులు ఎమ్మెల్యే వెంట ఉన్నారు.

# ప్రజా సమస్యలకు తక్షణ పరిష్కారం చూపడమే లక్ష్యంగా ప్రజాదర్బార్

- కాకినాడ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు



కాకినాడ (చైతన్యరథం): ప్రజల సమస్యలకు తక్షణ పరిష్కారం చూపడమే లక్ష్యంగా కాకినాడ నగరంలో ప్రజా సమస్యల పరిష్కార వేదికగా ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం జగన్నాథపురం ఎన్టీఆర్ నగర్ సర్వేపల్లి రాధాకృష్ణ మున్సిపల్ స్కూల్ ప్రాంగణంలో 19, 20, 21, 22 డివిజన్లకు, మధ్యాహ్నం 3 గంటల నుంచి జగన్నాధపురం అన్నమాఘాటి బాలయోగి మున్సిపల్ స్కూల్ ప్రాంగణంలో 23, 24, 25, 26 డివిజన్లకు సంబంధించిన ప్రజాదర్బార్ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నగరపాలక సంస్థ ఇన్‌ఛార్జ్ కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథిగా కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు పాల్గొన్నారు. ఎమ్మెల్యే సమక్షంలో ఆయా డివిజన్లకు చెందిన ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి తమ సమస్యలను అర్జీల రూపంలో సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వనమాడి కొండబాబు మాట్లాడుతూ... "ప్రజల వద్దకే అధికారులతో వెళ్లి సమస్యలను విని, వాటిని పరిష్కరించడమే ప్రజా దర్బార్ ప్రధాన ఉద్దేశ్యం" అని, గత ప్రభుత్వంలో ఇళ్ల పట్టాలు ఇచ్చి స్థలాలు చూపించని అంశంపై అనేక అర్జీలు అందుతున్నాయని, ఈ విషయమై త్వరలో అధికారులతో సమావేశం నిర్వహించి, పటవల వేమగిరి స్థలాలను సందర్శించి ఎంతమందికి పట్టాలు ఇచ్చారో ఒక నిర్ణయానికి రావడం జరుగుతుందని, అలాగే ఈ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ప్రతి కుటుంబానికి న్యాయం చేయడం జరుగుతుందని, ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కాకినాడ నగరాన్ని గంజాయి రహిత, రౌడీల రహిత నగరంగా తీర్చిదిద్దేందుకు కఠిన చర్యలు కొనసాగుతున్నాయని ఎమ్మెల్యే కొండబాబు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ కే. శ్రీనివాస్, డీఈ ఆదినారాయణ, కనకారావు, ఏసీపీ శ్రీధర్, టిపిఆర్‌ఓ శైలజ, కార్పొరేషన్ సెక్రటరీ లక్ష్మి, స్థానిక నాయకులు గొరుసు వెంకట దుర్గారావు, గెద్దం పూర్ణ చంద్రశేఖర రావు, చింతపల్లి తాతారావు, పాలిక నాని, పసగడుగుల శేషగిరిరావు, మేడిశెట్టి ఈశ్వరరావు, ఆకుల జాన్ వెస్లీ, సంఘాని నాగూర్, బూడి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## నేటి తరం రాజకీయ నాయకులకు వాజ్‌పాయి జీవితం ఆదర్శనీయం : ఎమ్మెల్యే యర్లగడ్డ



గన్నవరం (చైతన్యరథం): సుదీర్ఘ రాజకీయ జీవితంలో విలువలతో కూడిన రాజకీయం చేసిన వాజ్ పాయ్ లాంటి మహానుభావుడిని నేటి తరం రాజకీయ నాయకులు ఆదర్శంగా తీసుకోవాలని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు సూచించారు.. మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్పాయ్ శత జయంతి ఉత్సవాలు, భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు చిగురుపాటి కుమార్‌స్వామి జన్మదినోత్సవాన్ని బిజెపి ఆధ్వర్యంలో రోటరీ ఆడిటోరియంలో శుక్రవారం ఉదయం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే వెంకట్రావు మాట్లాడుతూ... తొలిసారి ప్రధానిగా పదవి చేపట్టిన వాజ్పేయి పార్లమెంటులో బల నిరూపణ సమయంలో కాంగ్రెస్ పార్టీ చేసిన కుట్రల వల్ల ఒక ఓటుతో పదవిని కోల్పోయారని గుర్తు చేశారు. ఆనాడు వాజపేయి నైతిక, రాజకీయ విలువలు కట్టుబడి 13 రోజులు ప్రధాని గా పనిచేసి పదవిని వదులుకున్నారని తెలిపారు. ఆనాటి వాజ్‌పాయి త్యాగం నేడు దేశవ్యాప్తంగా బిజెపి జైత్రయాత్రకు పునాదిగా యార్లగడ్డ పేర్కొన్నారు. సుదీర్ఘకాలం రాజకీయాల్లో ఉన్న ఉన్న వాజ్‌పామ్‌ను వాక్చాతుర్యంతో అందరినీ మెప్పించేవారని ప్రత్యర్థి పార్టీల్లోనూ ఆయనకు అభిమానులు ఉండటం విశేషమన్నారు. దేశ ప్రధానిగా ప్రోఖ్రాన్ అణు పరీక్ష నిర్వహించడం ద్వారా మన దేశ అణు సత్తాని ప్రపంచానికి చాటి చెప్పడంతో పాటు మన దేశరక్షణ వ్యవస్థను బలోపేతం చేశారని కొనియాడారు. వాజపాయ్ వివాదరహితుడుగాను, అవినీతి మచ్చలేని నాయకుడిగా చివరి వరకు కొనసాగారని ఆయన జీవిత చరిత్ర ను దేశవ్యాప్తంగా పాఠశాల స్థాయిలో విద్యార్థులకు తెలిసేలా పాఠ్యపుస్తకంగా చేర్చాలని కేంద్ర ప్రభుత్వానికి ఈ సందర్భంగా యార్లగడ్డ విజ్ఞప్తి చేశారు. వాజ్పేయి జయంతి సందర్భంగా పాఠశాల విద్యార్థులకు నిర్వహించిన పలు పోటీల్లో విజేతలకు యార్లగడ్డ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గన్నవరం ఏఎంసీ చైర్మన్ గూడవల్లి నరసింహారావు, మండల టిడిపి అధ్యక్షులు గూడపాటి తులసి మోహన్, కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నాదెండ్ల మోహన్, బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి షేక్ బాజీ, ఏఎంసీ డైరెక్టర్ కానూరు శేషు మాధవి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాసమస్యల పరిష్కారం కోసం శనివారం ప్రజాదర్బార్

◆ ప్రకటించిన ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ కార్యాలయం



వినుకొండ (చైతన్యరథం): నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారానికై శనివారం ప్రభుత్వ చీఫ్ విప్ కార్యాలయంలో 'ప్రజాదర్బార్' నిర్వహిస్తున్నట్లు కార్యాలయ వర్గాలు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపాయి. ప్రజా దర్బార్‌కు ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు జీవి ఆంజనేయులు ముఖ్య అతిథులుగా హాజరవుతున్నట్లు తెలిపారు. ఉదయం 09.30 గంటల నుంచి మధ్యాహ్నం 01:00 గంట వరకు ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తారని వెల్లడించారు. ఈ సందర్భంగా సమస్యలు ఉన్నవారు నేరుగా చీఫ్ విప్ జీవీని కలిసి సమస్యలు వివరించవచ్చని ఆయన కార్యాలయ ప్రతినిధులు సూచించారు. వినుకొండ పట్టణంతో పాటు నియోజకవర్గంలోని 5మండలాల నుంచి ప్రజలు ప్రజాదర్బార్‌కు తరలివచ్చి ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రతి ఒక్కరి వద్ద విజ్ఞాపన పత్రాలు చీఫ్ విప్ జీవి స్వయంగా స్వీకరించి సాధ్యమైనంత మేరకు తక్షణమే పరిష్కారాలు చూపిస్తారని పేర్కొన్నారు. మిగిలిన వాటికి వినతుల ద్వారా వచ్చే సమస్యలు ఇక్కడి నుంచే విభాగాల వారీగా విభజించి సంబంధిత శాఖలకు పంపి పరిష్కారానికి కృషి చేస్తారన్నారు.

## సమస్యల పరిష్కారమే ప్రజాదర్బార్ లక్ష్యం



బాపట్ల (చైతన్యరథం): ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా స్వీకరించిన అర్జీలను వెంటనే పరిశీలించి పరిష్కరించేందుకే ప్రతి శుక్రవారం ప్రజాదర్బార్‌ను నిర్వహిస్తున్నామని నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ వ్యాఖ్యానించారు. పట్టణం మున్సిపల్ కార్యాలయ ప్రాంగణంలో నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ – సీఏపీపీ (పీ-4) కార్యాలయంలో ప్రజా దర్బార్ (గ్రీవెన్స్ కార్యక్రమం నిర్వహించారు. ప్రజల వద్ద నుండి పిర్యాదులు, వినతులు స్వీకరించి సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జోరుగా మంగళగిరి ప్రీమియర్ లీగ్ సీజన్ 4

మంగళగిరి (చైతన్యరథం): మంగళగిరి బోగి ఎస్టేట్‌లోని నారా లోకేష్ క్రీడా ప్రాంగణంలో మంత్రి మంగళగిరి శాసనసభ్యులు నారా లోకేష్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళగిరి ప్రీమియర్ లీగ్ సీజన్ 4 క్రికెట్ టోర్నమెంట్ శుక్రవారం ఆరవ రోజు బరిలో దిగిన మొదటి మ్యాచ్ తోటాద్రి గ్లాడియేటర్స్,పెదపాలెం కింగ్స్ ల మధ్య జరుగగా విజయం సాధించిన తోటాద్రి గ్లాడియేటర్స్,రెండో మ్యాచ్ వీతీ. కేకే ఫ్రెండ్ సర్కిల్ కురగల్లు, ఓల్డ్ 786 టీం ల మధ్య జరుగగా వీతీ. కేకే ఫ్రెండ్ సర్కిల్ కురగల్లు జట్టు విజయం సాధించింది, మూడవ మ్యాచ్ బెంజి టీమ్, డార్క్ నైట్స్ ల మధ్య జరుగగా డార్క్ నైట్స్ జట్టు గెలుపొందింది, నాలుగో మ్యాచ్ బ్లూ ఈగల్స్, ఎన్ పీ టీమ్‌ల మధ్య జరుగగా బ్లూ ఈగల్స్ జట్టు విజయం సాధించింది, ఐదవ మ్యాచ్ ఉండవల్లి రైడర్స్, డెక్కన్ చార్జర్స్ జట్టుల మధ్య జరగగా విజయం సాధించిన ఉండవల్లి రైడర్స్ జట్టు, ప్రతి మ్యాచ్‌లో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచిన క్రీడాకారుడుకి మాన్ అఫ్ ది మ్యాచ్ ట్రోఫీ, మంగళగిరి మార్కెట్ యార్డ్ చైర్మన్ జవ్వాది కిరణ్ చంద్ సహకారంతో 3 వేల రూపాయల నగదు బహుమతిని కూటమి నాయకులు అందజేశారు. నేడు 10 జట్టుల మధ్య ఐదు మ్యాచ్‌లు నిర్వహించనున్నట్లు ఆర్గనైజర్స్ తెలిపారు. ఈవెంట్ స్పాన్సర్లుగా సాయి పావని కన్ స్ట్రక్షన్స్ ఇండియా ప్రైవేటు లిమిటెడ్, బిజ్ 51, సోనోవిజన్, టల్ డి దేవ్, తాడేపల్లి మెడ్ స్టార్ హాస్పటల్స్, సిగ్నేచర్ డైన్, హైపర్ ప్యాక్ ప్రైవేట్ లిమిటెడ్, కోకోకోలా, వీ వైబ్ ఈవెంట్స్ వ్యవహరించనున్నాయని తెలిపారు. ప్రతి మ్యాచ్‌ను గోపీ టీవీ యూట్యూబ్ ఛానల్, వి డిజిటల్ ద్వారా ప్రత్యక్ష ప్రసారం అందించడం జరుగుతుందని, ప్రీమియర్ లీగ్ సీజన్-4 పోటీలలో ప్రథమ బహుమతి కింద రూ.3 లక్షలు మంగళాద్రి డెవలపర్స్, ద్వితీయ బహుమతి కింద రూ.2 లక్షలు, మంచికలపూడి వైష్ణవి, తృతీయ బహుమతి కింద రూ.లక్ష నగదును, వెలగపూడి కిషోర్ సహకారంతో అందించడం జరుగుతుందన్నారు.



## బ్యాంకింగ్ రంగం ప్రజా సంక్షేమానికి బలమైన ఆధారం

●బ్యాంకర్ల సమావేశంలో ఎమ్మెల్యే గళ్ళా మాధవి



గుంటూరు (చైతన్యరథం): గుంటూరు కలెక్టరేట్‌లో కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ అధ్యక్షతన బ్యాంకర్లతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే గళ్ళా మాధవి మీడియాతో మాట్లాడుతూ... సాధారణ ప్రజల నుంచి ప్రభుత్వాల వరకు ప్రతి ఒక్కరి జీవితంలో బ్యాంకింగ్ రంగం కీలక పాత్ర పోషిస్తోందని, లోన్లు, పాలసీలు, ప్రభుత్వ పథకాలు వంటి ప్రతి అంశంలోనూ బ్యాంకింగ్ వ్యవస్థ ప్రజలకు బలమైన బ్యాక్‌బోన్ లా నిలుస్తోందని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. సమాజ హితానికి, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలకు సమర్థవంతంగా సహకరిస్తున్న బ్యాంకర్లకు ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి అభినందనలు తెలియజేశారు. అయితే కొన్ని బ్యాంకులు ఇంకా మరింత చురుకుగా స్పందించి, ప్రజల అవసరాలకు తగిన విధంగా సేవలు అందించాల్సిన అవసరం ఉందని సూచించారు. కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ ఒక రోల్ మోడల్‌గా ముందుండి, బ్యాంకింగ్ వ్యవస్థలో ఉన్న లోపాలను సరిదిద్దుకుంటూ ముందుకు వెళ్లేందుకు స్పష్టమైన మార్గనిర్దేశం చేస్తున్నారని ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేర్కొన్నారు. ఈ సమావేశంలో చిట్ ఫండ్లు, ప్రభుత్వ పథకాల అమలులో ప్రైవేట్ బ్యాంకుల భాగస్వామ్యం, వాటి సమయపాలన, యాక్టివ్ పార్టిసిపేషన్ వంటి కీలక అంశాలపై విస్తృతంగా చర్చ జరిగిందని తెలిపారు. పెమ్మసాని చంద్రశేఖర్ సూచించిన మార్గదర్శకాలను బ్యాంకులు సానుకూలంగా స్వీకరించి, నిర్దేశిత సమయంలో ప్రజలకు పూర్తి స్థాయిలో సహకరించాల్సిందిగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఆకాంక్షించారు.

## క్రీడాకారులకు కూటమి ప్రభుత్వ ప్రోత్సాహం : ఎమ్మెల్యే రాము

◆గ్రామీణ క్రీడల అభివృద్ధికి.... ప్రభుత్వం ప్రత్యేక చర్యలు

◆ఇదే స్ఫూర్తితో గుడివాడలో జరిగే జాతీయస్థాయి కబాడీ పోటీలను విజయవంతం చేస్తాం




గుడివాడ (చైతన్యరథం): క్రీడాకారులకు ఏ ప్రభుత్వంలో లేని విధంగా కూటమి ప్రభుత్వం ప్రోత్సాహం కల్పిస్తుందని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. ముఖ్యంగా గ్రామీణ క్రీడల అభ్యున్నతికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని ఆయన చెప్పారు. ఏపీ ఖో ఖో ఫెడరేషన్ ఆధ్వర్యంలో గుడివాడ ఎన్టీఆర్ స్టేడియంలో మహిళలు పురుషుల విభాగంలో గత మూడు రోజులుగా జరుగుతున్న రాష్ట్రస్థాయి సీనియర్ ఖో ఖో పోటీలు శుక్రవారం విజయవంతంగా ముగిశాయి. హోరా హోరీగా జరిగిన ఫైనల్స్ పోటీల్లో మహిళలు, పురుషులు ఇరు విభాగాల్లో ప్రకాశం జిల్లా జట్టు విజయం సాధించి ప్రథమ స్థానంలో నిలిచాయి. ఫైనల్ పోటీలను ఎమ్మెల్యే రాము మరియు కూటమి నాయకులు ఆసక్తిగా తిలకించారు. పురుషుల విభాగంలో ప్రథమ స్థానంలో నిలిచిన ప్రకాశం, ద్వితీయ తృతీయ స్థానాల్లో నిలిచిన విజయనగరం, విశాఖపట్నం జట్లకు... మరియు మహిళల విభాగంలో ప్రథమ స్థానంలో నిలిచిన ప్రకాశం, ద్వితీయ తృతీయ స్థానాల్లో నిలిచిన కృష్ణ, చిత్తూరు జిల్లాల జట్లకు ఎమ్మెల్యే రాము కూటమి నాయకులు బహుమతులను అందించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ... మూడు రోజులపాటు ఉత్సాహభరిత వాతావరణంలో రాష్ట్రస్థాయి పోటీలు విజయవంతంగా ముగియడం సంతోషకరమని హర్షం వ్యక్తం చేశారు. జాతీయ స్థాయి పోటీల్లో కూడా రాష్ట్ర క్రీడాకారులు ప్రతిభ చూపాలని ఎమ్మెల్యే రాము సూచించారు. ఇదే స్ఫూర్తితో జనవరి 19 నుండి 23 వరకు గుడివాడలో నిర్వహించే అండర్ - 14 జాతీయ స్థాయి బాలికల... కబడ్డీ పోటీలను విజయవంతం చేస్తామన్నారు. రాష్ట్రంలో క్రీడలను ప్రోత్సహించేలా, కూటమి ప్రభుత్వం క్రీడాకారులకు 3శాతం రిజర్వేషన్ కల్పించిందన్నారు. డీఎస్సీ లేకుండా నేరుగా టీచర్ పోస్టులు ఇచ్చిన ఘనత సీఎం చంద్రబాబుకు దక్కుతుందన్నారు. ముఖ్యంగా గత ప్రభుత్వం బకాయిపెట్టిన దాదాపు రూ.4.9 కోట్ల క్రీడా ప్రోత్సాహకాలను విడుదల చేసి 43 మంది అంతర్జాతీయ క్రీడాకారులకు లబ్ది చేకూర్చిందన్నారు. దీంతోపాటు క్రీడల అభివృద్ధికి మౌలిక సదుపాయాలు, గ్రామీణ క్రీడాకారులను గుర్తించే వ్యవస్థలపై దృష్టి పెడుతోందన్నారు. అంతర్జాతీయ స్థాయిలో రాణించే క్రీడాకారులను అనేక విధాలుగా సీఎం చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రోత్సహిస్తుందన్నారు. గుడివాడ ఎన్టీఆర్ స్టేడియం ఆధ్వర్యంలో క్రీడల అభ్యున్నతికి, క్రీడాకారులను ప్రోత్సహించేల అనేక కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ స్టేట్‌వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, గుడివాడ జనసేన ఇన్‌ఛార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, మార్కెట్ యార్డ్ చైర్మన్ చాట్రగడ్డ రవికుమార్, కోకో ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మడకా ప్రసాద్, ఎన్టీఆర్ స్టేడియం కమిటీ సంయుక్త కార్యదర్శి కిలారపు రంగ ప్రసాద్ పాల్గొన్నారు.

# నెల్లూరులోనే రాపూరు, కలువాయి, సైదాపురం మండలాలు

## కొనసాగించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశానన్న మంత్రి ఆనం



నెల్లూరు, (చైతన్యరథం): రాపూరు, కలువాయి, సైదాపురం మండలాల జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యులు ఎమ్మెల్సీ, జిల్లా పార్లమెంటు తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు బీద రవిచంద్రకు తమ వినతి పత్రాలను, అభ్యంతరాలను అందజేశారు. రాపూరు, వెంకటగిరి నియోజకవర్గాలకు ఎమ్మెల్యేగా పనిచేయడంతో ఆ ప్రాంతాల ప్రతినిధిగా, మంత్రిగా నెల్లూరు జిల్లా భవిష్యత్ కోసం తన విజ్ఞప్తిని ప్రభుత్వానికి విన్నవించానని మంత్రి ఆనం పేర్కొన్నారు. ఈ మూడు మండలాలను నెల్లూర ఁజిల్లాలోనే కొనసాగించాలని, అలాగే ఆత్మకూరు రెవెన్యూ డివిజన్‌లో కలపాలని ముఖ్యమంత్రిని కోరానని వెల్లడించారు.

జిల్లా టీడీపీ అధ్యక్షులు బీద రవిచంద్రకు కూడా నా విజ్ఞాపన పత్రాన్ని అందించానన్నారు. నెల్లూరులోని క్యాంపు కార్యాలయంలో పాత్రికేయుల సమావేశంలో మంత్రి ఆనం రామనారాయణరెడ్డి మాట్లాడారు. నూతనంగా నెల్లూరు జిల్లా పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టిన బీద రవిచంద్ర, ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వరరెడ్డి, ఇన్‌చార్జి మేయర్‌గా బాధ్యతలు చేపట్టిన రూప్‌కుమార్ యాదవ్‌ను ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. దివంగత నేత ఎన్‌టిఆర్ శతజయంతి సందర్భంగా భారతప్రభుత్వం ముద్రించిన వంద రూపాయల నాణేలను జిల్లా పార్లమెంటు టీడీపీ కమిటీ సభ్యులకు అందించారు. ఎన్టీఆర్ స్ఫూర్తి, పరిపాలనదక్షతతో పార్టీ అభివృద్ధికి కృషిచేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర స్థాయి నుంచి జాతీయ స్థాయికి ఎదిగిన బలమైన పార్టీ తెలుగుదేశం పార్టీ అన్నారు. నెల్లూరు జిల్లా పార్లమెంటు టీడీపీ కమిటీకి ఎంపికైన ఆత్మకూరు నేతలను, రాష్ట్రస్థాయిలో డైరెక్టర్ పదవులు పొందిన వారిని సత్కరించారు. బీద రవిచంద్ర, చేజర్ల వెంకటేశ్వరరెడ్డి, రూప్‌కుమార్ యాదవ్ తదితరులు జిల్లాలో పార్టీ పటిష్టతకు సమర్థవంతమైన నాయకత్వంతో కూడిన జిల్లా కమిటీని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ నియమించారన్నారు.

అనుభవం ఉన్న నాయకులు బీద రవిచంద్ర, చేజర్ల వెంకటేశ్వరరెడ్డి, సుదీర్ఘకాలం పార్టీలో క్రియాశీలకంగా పనిచేసిన వారికి పార్టీ బాధ్యతలు అప్పగించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ సమర్థవంతమైన టీమ్‌తో అందరిని సమన్వయం చేసుకుంటూ చేసుకుంటూ తెలుగుదేశం పార్టీ బలోపేతానికి, జిల్లా అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషిచేస్తామని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పేర్కొన్నారు.

# వక్ఫ్ బోర్డు అధీనంలోనే ఇంటర్నేషనల్ స్కూలు

## నెల్లూరు పార్లమెంటు టీడీపీ మైనార్టీ నేతలు వెల్లడి

నెల్లూరు, (చైతన్యరథం): మంత్రి నారాయణ, అబ్దుల్ అజీజ్‌లు ఇంటర్నేషనల్ స్కూల్ రూపంలో ముస్లింలకు అమూల్యమైన బహుమతి ఇవ్వబోతున్నారని టీడీపీ మైనార్టీ నేతలు వెల్లడించారు. - ఇంటర్నేషనల్ స్కూల్ వక్ఫ్ బోర్డు ఆధీనంలో మాత్రమే నడుస్తుందన్నారు. వక్ఫ్ బోర్డు చరిత్రలో అబ్దుల్ అజీజ్ పేరు నిలుస్తుందన్నారు. ముస్లిం సామాజికవర్గం తరపున మంత్రి నారాయణ, అబ్దుల్ అజీజ్ కు ధన్యవాదాలు తెలిపారు. శుక్రవారం మీడియా సమావేశంలో నెల్లూరు పార్లమెంట్ మైనారిటీ అధ్యక్షుడు మొయినుద్దీన్ మాట్లాడుతూ ముస్లిం సామాజిక వర్గం అత్యంత పేదరికంలో ఉండి విద్యకు దూరమవుతున్న పరిస్థితుల్లో అంతర్జాతీయ స్థాయి విద్య అందించేందుకు ముందుకు వచ్చిన అబ్దుల్ అజీజ్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అడిగిన వెంటనే స్పందించి స్థలాన్ని పరిశీలించి అంతర్జాతీయ స్కూల్ నిర్మించేందుకు 15 కోట్లు సమీకరించేందుకు ముందుకు వచ్చిన నారాయణకు ధన్యవాదాలు తెలిపారు.

నారాయణ, అజీజ్ కలిసి గతంలో బారాషహీద్ దర్గాను, పీఎన్ఎం జూనియర్ మహిళా కళాశాలను షాదీ మంజిల్‌ను అభివృద్ధి చేశారని, వీరు మరెన్నో కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షించారు.

ఆ 13 ఎకరాల భూమి వక్ఫ్ బోర్డు దని వక్ఫ్ బోర్డు ఆధీనంలో మాత్రమే స్కూల్ ను నడపబోతున్నారని తెలిపారు.

ఈ సందర్భంగా రాష్ట్ర మైనారిటీ ప్రధాన కార్యదర్శి జాఫర్ షరీఫ్ మాట్లాడుతూ ముస్లిం సామాజిక వర్గానికి మంత్రి నారాయణ వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్ కలిసి ఇంటర్నేషనల్ స్కూల్ రూపంలో ఒక అమూల్యమైన బహుమతిని ఇవ్వబోతున్నారని తెలిపారు. 15 కోట్ల రూపాయల సిఎస్ఆర్ నిధులు ఖర్చుపెట్టి సౌత్ ఇండియాలో ఎక్కడా లేనివిధంగా మొట్టమొదటి వక్ఫ్ బోర్డ్ ఇంటర్నేషనల్ స్కూల్‌ను నిర్మించబోతున్నారని తెలిపారు. ముస్లిం సామాజిక వర్గం తరపున మంత్రి నారాయణ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. నెల్లూరు పార్లమెంట్ అధికార ప్రతినిధి సాబీర్ ఖాన్ మాట్లాడుతూ నెల్లూరు నగర కార్పొరేషన్ చరిత్రలో స్వర్ణ అక్షరాలతో లిఖించబడే పేరు అబ్దుల్ అజీజ్ అని, కార్పొరేషన్ గా ఆయన పని చేసిన విధంగా మరే మేయర్ పనిచేయాలేరన్న విధంగా పనిచేశారని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అబ్దుల్ సిస్పై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకున్నారని వక్ఫ్ బోర్డు లో అనేక ప్రక్షాళనలు చేసి, సంస్కరణలు తీసుకొని వచ్చారని తెలిపారు. నెల్లూరులోని 13 ఎకరాల వర్క్ భూమిలో 5 ఎకరాలలో జామియా ఇంటర్నేషనల్ స్కూల్లో నిర్మించబోతున్నారని 15 కోట్ల సిఎస్ఆర్ ఫండ్స్ ను సమకూర్చిన నారాయణ కు, ముస్లిం సామాజిక అభివృద్ధికి అహర్నిశలు శ్రమిస్తున్న అబ్దుల్ అజీజ్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మీడియా సమావేశంలో 42 వ డివిజన్ కార్పొరేటర్ కరిముల్లా, జహీర్, ఇంతియాజ్, ఇక్బాల్, కాలేషా, పాషా మొహిద్దిన్, నౌషాద్, ఉస్మాన్, రఫీ, పాల్గొన్నారు.




# కాకాణి దొంగ.. జగన్ గజదొంగ!



సర్వేపల్లి, (చైత్యరథం): పనులు చేయకుండానే బిల్లులు చేసుకున్నారని కాకాణి నిరూపించగలడా అని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి నిలదీశారు. ఇంకా ప్రారంభం కాని పనుల విషయంలోనూ ఆరోపణలు చేయడం సిగ్గుచేటన్నారు. వైసీపీ పాలనలో మాదిరిగా పేపర్లపైనే పనులు చేసుకుని బిల్లులు చేసి కరోనా ప్యాలెస్‌లో కోట్లు స్టాక్ చేసే సంస్కృతి మాది కాదన్నారు. ఏ నిధులతో పనులు చేపట్టినా నీటి సంఘాల ప్రతినిధుల ఆధ్వర్యంలో రైతుల పర్యవేక్షణలోనే జరుగుతాయన్నారు. కండలేరు స్పిల్ వే కింద నీటి ప్రవాహానికి అవసరమైన పనులు అవసరం లేదని కాకాణి చెప్పగలడా అన్నారు. 2015లో 44 వేల క్యూసెక్కుల వరద విడుదల చేస్తే, 100 క్యూసెక్కుల డిశ్చార్జీ లేదనడం దుర్మార్గం రైతుల విషయంలో నిరంకుశంగా వ్యవహరిస్తున్న కాకాణికి ప్రజలే బుద్ధిచెబుతారన్నారు. మేం కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులు చేస్తుంటే ఐదేళ్లూ అడ్డంగా తిన్నది అరగక నోటికొచ్చినట్టు మాట్లాడుతున్నాడన్నారు. తోటపల్లిగూడూరు మండలం వెంకన్నపాళెంలో సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి వెంకన్నపాళెంలో రూ.70 లక్షలతో నిర్మించిన సిమెంట్ రోడ్డుకు ప్రారంభోత్సవం రూ.36 లక్షలతో చేపట్టిన విలేజ్ హెల్త్ క్లినిక్ భవన నిర్మాణానికి శంకుస్థాపన అభివృద్ధి పనులు ప్రారంభించారు. మీడియాతో సోమిరెడ్డి మాట్లాడారు. సర్వేపల్లి నియోజకవర్గంలో నాబార్డ్, పీఆర్ఆర్ ప్లాన్, ఉపాధి హామీ పథకం కింద రూ. 24.53 కోట్లతో పలు రోడ్ల పనులు చేపట్టాం నేషనల్ హైవే నుంచి రామదాసు కండ్రిగ మీదుగా పూడిపర్తి రోడ్డుకు రూ.4.06 కోట్లు మంజూరయ్యాయన్నారు. రూ. 3.65 కోట్లతో మహాలక్ష్మిపురం నుంచి కోడూరు బీచ్ రోడ్డు పనులు జరుగుతున్నాయి ఆర్ అండ్ బీలో రూ.15 కోట్లతో మరికొన్ని రోడ్ల పనులు ప్రారంభం కాబోతున్నాయన్నారు. ఇరిగేషన్ శాఖలో రూ.16.70 కోట్లతో పనులు జరగబోతున్నాయన్నారు. 39 గ్రామీణ ఆరోగ్య కేంద్రాల నిర్మాణానికి ప్రభుత్వం రూ.13.71 కోట్లు మంజూరు చేసిందిఒక్కో పంచాయతీ కార్యాలయాన్ని రూ.32 లక్షలతో 10 కట్టబోతున్నామన్నారు. ఇన్ని పనులు జరుగుతుంటే కాకాణి తిన్నది అరగక నోటికొచ్చినట్టు మాట్లాడుతున్నాడు ఓ అండ్ ఎం కింద గత ఏడాది 160 పనులను రూ.12 కోట్లతో ఏ ఊరికి ఆ ఊరిలో రైతుల భాగస్వామ్యంతో నాణ్యతతో చేశాం వైసీపీ పాలనలో ఎన్నికలకు మూడు నెలల ముందు చీఫ్ ఇంజనీర్ రిజెక్ట్ చేసినా రూ.18.50 కోట్లతో ఐదు ప్యాకేజీలతో పనులు చేయకుండానే బిల్లులు చేసుకున్నారు మా ప్రభుత్వం వచ్చాక ఫలానా పని చేయకుండానే బిల్లులు చేసుకున్నారని చెప్పే దమ్ము కాకాణికి ఉందావరుస తుఫాన్లు, భారీ వర్షాలతో పలు కాలువలకు మరమ్మతులు చేయాల్సిన పరిస్థితి వచ్చిందికాలువల మరమ్మతులకు రూ.16.70 కోట్లు ఎఫ్.డీ,ఆర్ నిధులు మంజూరయ్యాయి..ఇంకా పనులు ప్రారంభించాల్సివుందిఆ పనులు చేస్తేనే బిల్లులు మంజూరు చేస్తారు..ప్రతి పని రైతుల పర్యవేక్షనలో జరుగుతుంది ఈ పనులు జరిగిన తర్వాత కూడా ఏ ఊరికి వెళ్లి అయినా పరిశీలించుకోవచ్చు..ఏ ఒక్క పని అయినా చేయకుండా బిల్లులు చేసుకున్నారని నిరూపించు..బాధ్యులపై అప్పటికప్పుడే కేసు పెట్టిస్తా వైసీపీ పాలనలో మాదిరిగా పనులు చేయకుండానే కార్యాలయంలో కూర్చుని బిల్లులు చేసుకోవడం మా ప్రభుత్వంలో కుదరదు కాకాణి మాదిరిగా పేపర్లపైనే పనులు చేసి కరోనా ప్యాలెస్ లో కోట్లు స్టాక్ చేసే సంస్కృతి మాది కాదు 2015లో కండలేరు స్పిల్ వే నుంచి 44 వేల క్యూసెక్కుల వరదను విడుదల చేస్తే అనేక గ్రామాలు ముంపునకు గురయ్యాయి..ఆ సమయంలో ఎమ్మెల్యే కూడా ఆయనే ఆ స్థాయిలో వరద వస్తే 100 క్యూసెక్కుల డిశ్చార్జీ లేదని చెప్పడం సిగ్గుచేటన్నారు. వరద వస్తే ప్రమాదమని అధికారులు అప్రమత్తమై పనులను ప్రతిపాదించారు..ప్రతిపాదనలు వెళ్లిన తర్వాతే మాకు తెలిసిందన్నారు. పర్వతాపురం, అంకుపల్లి, వావింటపర్తి గ్రామాలకు వెళ్లి ఆ పనులు అవసరం లేదని కాకాణి చెబితే ఆ పనులు వద్దని తానే ప్రభుత్వానికి లేఖ రాస్తానని సోమిరెడ్డి పేర్కొన్నారు. రైతుల విషయంలో కాకాణి వ్యవహరిస్తున్న తీరు సహించరానిది ఇలాంటి వ్యక్తులను మంత్రిగా, జిల్లా అధ్యక్షులుగా ప్రోత్సహిస్తున్న జగన్ రెడ్డిని అనాలి, కాకపోతే ఆయన కూడా అదే టైపు కావడం వల్లే ఇద్దరికీ సరిపోయిందని ఎద్దేవా చేశారు.

# నెల్లూరు రూరల్‌లో ప్రజాదర్బార్

## కార్యక్రమంలో పాల్గొన్న టీడీపీ నాయకుడు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి



నెల్లూరు, (చైతన్యరథం): ప్రతి రోజు నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో నెల్లూరు రూరల్ ప్రజలకు ఉదయం 7గంటల నుండి రాత్రి 8 గంటల వరకు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటున్నామని టీడీపీ నాయకుడు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి వెల్లడించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, యువనేత, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు ప్రతి శు క్రవారం నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ప్రజాదర్బార్ నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో ఇప్పటికే నాలుగు వారాలు నిర్విఘ్నంగా నిర్వహించామన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కారం దిశగా చేపట్టవలసిన చర్యలు అధికారులతో కలసి ఎప్పటికపుడు సమన్వయం చేస్తున్నామన్నారు. పరిష్కారం అయ్యే ప్రతీ సమస్యను పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో నగర మాజీ మేయర్ నందిమండలం భానుశ్రీ, నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయ ఇంచార్జ్ దాట్ల చక్రవర్ధన్ రెడ్డి, క్లస్టర్ ఇంఛార్జులు జలదంకి సుధాకర్, సాబీర్ ఖాన్, కనపర్తి గంగాధర్, ఏఎంసీ డైరెక్టర్ కాకుపల్లి శివకుమార్, నెల్లూరు రూరల్ నియోజకవర్గ టీడీపీ మైనారిటీ అధ్యక్షుడు అస్లాం, 28వ డివిజన్ టిడిపి అధ్యక్షుడు చెక్కా సాయి సునీల్, 33వ డివిజన్ టిడిపి అధ్యక్షుడు కరణం హజరత్ నాయుడు, 2వ డివిజన్ టిడిపి అధ్యక్షుడు మేకల అనిల్ యాదవ్, టీడీపీ నాయకులు దిలీప్ రెడ్డి, వడ్లమూడి రమేష్ చౌదరి, మాస శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ అభివృద్ధి కోసం మరింత కృషి చేయండి

## మంత్రి సవితను కలసిన జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్డే హనుమయ్య



పెనుకొండ, (చైతన్యరథం): సత్యసాయి జిల్లా టీడీపీ ఇటీవల ప్రకటించిన జిల్లా కమిటీలో పెనుకొండ నియోజకవర్గం పరిగి మండలానికి చెందిన వడ్డే హనుమయ్యను జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమించిన నేపథ్యంలో రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత, జౌళి శాఖల మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్డే హనుమయ్య, "పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా అవకాశం కల్పించినందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేశ్, మంత్రి సవితకు హృదయపూర్వకమైన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సత్యసాయి జిల్లాలో టీడీపీ పార్టీ అభివృద్ధి, కార్యకర్తల సంక్షేమం, జిల్లాలో పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని మంత్రి పిలుపునిచ్చారు. పార్టీ కార్యక్రమాలను ప్రభుత్వం పథకాలను, ప్రజల సమస్యల పరిష్కారంలో ముందుండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పరిగి మండల టీడీపీ నాయకులు, మండల అధ్యక్షులు, కార్యకర్తలు, జిల్లా కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. అభివృద్ధిని అడ్డుకుంటే సహించేది లేదన్నారు.



పెనుకొండలోని క్యాంప్ కార్యాలయానికి వివిధ సమస్యలు, కారణాలపై విచ్చేసిన ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులతో సమావేశమై రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖల మంత్రి సవిత హామీ ఇచ్చారు.



పుట్టపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ప్రజల నుంచి అర్జీలను స్వీకరించిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి అర్జీలను స్వీకరించి అధికారులతో మాట్లాడి వాటికి పరిష్కారం చూపారు.

# పేదలకు అండగా ముఖ్యమంత్రి చంద్రబాబు

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే సిందూర



పుట్టపర్తి, (చైతన్యరథం): పేదలకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అండగా ఉంటారని పుట్టపర్తి నియోజవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. పుట్టపర్తి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి చేతుల మీదుగా 28 లక్షల 24 వేల 776 రూపాయలను నియోజకవర్గంలోని 33 మందికి ముఖ్యమంత్రి సహాయ నిధి ఆర్థిక చెక్కులను అందజేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పటి వరకు 2కోట్ల 22 లక్షల 25వేల506లు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక సహాయం అందించామని తెలిపారు.

ప్రజలు ఏదైనా జబ్బులు చేసి ఆసుపత్రిలో చేరి లక్షలాది రూపాయలు ఖర్చు చేసుకొని ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న కుటుంబాలను ఆదుకునేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేదలకు ఇంటి పెద్ద కొడుకుగా అండగా నిలిచి ఆర్థిక సాయం అందిస్తున్నారని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన ఆర్థిక సాయాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో పుట్టపర్తి ఆర్డీఓ సువర్ణ, మున్సిపల్ కమిషనర్ క్రాంతి కుమార్, నియోజవర్గ కూటమి పార్టీల ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు,కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



ప్రజాసమస్యల పరిష్కారం వేదిక ( ప్రజా దర్బార్) కార్యక్రమంలో భాగంగా శుక్రవారం వెల్పనూరులో ప్రజల నుంచి శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి వినతులు స్వీకరించారు. ప్రజల నుంచి నేరుగా వినతులు స్వీకరించి సత్వర పరిష్కారం కోసం ఆయా శాఖల అధికారులను ఆదేశించారు.



# సర్వీసు రూల్స్ కూడా తెలీని అరా(కీ)చక అధికారి సునీల్ కుమార్

అమరావతి, (చైతన్యరథం): జగన్ రెడ్డిని నమ్ముకుంటే ఐపీఎస్ అధికారికి రాజ్యాంగం, చట్టాలే కాదని. సర్వీస్ రూల్స్ కూడా తెలియవని పీవీ సునీల్ కుమార్ అరాచకాలు చూస్తే అర్థం అవుతుందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ తీవ్రంగా విమర్శించారు అమరావతిలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జగన్ రెడ్డి మానసిక సంతోషం కోసం సీఐడీని ప్రత్యేక ఆయుధంగా చేసుకుని జగన్ హయాంలో రాష్ట్రంలో పీవీ సునీల్ కుమార్ సీఐడీ చీఫ్‌గా చేయని అరాచకం లేదని, చిన్న సాక్ష్యం ఉండదని ఎఫ్ఐఆర్ ఉండదని ఆయన విమర్శించారు. తెలుగుదేశం పార్టీ కి చెందిన అచ్చెన్నాయుడు లాంటి వారిని పోలీసులతో రాత్రికి రాత్రి గోడలు దూకి అరెస్టులు చేసి ఆ తర్వాత ఎఫ్ఐఆర్‌లు బయట పెట్టేవాడిని ఆయన విమర్శించారు రఘురామ కృష్ణరాజు వ్యవహారంలో తాము చెప్పినట్లుగా ఆడినందుకు నజరానాగా జగన్ రెడ్డి సునీల్ కుమార్ మేనల్లుడు నూతలపాటి సోనీఉడ్‌కు ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ సభ్యత్వం ఇచ్చి కీలక బాధ్యతలు అప్పగించాడని ఆయన విమర్శించారు. పీవీ సునీల్ కుమార్ గతంలో ఒక మతానికి వ్యతిరేకంగా వ్యవహరించి సమాజంలో రెండువర్గాల మధ్య మత చిచ్చుపెట్టేలా సోషల్ మీడియా వేదికగా వివాదాస్పద వ్యాఖ్యలు చేసినందుకుగాను అప్పట్లోనే ఆయనపై ఖచ్చితమైన చర్యలు తీసుకుని తమకు సమాచారం ఇవ్వాలని కేంద్రం పదే పదే రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి చేసిందని ఆయన తెలిపారు. కానీ జగన్ రెడ్డి ప్రభుత్వం కేవలం బదిలీ చేసి ఊరుకున్నారని రాజధాని భూములు కేసు. సోషల్ మీడియా పోస్టుల కేసు. రఘురామ కృష్ణంరాజు కేసు. టిడిపి నేతలకు సంబంధించిన నేత కేసులు. మాజీ మంత్రులు నారాయణ అచ్చె నాయుడుల వంటి సీనియర్ నాయకులపై అక్రమ కేసులు పెట్టి వేధించి జైలుకు పంపించిన సునీల్ కుమార్ పై చర్యలు తీసుకోవాలని డీజీపీకి లేఖల ద్వారా ఫిర్యాదులు చేసినట్లు ఆయన తెలిపారు. వైసిపి హయాంలో సిఐడి ఒక పద్ధతి విధానం లేకుండా వైసిపి కీలక నేతలు ఇచ్చే ఆదేశాల మేరకు పనిచేసిందని ఆయన ఆరోపించారు. అమరావతి ఇన్నర్ రింగ్ రోడ్డు లో అవినీతి నేపంతో మాజీ ముఖ్యమంత్రి టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు తో సహా మాజీ మంత్రి నారాయణ లింగమనేని రమేష్ లింగమనేని వెంకట సూర్య రాజశేఖర్ ఎల్ఈపీఎల్ ప్రాజెక్ట్ రామకృష్ణ హౌసింగ్ ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్ అంజి కుమార్ పై ఐపీసీ సెక్షన్ 120 బి 420 34 35 36 37 166 167 217 క్రింద సిఐడి పోలీసులు కేసు నమోదు చేశారని ఆయన విమర్శించారు అమరావతిలో ఇన్ సైడర్ ట్రేడింగ్ నెపంతో మాజీ మంత్రులు నారాయణ పత్తిపాటి పుల్లారావు లపై అక్రమ కేసులు బనాయించి విచారణ పేరుతో వేధింపులకు గురి చేశారని ఆయన విమర్శించారు. పదో తరగతి పరీక్షల నిర్వహణ వైఫల్యాన్ని కప్పిపుచ్చుకునేందుకే పరీక్ష పేపర్ లీకేజీ పేరుతో మాజీమంత్రి నారాయణ అరెస్టు చేశారన్నారు. ఎమ్మెల్సీ అశోక్ బాబుపై గతంలో ఉద్యోగంలో పదవున్నత కోసం దొంగ సర్టిఫికెట్ తెచ్చారంటూ అక్రమ కేసు పెట్టి అర్ధరాత్రి అరెస్టు చేశారని ఆయన విమర్శించారు. గోద కూలిన వివాదంలో అయ్యన్నపాత్రుడు కోర్టుకు సమర్పించాల్సిన డాక్యుమెంట్స్ నకిలీ డాక్యుమెంట్స్ అని సిహెచ్ అయ్యన్నపాత్రుడపై అక్రమ కేసు పెట్టి వేధించారని ఆయన విమర్శించారు విశాఖలోని గీతం యూనివర్సిటీ భూ కుంభకోణంలో ఎంపీ భరత్ పై అక్రమ కేసులు పెట్టారని ఆయన విమర్శించారు సోషల్ మీడియాలో పోస్ట్ షేర్ చేసినందుకు టిడిపి మహిళా నేత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతు శిరీషకు అర్ధరాత్రి నోటీసులు జారీ చేసి విచారణ పేరుతో ఏడు గంటల పాటు బంధించి విచారించారని కనీసం మంచినీళ్లు కూడా ఇవ్వకుండా పోలీసులు అనేక ఇబ్బందులు గురి చేశారని ఆయన విమర్శించారు ప్రభుత్వ వైఫల్యాన్ని ప్రశ్నించినందుకు సొంత పార్టీ ఎంపీ రఘురామకృష్ణ రాజును హైదరాబాద్ వెళ్లి సిఐడి పోలీసులు అదుపులోకి తీసుకొని గుంటూరు తీసుకొచ్చి రాత్రి అంతా హింసించి వేధించారని ఆయన విమర్శించారు ప్రభుత్వ పనితీరు ప్రశ్నించిన సోషల్ మీడియా కార్యకర్తలు కృష్ణారావు నల్లందా కిషోర్‌తో సహా సామాజిక కార్యకర్త 60 ఏళ్ల వయసున్న రంగనాయకమ్మ పై అక్రమ కేసులు బనాయించి విచారణ పేరుతో వేధింపులకు గురి చేశారని. ఇందులో నలంద కిషోర్ కోవిడ్ తో చనిపోయాడని ఆయన తెలిపారు కదిరి వైసిపి ఎమ్మెల్యే ఓబుల్ రెడ్డి పనితీరు ప్రశ్నించిన ప్రశ్నిస్తూ సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టినందుకు 70 ఏళ్ల వయస్సున్న వృద్ధుడిని పోలీసులు అరెస్ట్ చేసి హింసించారని ఆయన విమర్శించారు సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టినందుకు పెదకూరపాడు నియోజకవర్గానికి చెందిన గారపాటి వెంకటేష్‌ని అరెస్ట్ చేసి సిఐడి పోలీసులు అర్ధరాత్రి అతన్ని ఇంట్లో తలుపులు పగలకొట్టి స్టేషన్ కు తీసుకెళ్లారని. విచారణ పేరుతో కొట్టి గాయపరిచారని. పోలీసులు కొట్టిన గాయాలు బయటపడకుండా మెడికల్ రిపోర్టును తారుమారు చేసేందుకు ప్రయత్నించారనివిమర్శించారు ఇదే కేసులో సాంబశివరావు సిఐడి పోలీసులు అరెస్టు చేసి తీవ్రంగా కొట్టారని కులం పేరుతో దూషించి బూతులు తిట్టారని సిఐ బూట్ కాలుతో సాంబశివరావు గుండెలు మీద తన్నాడన్నారు. అక్కడ జరిగింది బయటకు చెప్తే తప్పుడు కేసులు పెట్టి మళ్ళీ లోపలే వేస్తామని బెదిరించారన్నారు.

# జలంతర్గామిలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సాహస పయనం

## ప్రకటించిన రాష్ట్రపతిభవన్ వర్గాలు



దేశ ప్రథమ పౌరురాలు, త్రివిధ దళాల సుప్రీం కమాండర్ ద్రౌపదీ ముర్ము జలాంతర్గామిలో ప్రయాణించనున్నారు. డిసెంబరు 28న కర్ణాటకలోని కర్వార్ హార్బర్ నుంచి సీ సార్టీ చేయనున్నారు. ఈ విషయాన్ని శుక్రవారం రాష్ట్రపతి భవన్ ప్రకటించింది. శనివారం నుంచి నాలుగు రోజుల పాటు ఆమె గోవా, ఝార్ఖండ్, కర్ణాటకలో పర్యటిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే జలాంతర్గామిలో ప్రయాణించనున్నారు. రెండు నెలల క్రితం కూడా రాష్ట్రపతి ఇలాంటి సాహసమే చేశారు. రఫేల్ యుద్ధ విమానంలో గగన విహారం చేశారు. హరియాణాలోని అంబాలా వైమానిక స్థావరం నుంచి రఫేల్‌లో ప్రయాణించిన సంగతి తెలిసిందే. ఇక, 2023 మే 8న ద్రౌపదీ ముర్ము అస్సాంలోని తేజ్ పూర్ ఎయిర్‌ఫోర్సు స్టేషన్ నుంచి సుఖోయ్-30 ఎంకేఐ యుద్ధ విమానంలో విహరించారు. ఈ ప్రయాణం చేసిన రెండో మహిళా రాష్ట్రపతిగా ఆమె గుర్తింపు సాధించారు. అంతకుముందు 2008లో అప్పటి. రాష్ట్రపతి ప్రతిభా పాటిల్ ఇదే ఫైటర్ జెట్లో గగనయానం చేశారు. మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం కూడా 2006లో పుణె వాయుసేన స్థావరం నుంచి సుఖోయ్-10 యుద్ధ విమానంలో విహరించారు.

# బంగ్లాలో ఘర్షణలపై ఆందోళన

## అతివాద శక్తుల అరాచకాలను ఖండిస్తున్నాం : జైస్వాల్



పొరుగుదేశం బంగ్లాదేశ్లో అస్థిర పరిస్థితులు నెలకొన్నాయి. ఆ దేశంలో మైనార్టీ ప్రజలను లక్ష్యంగా చేసుకొని జరుగుతోన్న హింసాత్మక ఘటనలపై భారత్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. అతివాద శక్తులు కొనసాగిస్తోన్న ఇలాంటి చర్యలను ఖండిస్తున్నాం. రాజకీయ హింస, మీడియా ప్రచారం అని చెప్పి ఆ ఘటనలను మేం విస్మరించలేం అని విదేశాంగశాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ పేర్కొన్నారు. శక్రవారం ఆయన మీడియాతో మాట్లాడారు. యువ నాయకుడు, ఇంకెలాబ్ మోంచో నేత షరీఫ్ ఉస్మాన్ హాదీ హత్యతో ఇటీవల బంగ్లాదేశ్‌లో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న సంగతి తెలిసిందే. ఆ ఘర్షణల్లోనే బంగ్లాదేశ్లోని మయమని సింగ్ జిల్లాలో 25 ఏళ్ల దీపూ చంద్రదాస్‌పై మూకదాడి, హత్య జరిగింది. అది మరవకముందే మరో మైనారిటీ యువకుడిని గ్రామస్థులు కొట్టి చంపారు. రాజ్బరి జిల్లా సంగ్షా సర్కిల్లో బుధవారం రాత్రి ఆ ఘటన చోటుచేసుకుందని స్థానిక మీడియా వెల్లడించింది. చికిత్స పొందుతూ గురువారం తెల్లవారుజామున అతడు మృతి చెందాడు. ఈ ఘటనలకు పాల్పడిన వారిని చట్టం ముందు నిలబెడతారని భావిస్తున్నట్లు జైస్వాల్ వెల్లడించారు.

### ఆర్థిక నేరగాళ్లను వెనక్కి రప్పించేలా....

బ్యాంకులకు రూ. వేల కోట్లు మోసగించి విదేశాలకు పారిపోయిన ఆర్థిక నేరగాళ్లను వెనక్కి రప్పించే ప్రయత్నాలు జరుగుతున్నాయని జైస్వాల్ వెల్లడించారు. ఆర్థిక నేరగాళ్ళు విజయ్ మాల్యా, లలిత్ మోదీ ఒక ప్రైవేట్ పార్టీలో పాల్గొన్న వీడియో ఇటీవల నెట్టింట్లో చక్కర్లు కొట్టింది. అందులో వారు భారత్‌ను ఉద్దేశించి వ్యాఖ్యలు చేశారు. ఈ నేపథ్యంలో రణధీర్ జైస్వాల్ స్పందిస్తూ వారిని వెనక్కి రప్పించేందుకు ప్రభుత్వం పూర్తి నిబద్ధతతో ఉందని పునరుద్ఘాటించారు.

# ఎయిర్ ప్యూరిఫైయర్లపై తగ్గనున్న జీఎస్టీ

## ఢిల్లీ హైకోర్టులో విచారణ వాయిదా




ఎయిర్ ప్యూరిఫైయర్లపై జీఎస్టీ తగ్గించే అంశం పై వివరణాత్మక స్పందన తెలియజేసేందుకు కేంద్రానికి ఢిల్లీ హైకోర్టు 10 రోజుల గడువు విధించింది. దేశ రాజధానిలో గాలి నాణ్యత క్షీణిస్తున్నందున ఎయిర్ ప్యూరిఫైయర్లను వైద్య పరికరంగా పరిగణించి, వాటిని 5శాతం జీఎస్టీ శ్లాబులోకి తీసుకొచ్చేలా ఆదేశాలివ్వాలంటూ ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలైన సంగతి తెలిసిందే. దీనిపై నేడు మరోసారి విచారణ జరిపిన న్యాయస్థానం కేంద్ర ప్రభుత్వానికి ఈ ఆదేశాలు జారీ చేసింది. తదుపరి విచారణను జనవరి 8వ తేదీకి వాయిదా వేస్తున్నట్లు తెలిపింది. నేటి విచారణ సందర్భంగా కేంద్రం తీరుపై న్యాయస్థానం అసహనం వ్యక్తం చేసింది. ప్రస్తుతం ఎయిర్ ప్యూరిఫైయర్ల ధర రూ. 10-15 వేలు ఉందని.. సామాన్యులు, అంత డబ్బు పెట్టి ఎలా కొనుగోలు చేస్తారని ప్రశ్నించింది. దీనిపై నిర్ణయం తీసుకోవడంలో జీఎస్టీ మండలికి ఇబ్బందేంటని అగ్రహం వ్యక్తం చేసింది. అనంతరం కేంద్రం తరపు న్యాయవాది వాదిస్తూ..పిటిషనర్ తన వ్యాజ్యంలో ఆరోగ్య మంత్రిత్వ శాఖను ప్రస్తావించకపోవడాన్ని తప్పుబట్టారు. ఈ పిటిషన్ ద్వారా. ఎవరికి ప్రయోజనం చేకూర్చాలనుకుంటున్నారో తెలియట్లేదని.. పిటిషనర్ ఉద్దేశు గురించి తెలుసుకోవడానికి అనేక విషయాలపై దర్యాప్తు చేపట్టాల్సిన అవసరం ఉందని న్యాయస్థానం దృష్టికి తీసుకొచ్చారు. అంతేగాక, జీఎస్టీ తగ్గింపు అంశంపై చర్చించాలంటే జీఎస్టీ కౌన్సిల్ వ్యక్తిగతంగా సమావేశమవ్వాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో సమావేశాన్ని ఏర్పాటు చేయడం సాధ్యం కాదని కేంద్రం తరపు న్యాయవాది కోర్టుకు తెలియజేశారు. దీనిపై స్పందించేందుకు సమయం ఇవ్వాలని అభ్యర్థించారు. దీంతో న్యాయస్థానం కేంద్రానికి పది రోజుల సమయం ఇచ్చింది.



# పర్యావరణ నిపుణులను పిలవండి

## ఢిల్లీ కాలుష్య నియంత్రణకు సుప్రీం ఆదేశం

ఢిల్లీలో రోజురోజుకూ తీవ్రమవుతోన్న వాయు కాలుష్యంపై సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ ఆందోళన వ్యక్తం చేశారు. దేశ రాజధానిని పీడిస్తున్న ఈ సమస్యను నివారించడానికి స్వల్పకాలిక ప్రయోజనాలు కలిగించే విధానాల కంటే దీర్ఘకాల పరిష్కారం కోసం చర్యలు తీసుకోవాలన్నారు. ఇందుకోసం పర్యావరణ నిపుణులు సమర్థవంతమైన పరిష్కారం కనుగొంటారని తాను విశ్వసిస్తున్నట్లు తెలిపారు. గోవాలో జరిగిన ఓ కార్యక్రమానికి హాజరైన జస్టిస్ సూర్యకాంత్ మీడియాతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. దేశ రాజధానిలో వాయు కాలుష్యం ప్రమాదకర స్థాయిలో పెరుగుతోంది. శుక్రవారం ఉదయం హానికర పొగమంచు ఢిల్లీలోని అనేక ప్రాంతాలను కమ్మేసింది. ఫలితంగా దృశ్య నాణ్యత బాగా పడిపోయింది. దీంతో గ్రేడెడ్ రెస్పాన్స్ యాక్షన్ ప్లాన్ స్టేజ్4 కింద ఆంక్షల అమలును కొనసాగిస్తున్నారు. ఢిల్లీ వ్యాప్తంగా గాలి నాణ్యత సూచి 310గా నమోదైనట్లు కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి వెల్లడించింది. అయితే కొన్ని ప్రాంతాల్లో మాత్రం ఏక్యూల స్థాయులు 335గా నమోదైనట్లు తెలిపింది.

## బాలలకు సాంఘిక మాధ్యమాలపై నిషేధం

మదురై చిన్నారుల సామాజిక మాధ్యమాల వినియోగంపై మద్రాస్ హైకోర్టు మదురై బెంచ్ కీలక వ్యాఖ్యలు వేసింది. ఆస్ట్రేలియా తరహాలో 16 ఏళ్లలోపు చిన్నారులు సోషల్మీడియా నిషేధించే అంశాన్ని పరిశీలించాలని కేంద్రానికి సూచించింది. ఎస్ విజయ్ కుమార్ అనే వ్యక్తి దాఖలు చేసిన ప్రజాప్రయోజన వ్యాజ్యంపై విచారణ సందర్భంగా ధర్మాసనం ఈ వ్యాఖ్యలు చేసింది. ఇంటర్నెట్ లో యథేచ్ఛగా అశ్లీల చిత్రాలు లభిస్తున్నాయని, వీటిని ఎవరైనా చూసే వీలుందని పిటిషనర్ తన వ్యాజ్యంలో పేర్కొన్నారు. ఇవి చిన్నారుల జీవితాన్ని ప్రమాదంలో పడేస్తాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఇలా ఎవరిపడితే వారు అశ్లీల చిత్రాలు, వీడియోలు చూడకుండా సాఫ్ట్వేరు అభివృద్ధి చేసేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఆదేశాలు ఇవ్వాలని న్యాయస్థానాన్ని అభ్యర్థించారు. దీనిపై జస్టిస్ జి. జయచంద్రన్, జస్టిస్ కేకే రామకృష్ణన్తో కూడిన ధర్మాసనం కీలక ఆదేశాలు ఇచ్చింది.

# అందుకే భయపడ్డాను

## అమితాబ్ బిగ్‌బాస్‌పై కుమార్ మంగళం

బాలీవుడ్ లెజెండరీ నటుడు అమితాబ్ బచ్చన్ వ్యాఖ్యాతగా ప్రసారమవుతున్న షో కౌన్ బనేగా కరోడ్‌పతి. ఎంతో విజయవంతమైన ఈ షో ఇప్పటివరకూ 16 సీజన్లు పూర్తి చేసుకుంది. ప్రస్తుతం జరుగుతున్న 17వ సీజన్ చివరికి వచ్చేసింది. ఈ ఫైనల్.. వీక్లో విశిష్ట అతిథిగా విచ్చేసి సందడి చేయబోతున్నారు. ప్రముఖ వ్యాప్యారవేత్త కుమార మంగళం బిర్లా, తాజాగా ఇందుకు సంబంధించిన ప్రోమో విడుదలైంది. షోకు వచ్చిన ప్రేక్షకులు సహా వ్యాఖ్యాత అమితాబ్ కరతాళ ధ్వనులతో బిర్లాను సాదరంగా స్వాగతించారు. అనంతరం హాట్ సీట్‌లో కూర్చోగానే, అమితాబ్ ప్రశ్నిస్తూ మీరు ఇక్కడకి రావడానికి ఇంత సమయం ఎందుకు పట్టిందని అడిగారు. వెంటనే కుమార మంగళం బిర్లా స్పందిస్తూ ‘చాలా కాలం నుంచి నేను ఈ షోకు రావాలనుకుంటున్నా కానీ, రావడానికి భయం. ఎందుకంటే, నేను ఒక్క సరైన సమాధానం కూడా చెప్పలేకపోతే మీరేమనుకుంటారోనని భయం అని అనేసరికి అమితాబ్ నవ్వేశారు. దీనికి సంబంధించిన ఎపిసోడ్ డిసెంబరు 28న సోనిలివ్ వేదికగా స్ట్రీమింగ్ కానుంది. సీజన్-17లో సామాన్యులతో పాటు, సెలబ్రిటీలు సందడి చేశారు. ఫర్హాన్ అక్తర్, జావేద్ అక్తర్, రిషబ్ శెట్టి, దిల్జిత్ దొసాంజె సునీల్ గ్రోవర్, కృష్ణ అభిషేక్, విశాల్ చద్దానీ, మనోజ్ బాజ్పాయ్, కార్తీక్ ఆర్యన్, అనన్య పాండే తదితరులు విచ్చేశారు. సెలబ్రిటీల్లో అత్యధికంగా దిల్జిత్ రూ.50,60 లక్షలు గెలుచుకున్నారు.



# అయోధ్యలో 'సురి రత్న'!

**- సరయూ ఒడ్డున కొరియా రాణికి స్మారకచిహ్నం**



దక్షిణ కొరియాకు చెందిన రాణి హెయో వాంగ్-ఓక్ కాంస్య విగ్రహాన్ని అయోధ్యలో ఇటీవల ఆవిష్కరించారు. ఆమె పూర్వీకుల గౌరవార్థం దీన్ని ఏర్పాటు చేశారు. అయితే, అక్కడి వారితో మన పురాతన నగరానికి సంబంధం లేకపోలేదు. వాంగ్-ఓక్ (సురి రత్న) జన్మించింది కూడా శ్రీరాముడి పుట్టిన గడ్డమీదేనట. ఇది దక్షిణ కొరియాలోని ప్రధాన తెగ విశ్వాసం. ఈ క్రమంలోనే అయోధ్యలో సరయూనది ఒడ్డున ఆమెకు ఓ స్మారకచిహ్నం కూడా నిర్మించడం విశేషం. ఇతిహాసాల ప్రకారం.. సుమారు రెండు వేల సంవత్సరాల క్రితం అప్పటి అయోధ్య రాజుకు ఓ కల వచ్చిందట. తన కుమార్తె సురి రత్నను కొరియా రాజు కిమ్ సురోతో వివాహం జరిపించాలని భగవంతుడు ఆదేశించాడు. తండ్రి కోరిక మేరకు వేల కిలోమీటర్ల సముద్రయానం చేసిన సురి రత్న.. కిమ్ సురోను వివాహం చేసుకున్నారు. వీరికి పదిమంది సంతానం. ఈ దంపతులు 150 ఏళ్ళు జీవించినట్టు అంచనా. గయ సామ్రాజ్యాన్ని స్థాపించిన ఈ రాజ దంపతులు భారతీయ, బౌద్ధ సంప్రదాయాలను విస్తృతపరిచినట్టు ప్రచారంలో ఉంది. ఇదిలావుంటే.. ఉత్తర్‌ప్రదేశ్ ప్రభుత్వం, దక్షిణ కొరియాలోని గిమ్హే నగరపాలిక కలిసి 2001లో సరయూనది ఒడ్డున రాణి పేరుతో ఒక స్మారకాన్ని నిర్మించారు. కొరియా ప్రతినిధుల బృందం విజ్ఞప్తి మేరకు కొంతకాలం క్రితం దీన్ని మరింత విశాలంగా, సుందరీకరించారు. 2018లో దక్షిణ కొరియా ప్రథమ మహిళ కిమ్ జంగ్-సూక్ భారత పర్యటన సందర్భంగా ఈ మెమోరియల్ పార్కును సీఎం యోగి ఆదిత్యనాథ్‌తో కలిసి ప్రారంభించారు. రాణి సముద్రయానాన్ని ప్రతిబింబించేలా పార్కులో ఓ చిన్న కొలనును ఏర్పాటు చేయడం గమనార్హం.

రాణి సురి రత్న వారసులమనీ, తమ మూలస్థానం అయోధ్య అనీ చెప్పే 60 లక్షలమంది కరక్ తెగవారు దక్షిణ కొరియాలో ఉన్నట్టు అంచనా. తమ రాణి జన్మస్థలంగా పేర్కొనే ఈ తెగకు చెందిన వారు ఏటా అయోధ్యకు వస్తుంటారు. ఈ ఏడాది మార్చిలోనూ 70మంది ప్రతినిధుల బృందం అయోధ్య రామాలయాన్ని సందర్శించి, సరయూనది వద్ద హారతి కార్యక్రమంలో పాల్గొంది.

# మట్టికోసం.. సముద్రాన్ని కప్పెట్టారు!

**ల్యాండ్ రెక్లమేషన్ కింద నెదర్లాండ్స్‌కు కొత్త రాష్ట్రం**



నెదర్లాండ్స్ దేశ చరిత్ర, దాని భౌగోళిక స్వరూపం ప్రపంచంలోనే అత్యంత ప్రత్యేకం. "ప్రపంచాన్ని దేవుడు సృష్టించాడు.. కానీ డచ్‌వారు నెదర్లాండ్స్‌ను సృష్టించారు" అనే సామెత అక్షర సత్యం. నెదర్లాండ్స్ దేశంలో దాదాపు 26 శాతం భూభాగం.. సముద్రమట్టం కంటే తక్కువలో ఉంది. దీంతో గత కొన్ని శతాబ్దాలుగా సముద్రంతో పోరాడుతున్న నెదర్లాండ్స్.. సముద్రపు నీటిని వెనక్కి నెట్టి భూమిని స్వాధీనం చేసుకుంటూ కొత్త పట్టణాలు, నగరాలు, రాష్ట్రాలను సృష్టిస్తోంది. ఇలా సముద్రం నుంచి భూమిని వెలికితీసే ప్రక్రియను ల్యాండ్ రెక్లమేషన్ అంటారు. ఈ ల్యాండ్ రెక్లమేషన్ ప్రక్రియతో ఫ్లెవోలాండ్ రాష్ట్రాన్ని తయారు చేసింది. భూభాగం తక్కువగా ఉన్నప్పటికీ.. సముద్రం తమను మింగేస్తున్నా ఏమాత్రం భయపడకుండా.. ఏకంగా సముద్రపు అడుగు భాగంనుంచి భూమిని వెలికితీసి ప్రపంచంలోనే అతిపెద్ద కృత్రిమ ద్వీపాన్ని నెదర్లాండ్స్ నిర్మించింది. అదే నెదర్లాండ్స్‌లోని 12వ రాష్ట్రంగా ఫ్లెవోలాండ్ ఏర్పడింది.

**అసాధ్యాన్ని సుసాధ్యం చేసిన పోల్డర్ వ్యవస్థ**

నెదర్లాండ్స్‌లో ల్యాండ్ రెక్లమేషన్ (భూమిని స్వాధీనం చేసుకోవడం) అనేది ఒక అద్భుత ప్రక్రియ. దీన్ని నెదర్లాండ్స్‌లో పోల్డర్ విధానం అంటారు. ఈ విధానంలో భాగంగా సముద్రంలో డైక్స్‌ను నిర్మిస్తారు. డైక్స్ అంటే సముద్రం లేదా సరస్సు మధ్యలో పెద్ద గట్లను కట్టడం. గట్లు కట్టిన తర్వాత ఆ గట్ల మధ్య ఉన్న నీటిని భారీ మోటర్ల సాయంతో తిరిగి సముద్రంలోనికి పంపిస్తారు. గతంలో ఇలా నీటిని గట్లలో నుంచి బయటికి పంపించే పనిని గాలిమరలు చేసేవి. కానీ ఇప్పుడు అత్యాధునిక విద్యుత్ పంపులు అందుబాటులోకి రావడంతో పని మరింత సులభమైంది. 15వ శతాబ్దంనుంచి 19వ శతాబ్దం వరకు ఈ గాలిమరలను ఉపయోగించారు. నీటిని మొత్తం బయటికి పంపించిన తర్వాత.. బురద ఏర్పడుతుంది. విమానాల నుంచి ఆ బురదలోకి గడ్డి విత్తనాలను చల్లుతారు. ఆ తర్వాత ఆ భూమిని నివాసాలకు అనువుగా మార్చుతారు. ఆ విత్తనాలు గడ్డిగా పెరిగి వేగంగా నీటిని పీల్చుకుని భూమిని గట్టిపడేలా చేస్తుంది.

## ఐదేళ్లలో మరిన్ని క్షిపణుల

**ఆయుధ సంపత్తి విస్తృతిపై దృష్టిపెట్టిన కిమ్**



ఉత్తరకొరియా అధ్యక్షుడు కిమ్ జోంగ్ ఉన్ తన ఆయుధ సంపత్తిని మరింత పెంచుకోవాలని భావిస్తున్నారు. వచ్చే ఐదేళ్లలో మరిన్ని క్షిపణి వ్యవస్థలను రూపొందించేందుకు సిద్ధమయ్యారు. ఇందుకోసం సంబంధిత అధికారులకు కిమ్ ఇప్పటికే ఆదేశాలు జారీ చేసినట్టు తెలిసింది. గత కొంతకాలంగా తమ ఆయుధ కర్మాగారాలను వరుసగా సందర్శిస్తూ ఆయుధ సంపత్తి వివరాలను ఆరా తీస్తోన్న కిమ్.. క్షిపణుల తయారీని మరింత వేగవంతం చేయాలని నిర్ణయించుకున్నట్టు ఉత్తరకొరియా మీడియా కథనం వెల్లడించింది. తమ దేశ సాయుధ దళాల డిమాండుకు అనుగుణంగా ఉత్పత్తి సామర్థ్యాలను పెంచాల్సిన అవసరం ఉందని కిమ్ పేర్కొన్నట్టు ఆ కథనం తెలిపింది. ఇందుకోసం కొత్త ఆయుధ కర్మాగారాల నిర్మాణాలు చేపట్టాలని ఆదేశాలు జారీ చేసినట్టు పేర్కొంది. ఇటీవలి కాలంలో ఉత్తరకొరియా తమ అణుశక్తి పరీక్షలను గణనీయంగా పెంచింది. ఈ సందర్భంగా సముద్రం అడుగునుంచి ప్రయోగించే రహస్య ఆయుధాల గురించి కిమ్ సమీక్ష జరిపారు. అణు శక్తితో నడిచే జలాంతర్గామిని కిమ్ గురువారం తన కుమార్తెతో కలిసి పరిశీలించారు. 8,700 టన్నుల బరువుండే ఈ భారీ అణు జలాంతర్గామి బాహ్య నిర్మాణం దాదాపు పూర్తయినట్టు తెలుస్తోంది.

## ప్రైవేట్ చేతుల్లోకి పీఐఏ

**జాతీయ విమానయాన సంస్థను అమ్ముకున్న దాయాది**




పాకిస్తాన్ జాతీయ విమానయాన సంస్థ (పీఐఏ) ప్రైవేటీకరణ ప్రక్రియ ఎట్టకేలకు ముగిసింది. అంతర్జాతీయ ద్రవ్య నిధి (ఐఎంఎఫ్) పెట్టిన కఠిన నిబంధనల మేరకు.. భారీనష్టాల్లో కూరుకుపోయిన విమానయాన సంస్థను పాకిస్తాన్ ప్రభుత్వం వేలం వేసింది. దీంతో పాకిస్తాన్‌లోని అతిపెద్ద విమానయాన సంస్థ పీఐఏ ఇప్పుడు ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోకి వెళ్లింది. దాదాపు 2 దశాబ్దాల తర్వాత పాకిస్తాన్‌లో జరిగిన అతిపెద్ద ప్రయివేటీకరణ ప్రక్రియ ఇదే కావడం గమనార్హం. ఆరిఫ్ హబీబ్ గ్రూప్ నేతృత్వంలోని కన్సార్టియం ఈ బిడ్డింగ్‌లో విజేతగా నిలిచి.. పాకిస్తాన్ ఇంటర్నేషనల్ ఎయిర్‌లైన్స్‌ను దక్కించుకుంది.

ఈ ఒప్పందం కేవలం విక్రయానికి మాత్రమే పరిమితం కాలేదు. పాకిస్తాన్ ఎయిర్‌లైన్ పునరుద్ధరణకు మరికొన్ని షరతులను కూడా విధించారు. పాకిస్తాన్ ప్రభుత్వం ప్రస్తుతం 75 శాతం వాటాను మాత్రమే విక్రయించింది. మిగిలిన 25 శాతం వాటాను కొనుగోలు చేసే అవకాశం 90 రోజులపాటు కొనుగోలుదారుకు కల్పించారు. పీఐఏను కొనుగోలు చేసిన సంస్థ.. రాబోయే ఐదేళ్లలో ఎయిర్‌లైన్ అభివృద్ధి కోసం రూ.2,560 కోట్లు (8 వేల కోట్ల పాకిస్తానీ రూపాయలు) అదనంగా పెట్టుబడి పెట్టాలని షరతు పెట్టారు. ఇక పీఐఏను విక్రయించగా వచ్చిన సొమ్ములో 92.5 శాతాన్ని తిరిగి ఎయిర్‌లైన్ అప్పులు తీర్చడానికి.. విమానాల మరమ్మతులకు కేటాయించనున్నారు. కేవలం 7.5 శాతం మాత్రమే పాకిస్తాన్ ప్రభుత్వ ఖజానాకు చేరుతుంది.

**పీఐఏను ఎందుకు విక్రయించారు?**

గత కొన్నేళ్లుగా పాకిస్తాన్ ఇంటర్నేషనల్ ఎయిర్‌లైన్స్ తీవ్ర నష్టాల్లో కొనసాగుతోంది. గతేడాది పీఐఏ అప్పులు సుమారు రూ.20,928 కోట్ల (65,400 కోట్ల పాకిస్తానీ రూపాయలు)లకు చేరుకున్నాయి. ప్రస్తుతం తీవ్ర ఆర్థిక సంక్షోభంలోవున్న పాకిస్తాన్‌కు 7 బిలియన్ డాలర్ల రుణం ఇవ్వడానికి ఐఎంఎఫ్ పెట్టిన ప్రధాన నిబంధనల్లో ప్రభుత్వరంగ సంస్థల ప్రైవేటీకరణ కీలకంగా ఉంది. పైలట్ల లైసెన్సుల కుంభకోణం, విమానాల నాణ్యత తగ్గడంవంటి కారణాలతో అంతర్జాతీయంగా పీఐఏ ప్రతిష్ట ఘోరంగా దెబ్బతింది.

## కాలిఫోర్నియాలో కోర్టుకెక్కిన భారతీయ ట్రక్కు డ్రైవర్లు

**- డ్రైవింగ్ లైసెన్స్‌ల రద్దు వ్యవహారం**



ప్రవాస డ్రైవర్లకు ఇచ్చిన వేలాది లైసెన్స్‌లను అమెరికాలోని కాలిఫోర్నియా ప్రభుత్వం రద్దు చేయడాన్ని భారతీయ డ్రైవర్లు అక్కడి కోర్టులో సవాల్ చేశారు. ప్రభుత్వ చర్య తమ జీవనాధారాన్ని ప్రమాదంలో పడేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. లైసెన్స్ గడువు తేదీల్లో సమస్యలున్నట్టు గుర్తించిన కాలిఫోర్నియా రవాణా ఏజెన్సీ.. ప్రవాస డ్రైవర్లకు జారీ చేసిన లైసెన్సును రద్దు చేయాలని ఇటీవల నిర్ణయించింది. దీంతో దాదాపు 20వేలమంది కమర్షియల్ డ్రైవింగ్ లైసెన్స్‌లపై ఈ ప్రభావం పడింది. గత నెల 17,000 మంది డ్రైవర్లకు 60 రోజులపాటు లైసెన్సు రద్దు చేస్తూ నోటీసులు జారీ చేసింది. తర్వాత నిర్వహించిన సమీక్షల్లో ఈ సంఖ్య మరింత పెరిగింది. అయితే, రవాణా ఏజెన్సీ తప్పులే లైసెన్సుల రద్దుకు కారణమని పౌరహక్కుల సంఘాలు ఆరోపించాయి. వీటిని సరిదిద్ది, లైసెన్స్‌లను పునరుద్ధరించాలని డిమాండ్ చేశాయి. ఈ క్రమంలో లైసెన్సుల రద్దు నిర్ణయాన్ని సవాల్ చేస్తూ ట్రక్కు డ్రైవర్లు కోర్టును ఆశ్రయించారు. దీనిపై స్పందించేందుకు రవాణా ఏజెన్సీ నిరాకరించింది. అయితే, ఫెడరల్ అభ్యంతరాలు తొలగిపోతే లైసెన్స్‌ల పునరుద్ధరణకు తాము సిద్ధంగా ఉన్నామని గతంలో పేర్కొన్నట్టు తెలుస్తోంది.

## దాయాదికి టీటీపీ భయం!

**వైమానిక దళం ఏర్పాటు చేస్తోన్న ఉగ్ర సంస్థ**

అఫ్గానిస్తాన్‌లో తాలిబన్లు తిరిగి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి తెహ్రీకే తాలిబన్ పాకిస్తాన్ (టీటీపీ) రెచ్చిపోతోంది. కొత్త ఏడాదిలో సంస్థ కార్యకలాపాలను మరింత విస్తరించేలా ప్రణాళికలు చేసింది. ఇందులో భాగంగానే పాక్ సైన్యానికి పోటీగా వైమానిక దళం ఏర్పాటుకు సిద్ధపడింది. దీనిపై సామాజిక మాధ్యమాల్లో పలు పోస్టులు చేసింది. ఈ వార్త పాక్ అధికారులను భయపెడుతోంది. 2026లో వైమానిక దళం ఏర్పాటు చేయనున్నట్టు టీటీపీ ఓ ప్రకటనలో పేర్కొంది. సలీం హక్కానీ నాయకత్వంలో దీన్ని నడపనున్నట్టు సమాచారం. దీంతోపాటు ప్రావిన్స్‌ల వారీగా మోహరింపులు, మిలిటరీ యూనిట్లు ఏర్పాటు చేయాలని భావిస్తోంది. మిలిటరీ కమాండర్లతో కూడిన రెండు కొత్త పర్యవేక్షణ జోన్లను ఏర్పాటు చేయనున్నట్టు తెలిపింది. కశ్మీర్, గిల్గిత్-బాల్టిస్తాన్‌తో సహా మరికొన్ని ప్రావిన్స్‌లను తమ ఆధీనంలోకి తీసుకోవాలని ప్లాన్ చేస్తోంది. మిలిటరీ యూనిట్లలో నాయకత్వ మార్పులు కూడా చేపట్టింది. 2022 నవంబరులో పాక్ ప్రభుత్వంతో చేసుకున్న కాల్పుల విరమణ ఒప్పందాన్ని టీటీపీ ముగించింది. తర్వాత నుంచి పాక్ భద్రతా దళాలు, పోలీసులు, అధికారులపై టీటీపీ వరుస దాడులకు పాల్పడుతోంది. ముఖ్యంగా ఖైబర్ పుంఖ్వా, బలోచిస్థాన్ ప్రావిన్స్‌లలో కార్యకలాపాలు విస్తరించింది. అఫ్గానిస్థాన్ భూభాగం నుంచి టీటీపీ ఉగ్రదాడులకు పాల్పడుతుందని పాక్ అధికారులు ఆరోపిస్తున్నారు. అయితే, తాలిబన్ ప్రభుత్వం వీటిని ఖండిస్తోంది.



# కొనసాగుతున్న జైత్రయాత్ర





- మూడో టీ 20లోనూ శ్రీలంక చిత్తు
- బౌలింగ్‌లో రేణుక మెరుపులు, బ్యాటింగ్‌లో షెఫాలీ దూకుడు
- 8 వికెట్లతో భారత మహిళా జట్టు ఘన విజయం
- రెండు మ్యాచ్‌లు మిగిలుండగానే 3-0తో సిరీస్ కైవసం

భారత మహిళా క్రికెటర్ల జైత్రయాత్ర కొనసాగుతోంది. తిరువనంతపురంలో శుక్రవారం జరిగిన మూడో టీ 20లో శ్రీలంకను చిత్తుగా ఓడించింది. దీంతో మరో రెండు మ్యాచ్‌లు మిగిలుండగానే ఐదు మ్యాచ్‌ల సిరీస్‌ను 3-0తో కైవసం చేసుకుంది. ఇంతకు ముందు విశాఖపట్నంలో జరిగిన మొదటి రెండు మ్యాచ్‌ల్లోనూ భారత మహిళా జట్టు ఘన విజయం సాధించిన విషయం తెలిసిందే.

తొలుత ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ రేణుకా సింగ్, దీప్తి శర్మ బౌలింగ్ మెరుపుల కారణంగా శ్రీలంక 20 ఓవర్లలో 112/7 పరుగులకే పరిమితం అయింది. అనంతరం బ్యాటింగుకు దిగిన భారత్ 13.2 ఓవర్లలో 2 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. షెఫాలీ వర్మ (79 నాటౌట్) మరోసారి అదరగొట్టింది.

**చెలరేగిన రేణుకా, దీప్తి..**

టాస్ ఓడి బ్యాటింగుకు దిగిన శ్రీలంక తొలి ఓవర్లోనే 12 పరుగులు రాబట్టింది. రేణుకా సింగ్ బౌలింగ్‌లో హాసిని పెరీరా రెండు ఫోర్లు కొట్టింది. అనంతరం దీప్తి, క్రాంతి బౌలింగ్‌లో కూడా హాసిని ఫోర్లు బాదింది. అయితే మరో ఎండ్‌లో ఉన్న కెప్టెన్ చమరి ఆటపట్టు పరుగులు తీయడానికి ఇబ్బంది. పడింది. ఈ క్రమంలో ఐదో ఓవర్లో దీప్తి శర్మ బౌలింగ్‌లో ఆటపట్టు క్యాచ్ ఇచ్చి ఔటైంది. ఆరో ఓవర్లో రేణుకా సింగ్ మాయ చేసింది. రెండో బంతికి హాసినీ (25: 18 బంతుల్లో 5 ఫోర్లు)ని, చివరి బంతికి హర్షిత (2)ను పెవిలియన్‌కు పంపించింది. ఆ తరువాత శ్రీలంక జట్టు పరుగులు చేయడానికి తీవ్రంగా శ్రమించాల్సి వచ్చింది.. రేణుకా బౌలింగ్లోనే నిలాక్షిక సిల్వ (4) ఎల్బీగా ఔటయింది. 10 ఓవర్లు ముగిసే సరికి ఆ జట్టు 45/4తో నిలిచింది. శ్రీ చరణి వేసిన 12వ ఓవర్లో రెండు ఫోర్లు రాగా, ఆ తర్వాతి ఓవర్లో ఒక ఫోర్, సిక్స్ కొట్టారు. దూకుడు మీదున్న కవీషా (20: 13 బంతుల్లో 2 ఫోర్లు, ఒక సిక్స్)ను దీప్తి ఔట్ చేసింది. దీంతో 85 పరుగులకు శ్రీలంక సగం వికెట్లు కోల్పోయింది. 16వ ఓవర్లో రేణుకా సింగ్ పరుగులేమీ ఇవ్వకుండా ధాటిగా ఆడుతున్న ఇమేషా దులాని వికెట్ తీసింది. అనంతరం దీప్తి బౌలింగ్‌లో శ్రీలంక ఏడో వికెట్ కోల్పోయింది. చివరి 5 ఓవర్లలో శ్రీలంక జట్టు 22 పరుగులు మాత్రమే చేసింది. దీంతో ఆ జట్టు 112 పరుగులకే పరిమితం అయింది. అంతకుముందు బ్యాటింగ్ చేసిన శ్రీలంక నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి కేవలం 112 పరుగులకే పరిమితమైంది. భారత పేసర్ రేణుకా సింగ్ ఠాకూర్ 4 ఓవర్లలో 21 పరుగులు ఇచ్చి 4 వికెట్లు తీయగా, దీప్తి వర్మ 18 పరుగులు ఇచ్చి 3 వికెట్లు తీసి శ్రీలంకను కట్టడి చేశారు. శ్రీలంక బ్యాటర్లలో ఇమేషా దులాని 27 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలవగా.. కవిషా దిల్హారి (20), హాసిని పెరీరా(25) ఫర్వాలేదన్పించారు

113 పరుగుల లక్ష్య ఛేదనలో ఓపెనర్ షెఫాలీ వర్మ విధ్వంసకర ఇన్నింగ్స్ ఆడింది. కేవలం 40 బంతుల్లో 11 ఫోర్లు, మూడు సిక్సర్ల సాయంతో 79 పరుగులు చేసి అజేయంగా నిలిచింది. ఆమెతో పాటు హర్మన్ ప్రీత్ కౌర్(21) రాణించింది. అయితే స్టార్ ప్లేయర్లు స్మృతి మంధాన(1), జెమీమా రోడ్రిగ్స్ (9) మాత్రం విఫలమయ్యారు. ఇక నాలుగు. ఐదో టీ20లు ఇదే వేదికగా డిసెంబర్ 28, 30న జరగనున్నాయి.

## వైభవ్‌కు ప్రధానమంత్రి రాష్ట్రీయ బాల్ పురస్కార్

- రాష్ట్రపతి చేతుల మీదుగా అందుకున్న యువ సంచలనం



టీనేజ్ క్రికెటర్ వైభవ్ సూర్యవంశీ మరో ఘనత సాధించాడు. ప్రధానమంత్రి రాష్ట్రీయ బాల్ పురస్కార్ అవార్డును అందుకున్నాడు. ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము చేతుల మీదుగా ఈ పురస్కారం తీసుకున్నాడు. చిన్న వయసులోనే క్రీడల్లో అత్యుత్తమ ప్రదర్శన కనబర్చినందుకు గానూ వైభవు ఈ అవార్డుకు ఎంపిక చేశారు.

ఐపీఎల్- 2025లో రాజస్థాన్ రాయల్స్ తరపున వైభవ్ తన మొదటి మ్యాచ్ ఆడాడు. ఇండియన్ ప్రీమియర్ లీగ్ లో అతి పిన్న వయసులో (14 ఏళ్ల 23 రోజులు) అరంగేట్రం చేసిన ఆటగాడిగా నిలిచాడు. అలాగే తాను ఆడిన మూడో మ్యాచ్‌లోనే గుజరాత్ టైటాన్స్‌పై 35 బంతుల్లోనే సెంచరీ సాధించి సంచలనం సృష్టించాడు.

తర్వాత ఆసియా కప్ రైజింగ్ స్టార్స్, అండర్ -19 ఆసియా కప్, సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీల్లోనూ సెంచరీలు చేశాడు. సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో అతి పిన్న వయసులో శతకం (14 ఏళ్ల 250 రోజులు) బాదిన క్రికెటర్‌గా రికార్డ్ సృష్టించాడు. తాజాగా విజయ్ హజారే ట్రోఫీలోనూ బుధవారం అరుణాచల్ ప్రదేశ్‌తో జరిగిన మ్యాచ్‌లో బీహార్ తరపున వైభవ్ సూర్యవంశీ కేవలం 36 బంతుల్లోనే సెంచరీ బాదాడు. ఓపెనర్‌గా క్రీజులోకి వచ్చిన అతడు (190: 84 బంతుల్లో 16 ఫోర్లు, 15 సిక్సు) కాస్తలో డబుల్ సెంచరీ మిస్ చేసుకున్నాడు.

## తొలిరోజే 20 వికెట్లు

- యాషెస్ సిరీస్ నాలుగో టెస్ట్
- ఆస్ట్రేలియా 152, 4/0, ఇంగ్లాండ్ 110



జోష్ టంగ్

యాషెస్ సిరీస్ 2025-26లో భాగంగా మెల్‌బోర్న్ వేదికగా ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్ మధ్య శుక్రవారం ప్రారంభమైన నాలుగో టెస్ట్‌లో తొలిరోజే 20 వికెట్లు కూలాయి. బౌలర్ల ఆధిపత్యం కొనసాగిన మ్యాచ్‌లో తొలి ఇన్నింగ్స్‌లో ఇరు జట్లు స్వల్ప స్కోర్‌కే ఆలవుట్ అయ్యాయి. ఈ మ్యాచ్ లో టాస్ ఓడి.. తొలుత బ్యాటింగ్ చేసిన ఆస్ట్రేలియా జట్టు 152 పరుగులకే కుప్పకూలింది. ఇంగ్లీష్ బౌలర్ జోష్ టంగ్ ఐదు వికెట్లు తీసి ఆస్ట్రేలియా వెన్ను విరిచాడు.

ఆ తరువాత బ్యాటింగ్‌కు దిగిన ఇంగ్లాండ్ కూడా తన తొలి ఇన్నింగ్స్‌లో కేవలం 29.5 ఓవర్లలోనే 110 పరుగులకు కుప్పకూలి 42 పరుగుల ఆధిక్యం సమర్పించుకుంది. ఇంగ్లాండ్ బ్యాటర్లలో హ్యారీ బ్రూక్ (41 పరుగులు), గస్ అట్కిన్సన్ (28 పరుగులు) ఫర్వాలేదనిపించాడు. జో రూట్ (0), బెన్‌స్టోక్స్ (16), జెమ్మీ స్మిత్ సహా మిగతా వారంతా ఆస్ట్రేలియా బౌలర్ల దెబ్బకు వరుసగా పెవిలియన్‌కు క్యూ కట్టారు. ఆసీస్ బౌలర్లలో మైఖేల్ నేసర్ 4 వికెట్లు తీశాడు. అలానే స్కాట్ బోల్యాండ్ 3, మిచెల్ స్టార్క్ 2, కామెరూన్ గ్రీన్ ఒక వికెట్ పడగొట్టారు. ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్ ఘోరంగా సాగిందంటే.. ఇంగ్లాండ్ ది అంతకంటే దారుణంగా జరిగింది. ఇరుజట్లలో ఒక్కరు కూడా అర్ధ సెంచరీ చేయలేదు. ఇక రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన ఆసీస్.. తొలి రోజు ఆటముగిసే సమయానికి ఒక ఓవర్‌కు వికెట్ నష్టపోకుండా 4 పరుగులు చేసింది. ట్రావిస్ హెడ్ (0), స్కాట్ బోలాండ్ (4) క్రీజులో ఉన్నారు. ప్రస్తుతం ఆస్ట్రేలియా జట్టు 46 పరుగుల ఆధిక్యంలో ఉంది.

సొంతగడ్డపై ప్రతిష్ఠాత్మక యాషెస్ సిరీస్‌ను కంగారూలు ఇప్పటికే సొంతం చేసుకున్న విషయం తెలిసిందే. ఐదు టెస్టులలో భాగంగా తొలి మూడు గెలిచి ఆసీస్ 3-0తో ఆధిక్యంలో ఉంది.

# రింకూ సింగ్ అజేయ సెంచరీ

- కోహ్లి, పంత్ అర్ధసెంచరీలు
- విజయ్ హజారే మ్యాచ్‌లు





విజయ్ హజారే ట్రోఫీలో భాగంగా శుక్రవారం జరిగిన వేరేవేరు మ్యాచ్‌ల్లో టీమిండియా ఆటగాళ్లు రింకుసింగ్, దేవదత్ పడిక్కల్, కరుణ్ నాయర్ సెంచరీలతో మెరవగా, స్టార్ బ్యాటర్లు విరాట్ కోహ్లి, రిషబ్ పంత్ అర్ధశతకాలు చేశారు. అహ్మదాబాద్‌లో జరిగిన గ్రూప్ ఏ మ్యాచ్‌లో కేరళపై కర్ణాటక 8 వికెట్లతో విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన కేరళ 7 వికెట్ల నష్టానికి 284 పరుగులు చేయగా, ఆ లక్ష్యాన్ని కర్ణాటక 48.2 ఓవర్లలో 2 వికెట్లు మాత్రమే కోల్పోయి ఛేదించింది. కర్ణాటక బ్యాటర్లలో దేవదత్ పడిక్కల్ (124, 137 బంతుల్లో), కరుణ్‌నాయర్ (130, 130 బంతుల్లో) శతకాలతో అలరించారు.

రాజ్‌కోట్‌లో జరిగిన గ్రూప్ బీ మ్యాచ్‌లో ఛత్తీస్‌గఢ్‌పై ఉత్తరప్రదేశ్ ఘన విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన ఉత్తరప్రదేశ్ 4 వికెట్ల నష్టానికి 367 పరుగుల భారీ స్కోరు చేసింది. ఆర్యన్ జుయల్ 134 (118 బంతుల్లో), కెప్టెన్ రింకు సింగ్ 106 నాటౌట్ (60 బంతుల్లో) పరుగులు చేశారు. లక్ష్యఛేదనలో ఘోరంగా విఫలమైన ఛత్తీస్‌గఢ్ 29.3 ఓవర్లలో 140 పరుగులకే ఆలవుట్ అయింది.

కర్ణాటకలోని ఆలూర్‌లో జరిగిన గ్రూప్ డీ మ్యాచ్‌లో రైల్వేస్‌పై ఆంధ్ర గెలుపొందింది. తొలుత బ్యాటింగ్ చేసిన రైల్వేస్ నిర్ణీత 50 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 266 పరుగులు చేయగా, ఆంధ్ర 44.4 ఓవర్లలో 271 పరుగులు చేసి విజయం సాధించింది. ఆంధ్ర బ్యాటర్లలో శ్రీకర్ భరత్ 25 (23 బంతుల్లో), అశ్విన్ హెబ్బార్ 30 (42), షేక్ రషీద్ 40 (53),రికీ బూయ్ 76 (74), కెప్టెన్ నితీష్‌కుమార్ రెడ్డి 55 (41) నాటౌట్, మారంరెడ్డి హేమంత్‌రెడ్డి 41 (35 నాటౌట్) పరుగులు చేశారు. 41 పరుగులు చేయటంతో పాటు బౌలింగ్‌లోనూ 2 వికెట్లు తీసిన మారంరెడ్డి హేమంత్‌రెడ్డికి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు లభించింది.

బెంగళూరులోనే జరిగిన మరో గ్రూప్ డీ మ్యాచ్‌లో గుజరాత్‌పై ఢిల్లీ 7 పరుగులు తేడాతో గెలుపొందింది. ఢిల్లీ బ్యాటర్లలో ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ విరాట్ కోహ్లి 77 (61 బంతులు, 13 ఫోర్లు, 1 సిక్స్), కెప్టెన్ రిషబ్ పంత్ 70 (79 బంతులు) రాణించారు.

జైపూర్‌లో జరిగిన గ్రూప్ సీ మ్యాచ్‌లో ఉత్తరాఖండ్‌పై ముంబయి 51 పరుగుల తేడాతో విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్‌కు దిగిన ముంబయి.. హిట్ మ్యాన్ రోహిత్ శర్మ తొలిబంతికే డకౌట్‌గా వెనుదిరిగినా ముషీర్‌ఖాన్ (55), సర్ఫరాజ్‌ఖాన్ (55), హార్దిక్ తమోరే (93), శార్దూల్ ఠాకూర్ (29), షామ్స్ ములానీ (48) రాణించటంతో 331 పరుగుల భారీ స్కోరు చేసింది. లక్ష్య ఛేదనలో ఉత్తరాఖండ్ 50 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 280 పరుగులు మాత్రమే చేసి పరాజయం పాలయింది.

## ప్రీ రిలీజ్ ఈవెంటుకు

# రాజాసాబ్ రెడీ



ప్రభాస్ కథానాయకుడిగా మారుతి దర్శకత్వంలో రూపొందుతున్న హారర్ థ్రిల్లర్ 'ది రాజాసాబ్'. ఇప్పటికే చిత్రీకరణ పూర్తి చేసుకున్న మూవీ సంక్రాంతి కానుకగా విడుదలకు సిద్ధమవుతోంది. జనవరి 9న చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నారు. ఈ క్రమంలో చిత్ర ప్రీ-రిలీజ్ ఈవెంట్ ఎప్పుడా? అని ఎదురు చూస్తున్న అభిమానులకు శుభవార్త. డిసెంబరు 27న హైదరాబాద్‌లో ఈవెంటును నిర్వహించబోతున్నట్లు చిత్ర నిర్మాణ సంస్థ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ వెల్లడించింది. వేదిక, ఇతర అప్‌డేట్లకు కాస్త వేచి చూడమని చెప్పింది. మరోవైపు సినిమా మూడు గంటలకు పైగా నిడివితో రానుంది. ఇటీవల ప్రభాస్ నటించిన సినిమాల రన్‌టైం 3 గంటలపైనే ఉన్నాయి. కానీ, మారుతి సినిమాలు మాత్రం తక్కువ నిడివితోనే వచ్చాయి. ఇద్దరి కాంబోలో వస్తోన్న తొలి చిత్రం కావడం, హారర్ కామెడీ నేపథ్యంలో వస్తుండటంతో ఈ మూవీపై భారీ అంచనాలున్నాయి. ప్రభాస్ సరసన నిధి అగర్వాల్, మాళవిక మోహనన్, రిద్ది కుమార్ కథానాయికలుగా కనిపించనున్నారు. సంజయ్ దత్ కీలక పాత్రలో నటిస్తున్నారు. మొదట సినిమాను డిసెంబర్‌లో ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని భావించారు. పోస్ట్ ప్రొడక్షన్ పనుల కారణంగా జనవరి 9కు వాయిదా పడింది.

# వ్యతిరేక ప్రచారం దారుణం




'ఈషా' సినిమాను లక్ష్యంగా చేసుకుని సామాజిక మాధ్యమాల్లో కొంతమంది వ్యతిరేకంగా ప్రచారం చేస్తున్నారంటూ ఆవేదన వ్యక్తం చేశారు చిత్ర సమర్పకుడు కెఎల్ దామోదర్ ప్రసాద్. త్రిగుణ్, అఖిల్ రాజ్, హెబ్బాపటేల్, సిరి హనుమంతు ప్రధాన పాత్రధారులుగా.... శ్రీనివాస్ మన్నె దర్శకత్వంలో తెరకెక్కిన 'ఈషా' ప్రేక్షకుల ముందుకొచ్చింది. ఆన్‌లైన్ టికెట్ విక్రయ వేదికతోపాటు, ఇతర సామాజిక మాధ్యమాల్లోనూ కొంతమంది సినిమాపై వ్యతిరేక ప్రచారం చేస్తున్నారని ఆరోపిస్తూ చిత్రబృందం మీడియా సమావేశాన్ని నిర్వహించింది. సినిమాని విడుదల చేసిన వంశీ నందిపాటి మాట్లాడుతూ "ఒక మంచి సినిమాని ఇలా దెబ్బ తీయాలనుకోవడం దారుణం. సినిమాకు మంచి వసూళ్లు దక్కుతున్నాయి. అయినా సరే, కొంతమంది డబ్బు ఖర్చు చేసి మరీ వ్యతిరేకంగా ప్రచారం చేస్తున్నారు. కొంతమంది సినిమాని చూడకుండానే సామాజిక మాధ్యమాల్లో వ్యతిరేక అభిప్రాయాల్ని వెలిబుచ్చుతున్నారు. ఎవరెన్ని చేసినా మా సినిమా విజయాన్ని అడ్డుకోలేరు" అన్నారు. కెఎల్ దామోదర్ ప్రసాద్ మాట్లాడుతూ "సామాజిక మాధ్యమాల్లో ఇలాంటి మాఫియా ఎదగడం చిత్ర పరిశ్రమలో ఎవరికీ మంచిది కాదు. కావాలని సినిమాని కిందకు లాగుతున్న ఎవ్వరినీ వదిలిపెట్టం. ఒక చిన్న చిత్రానికి ఇలాంటి వసూళ్లు మాకెంతో సంతోషాన్నిస్తోంది" అన్నారు. కార్యక్రమంలో నిర్మాత బన్నీవాస్, చిత్ర నిర్మాత హేమ వెంకటేశ్వరరావుతోపాటు ఇతర చిత్రబృందం పాల్గొంది.

# పనిగురించే పట్టించుకుంటా..



ప్రేక్షకుల దృష్టిలో ఉండటం వృత్తిలో భాగం.. అది ఉద్యోగ స్వభావం కూడా అంటోంది అందాల తార మృణాల్ ఠాకూర్. పాత్రల ఎంపికలో ప్రత్యేకత.. సహజ నటనతో మెప్పించే ఠాకూర్.. ఇటీవలే అజయ్ దేవగణ్‌తో 'సన్ ఆఫ్ సర్దార్-2' చిత్రంతో ప్రేక్షకుల్ని పలకరించింది. ప్రస్తుతం భాషతో సంబంధం లేకుండా వరుస ప్రాజెక్టులతో బిజీగా గడుపుతోన్న మృణాల్.. ఓ ఇంటర్వ్యూలో సినీప్రయాణం సంగతులు పంచుకుంది. "ఈమధ్య నేను దేనిగురించీ పెద్దగా ఆలోచించడం లేదు. నా వృత్తే నా లోకం. పనిపై మాత్రమే దృష్టి పెడుతున్నా. సినిమాలకు ఓకే చెప్తున్నా.. డబ్బింగ్ పూర్తి చేస్తున్నా. ఇదే నా ప్రపంచం. మరికొద్ది రోజుల్లో కొత్త ఏడాదికి స్వాగతం చెప్పబోతున్నాం. 2025 నాకు ప్రయోగాత్మక సంవత్సరం. యాక్షన్ థ్రిల్లర్ నేపథ్యంలోని 'డెకాయిట్, రొమాంటిక్ జానర్‌లో 'హై జవానీ తో ఇష్క్ హోనా' లాంటి వైవిధ్యమైన జానర్లను ప్రయత్నించాను. సినిమా సెట్స్‌లో ఉండడం నాకు బాధ్యతలా అనిపిస్తుంది. నువ్వు ఏ దశలో ఉన్నావని మీరు అడిగితే.. ఇప్పుడిప్పుడే ఒకొక్క అడుగు వేస్తూ ముందుకు వెళ్తున్నానని చెప్తా" అన్నారు. "సాధారణంగా నటీనటులంతా సామాజిక మాధ్యమాల్లో పోస్టులు, ఫొటోలు పెట్టడానికి ప్రత్యేక టీమును పెట్టుకుంటారు. నేనలా కాదు. నా ఇన్‌స్టా ఖాతాను పోస్టులతో ప్రజాదరణ పొందడానికి, ఫాలోయింగ్ పెంచుకోవడానికి సాధనంగా పరిగణించలేదు. ఇతరుల కోసం పోస్ట్ చేయను. నా కోసం నేను పోస్ట్ చేస్తాను. ప్రేక్షకులకు దగ్గరగా ఉండే మార్గాల్లో ఇదీ ఒకటి. ఇది నాకు ఒక జ్ఞాపకాల మ్యూజియం. నా ప్రొఫైల్‌ను చూసే అభిమానులు నన్ను నిజమైన వ్యక్తిగా చూడాలని కోరుకుంటున్నా. ఇతరులు ఏమనుకుంటున్నారో పట్టించుకోకుండా.. మన పనిని కొనసాగించాలనే సూత్రాన్ని అనుసరిస్తాను" అన్నారు.

# థౌజండ్ క్రోర్స్ క్లబ్‌లో.. దురంధర్!



రణ్వీర్‌సింగ్ హీరోగా వచ్చిన 'దురంధర్ ఊహించని విజయాన్ని సొంతం చేసుకుంది. ఇప్పటికే బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లు సాధిస్తోన్న ఈ చిత్రం ఇప్పుడు మరో మైలురాయిని చేరుకొని ఏకంగా రూ.1000 కోట్ల మార్కును దాటేసింది. అలాగే, 2025లో భారత్‌లో అత్యధిక వసూళ్లు సాధించిన సినిమాగానూ నిలిచింది. తొలిరోజు నుంచే కలెక్షన్లలో టాప్‌లో కొనసాగుతోన్న 'ధురంధర్'.. 21వ రోజు రూ.26కోట్లను సాధించింది. ప్రపంచవ్యాప్తంగా విడుదలైన ఈ సినిమా ఇప్పటి వరకూ రూ.1006కోట్లు వసూలు చేసింది. 21వ రోజు కూడా ప్రపంచవ్యాప్తంగా 4,753 థియేటర్లలో విజయవంతంగా అలరించింది. భారత్‌లో రూ.668 కోట్లు వసూళ్లు చేసినట్లు సినీవర్గాలు తెలిపాయి. దీంతో ఇప్పటి వరకూ ఉన్న పలు బ్లాక్‌బస్టర్ చిత్రాల రికార్డులను ఇది అధిగమించింది. స్త్రీ 2 (రూ.598 కోట్లు), చావా (రూ.601 కోట్లు)లను బీట్ చేసి టాప్ వన్‌లోకి వచ్చేసింది. దర్శకుడు ఆదిత్య ధర్ కెరీర్‌తోపాటు నటుడు రణ్వీర్‌సింగ్ కెరీర్లోనూ అత్యధిక వసూళ్లు సాధించిన సినిమాగా నిలిచింది.

మరోవైపు 'ధురంధర్ 2' కోసం ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. వచ్చే ఏడాది మార్చి 19న సీక్వెల్ విడుదల కానుంది. అంతేకాదు, హిందీతోపాటు, దక్షిణాది భాషల్లోనూ సినిమాను విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం పార్ట్-2 పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి.

# ఓటీటీలో 'రివాల్వర్ రీటా'

యంగ్ అండ్ టాలెంటెడ్ స్టార్ హీరోయిన్ కీర్తి సురేష్ హీరోయిన్‌గానే కాకుండా లీడ్ రోల్‌లోనూ పలు సినిమాలు చేస్తున్న సంగతి తెలిసిందే. మరి ఈ సినిమాల్లో తనను నుంచి ఇటీవల వచ్చిన చిత్రమే "రివాల్వర్ రీటా". ఓ క్రైమ్ కామెడీగా వచ్చిన సినిమా కూడా కీర్తి సురేష్‌కి హిట్‌గా నిలవలేకపోయింది. నిజానికి ఎపుడో విడుదల కావాల్సిన సినిమాని మేకర్స్ గత నెలాఖరున విడుదల చేశారు. ఇందులోనూ పెద్దగా కంటెంట్ లేకపోవడం, పైగా ఆలస్యమైన ప్రాజెక్ట్ కావడంతో ఆడియెన్స్ మొహం చాటేశారు. ఇక ఫైనల్‌గా ఈ సినిమా ఇవాళ్టినుంచి ఓటీటీలో స్ట్రీమింగ్‌కి వచ్చేసింది. ఈ సినిమా హక్కులు నెట్‌ఫ్లిక్స్ సొంతం చేసుకోగా అందులో ఇవాళ్టినుంచి సినిమా అందుబాటులోకి వచ్చింది. ప్రస్తుతం సినిమాను నెట్‌ఫ్లిక్స్‌లో చూడొచ్చు. ఇక ఈ సినిమాకి జేకే చంద్రు దర్శకత్వం వహించగా.. సదన్ సుందరం, జగదీష్ పళనిసామి నిర్మాణం వహించారు.



# కష్టపడకుండా.. ఫలితం దక్కదు

వైవిధ్యమైన కథలను ఎంచుకుంటూ హిట్ సినిమాలను తన ఖాతాలో వేసుకుంటున్నాడు యువ నటుడు తేజ సజ్జా. తాజాగా ఆయన ఓ చిట్‌చాట్‌లో పాల్గొని కెరీర్ విషయాలు, తనపై వచ్చిన ట్రోల్స్‌పై స్పందించారు. "పెద్ద పెద్ద హీరోలను కూడా ట్రోల్స్ చేస్తుంటారు. నేషనల్ అవార్డులు వచ్చిన చిత్రాలపైనా విమర్శలు చేస్తారు. వాళ్లు అలా అంటున్నారని మనం ఆలోచిస్తూ కూర్చుంటే ముందుకు సాగలేం. మన ప్రతిభను నమ్ముకుంటూ కెరీర్లో ముందుకెళ్లాలి. ఇప్పుడు కాకపోతే పదేళ్ల తర్వాత అయినా వాస్తవాలు బయటికొస్తాయి. సమయం వచ్చినప్పుడు మన విలువ తెలుస్తుంది. విమర్శించే వారిని దృష్టిలో పెట్టుకుంటే పని చేయలేం. ఆడియన్స్‌ను కొత్త కథలతో ఎలా అలరించాలి అనే ఆలోచించాలి. మనకంటూ గుర్తింపు వచ్చిన తర్వాత ఎలాంటి బ్యాక్‌గ్రౌండ్ లేకుండా ఇక్కడ దాకా వచ్చాను అని చెప్పడంకంటే ఆడియన్స్‌వల్లే ఈ స్థాయిలో ఉన్నానని చెప్పాలి. ఎందుకంటే బ్యాక్‌గ్రౌండ్ ఉన్న వాళ్లకు ఒత్తిడి, ఇబ్బందులు ఎక్కువగా ఉంటాయి" అని తేజ సజ్జా చెప్పారు.

"ఒకేసారి పెద్ద హీరో అయిపోవాలని ఇండస్ట్రీకి రాకూడదు. మనతో సినిమా తీస్తే కచ్చితంగా మినిమం గ్యారెంటీ ఉంటుంది అనేలా మనల్ని మనం నిరూపించుకోవాలి. అవకాశాలు వచ్చే వరకూ ఇండస్ట్రీలో వర్క్ చేస్తూ ఉండాలి. రవితేజ 10 సినిమాలకు అసిస్టెంట్ డైరెక్టర్‌గా చేశారు. అంత కష్టపడ్డారు కాబట్టి ఈరోజు స్టార్‌గా ఎదిగారు. నేను చేసిన సినిమాల్లో ఏది ఇష్టం అంటే చెప్పలేను. 'హనుమాన్' వచ్చినప్పుడు చాలా బాగా చేశానని అనుకున్నా. మిరాయ్ విడుదలైన తర్వాత 'హనుమాన్'లో కంటే అందులో బాగా నటించానని అనిపించింది. ప్రతి సినిమాకు మనల్ని మనం మెరుగుపర్చుకోవాలి" అని తేజ అన్నారు.

